
SRI GAYATRI AYURVEDIC MULTI SPECIALITY CENTRE
GIAYS Traditional Cure For Toughest Diseases
శ్రీ గాయత్రి ఆయుర్వేదిక్ మల్టీస్పెషాలిటీ సెంటర్
D.No. 58-15-124, Santhinagar, NAD 'x' Road, Visakhapatnam-530016. Ph : 9247011553
Email: srigayatriayurvedavskp@gmail.com




APTEL RNI NO: 62061/2015

# వార్తావళి

తెలుగు దినపత్రిక






వివాహ మరియు గృహ సంబంధమైన శుభ ముహూర్తములు మరియు పుట్టిన తేది, సమయం, పుట్టిన ప్రాంతం నక్షత్రములు బట్టి జాతకములు వ్రాయబడును
బులుసు వెంకట సుబ్రహ్మణ్యం
M.A. Astrology
#135/B,Sector-3, Ukkunagaram, Vizag-32
e*mail : bulusu333@gmail.com
Ph : 70320 34001, 85001 59006



విశాఖపట్నం : బుధవారం 30 సెప్టెంబర్ 2020 | ఎడిటర్ : బులుసు వెంకట సుబ్రహ్మణ్యం | VAARTAVALI TELUGU DAILY | పేజీలు : 8 | రూ. 1.00 | సంపుటి 5 | సంచిక 218


## కరోనా కేసులు తగ్గడం మంచి పరిణామం



**అమరావతి, వార్తావళి, సెప్టెంబర్ 29 :** రాష్ట్రంలో కరోనా కేసులు తగ్గుముఖం పట్టడం మంచి పరిణామం అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. పాజిటివిటీ రేట్ 12.0 నుంచి 8.3కి తగ్గిందని తెలిపారు. టెస్టులు పెరిగాయని, కేసులు కూడా తగ్గుతున్నాయని సీఎం పేర్కొన్నారు. మంగళవారం ఆయన కరోనా నివారణ చర్యలపై సమీక్ష నిర్వహించారు. స్పందన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు, ఎస్పీలతో మాట్లాడారు.కోవిడ్ తగ్గుతుందనడానికి ఇది నిదర్శనమని, కోవిడ్‌తో సహజీవనం చేస్తూనే, అప్రమత్తంగా ఉండాలని సీఎం వైఎస్ జగన్ సూచించారు. జనవరికల్లా వ్యాక్సిన్ వచ్చే అవకాశం కనిపిస్తుందన్నారు. "104 నంబర్‌కు ఫోన్ కొడితే టెస్ట్‌లు, హాస్పిటల్స్ వివరాలు అందాలి. ఈ నంబర్‌కు మాక్ కాల్స్ చేసి నెంబర్ పనిచేస్తుందా లేదా పీరియాడికల్‌గా చెక్ చేయండి. ఎక్కడైనా లోటుపాట్లుంటే వెంటనే సరి చేసుకోవాలి. ప్రతీ రోజూ మానిటర్ చేయండి. ఈ నంబర్‌కు ఫోన్ చేయగానే అరగంటలోనే బెడ్ అందుబాటులో ఉందో లేదో చెప్పాలి. కాబట్టి ఈ నంబర్ పక్కాగా పనిచేయాలని" అధికారులకు సీఎం ఆదేశించారు. కోవిడ్‌ను ఆరోగ్యశ్రీ కింద ఫ్రీగా ట్రీట్ చేస్తున్న రాష్ట్రం మనదేనని, కోవిడ్ హాస్పిటల్స్ లిస్ట్ గ్రామ సచివాలయాల్లో ఉండాలన్నారు. ఎంప్యానల్ హాస్పిటల్స్ లిస్ట్ కూడా అందుబాటులో ఉండాలని తెలిపారు. 104కు ఎవరు ఫోన్ చేసినా కోవిడ్ ట్రీట్‌మెంట్‌కు సంబంధించిన అన్ని వివరాలు అందాలని చెప్పారు. రిక్రూట్ చేసిన వారంతా కూడా కరెక్ట్‌గా డ్యూటీకి వెళుతున్నారా లేదా తనిఖీ చేయాలని సీఎం పేర్కొన్నారు. "పీరియాడికల్లీ చెకప్ ఉండాలి. దాదాపు 30 వేల మందిని కొత్తగా తీసుకొస్తున్నాం. వీరందరినీ మానిటర్ చేయాలి. 37000 వేల బెడ్స్, 240 హాస్పిటల్స్‌లో ఫుడ్, శానిటేషన్, ఇన్‌ఫ్రా, స్టాఫ్ వీటిపై మానిటరింగ్ పక్కాగా ఉండాలి. ప్రతీ రోజూ కలెక్టర్లు, జేసీలు మానిటర్ చేయాలి. ఈ నాలుగు కరెక్ట్‌గా ఉంటే చికిత్స కరెక్ట్‌గా అందుతుంది. కోవిడ్ కేర్ సెంటర్లలో కూడా ఫుడ్, శానిటేషన్, మెడికేషన్ కచ్చితంగా జరగాలి. అక్కడ కూడా హెల్ప్ డెస్క్ ఉండాలి. హెూం ఐసొలేషన్‌లో ఉన్న వారికి కిట్లు ఇస్తున్నామా లేదా ప్రతీ ఒక్కరూ దృష్టి పెట్టాలి. కిట్లు రాలేదంటే ఖచ్చితంగా కలెక్టర్లు, జేసీలు బాధ్యత వహించాలి. ఏఎన్ఎంలు, లోకల్ డాక్టర్లు మ్యాపింగ్ చేయాలి. డాక్టర్ కూడా ఆ ఇంటికి వెళ్ళి చూడాలి, ఆశా వర్కర్లు, ఏఎన్ఎం, పిహెచ్‌సీ డాక్టర్ ముగ్గురూ కచ్చితంగా వారితో మాట్లాడాలి. 104 నంబర్ పబ్లిసిటీ కూడా బాగా జరగాలి. దానితో పాటు లోకల్ కంట్రోల్‌రూమ్ నంబర్ కూడా పబ్లిసిటీ చేయాలని" సీఎం సూచించారు. కోవిడ్ బాధితులను త్వరగా గుర్తించడం వలనే మరణాల సంఖ్య తగ్గుతుందని తెలిపారు. "మనం చంద్రబాబు అనే వ్యక్తితో కాదు, నెగిటివ్ మైండ్‌సెట్‌తో ఉన్న ఎల్లో మీడియాతో కూడా యుద్ధం చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. మనం ఎంత మంచి చేస్తున్నా వేలెత్తి చూపే దుర్బుద్ధితో పనిచేస్తున్నారు. అత్యంత జాగ్రత్తగా ఉండడం అవసరం, నెగిటివ్ వార్తలు చదువుదాం. మనం కరెక్ట్ చేయాల్సినవి ఏమైనా ఉంటే చేసుకుందాం, వారు అతిగా రాసినవి కూడా ఎత్తిచూపుదాం" అని సీఎం వైఎస్ జగన్ అన్నారు.

(మిగతా 7వ పేజీలో)

## చంద్రబాబుకు డిజిపి షాక్



**హైదరాబాద్, వార్తావళి, సెప్టెంబర్ 29 :** చిత్తూరు జిల్లాలోని మదనపల్లిలో సస్పెన్షన్‌లో ఉన్న జస్టిస్ రామకృష్ణ సోదరుడిపై దాడి ఘటనలో తాజాగా డిజిపి గౌతమ్ సవాంగ్ రాసిన లేఖతో చంద్రబాబునాయుడుకు షాక్ తగిలింది. రామకృష్ణ సోదరుడు రామచంద్రపై రెండు రోజుల క్రితం దాడి జరిగింది. ఎప్పుడైతే దాడి విషయం వెలుగు చూసిందో వెంటనే చంద్రబాబు లోకేష్ తో పాటు యావత్ టిడిపి నేతలు ప్రభుత్వంపై మండిపోయారు. ఉద్దేశ్యపూర్వకంగానే రామచంద్రపై వైసిపి గుండాలు దాడులు చేసినట్లు ట్విటర్లోను టిడిపి నేతలతో జరిగిన జూమ్ కాన్ఫరెన్సులో కూడా చంద్రబాబు ఆరోపణలు చేశారు. దాంతో ఘటన విషయంలో రాజకీయంగా వేడి రాజుకుంది. దీనికి తోడు ఘటన ను వివరిస్తు చంద్రబాబు డిజిపి కి లేఖ రాశారు. వైసిపి గుండాలను వెంటనే అరెస్టు చేయాలని ప్రభుత్వమే ఉద్దేశ్య పూర్వకం గా ఎస్సీల పై పథకం ప్రకారం దాడులు చేయిస్తోందంటూ చేసేశారు. ఘటన జరగ్గానే పోలీసులు రంగంలోకి దిగి దర్యాప్తు మొదలుపెట్టేశారు. తమ దర్యాప్తులో వెల్లడయిన వాస్తవాలతో పోలీసులు ముందు ఆశ్చర్య పోయారు. తర్వాత వాస్తవాలు ఇది అంటూ వివరిస్తు చంద్రబాబుకు డిజిపి తాజాగా లేఖ రాశారు. ఇంతకీ విషయం ఏమిటంటే మదలపల్లిలో ప్రతాప్ రెడ్డి అనే వ్యక్తి టిడిపి కార్యకర్త. ఈయన మార్కెట్లో వెళుతుంటే ఎదురుగా తోపుడుబండి అడ్డొచ్చింది. బండిని తీయమని చెప్పిన క్రమంలో ఇద్దరికి గొడవ జరిగింది. ఇంతలో అదే దారిలో వెళుతున్న రామచంద్ర కూడా అక్కడికి చేరుకున్నారు. అవసరం లేకపోయినా వివాదంలో జోక్యం చేసుకుని తోపుడుబండి వ్యాపారికి మద్దతుగా నిలిచారు. దాంతో రామచంద్రకు ప్రతాప్ రెడ్డికి మధ్య గొడవ పెద్దదయిపోయింది. దాంతో ప్రతాపరెడ్డే ఇనుపరాడ్ తో రామచంద్ర తలపై బలంగా కొట్టారు. గొడవజరిగిన సమయంలో రామచంద్ర ఫుల్లుగా మద్యం సేవించటంతోనే గొడవలో తలదూర్చినట్లు పోలీసులకు అర్ధమైంది. ఈ విషయాన్ని ప్రతాప్ రెడ్డే పోలీసుల దగ్గర అంగీకరించారు. దాంతో గొడవ ఎందుకు జరిగింది ఎవరిమధ్య జరిగిందనే విషయాలన్నీ బయటకు వచ్చాయి. అంటే రామచంద్రపై దాడి చేసింది టిడిపి కార్యకర్త ప్రతాప్ రెడ్డే అన్న విషయం బయటపడిందిద. ఇదే విషయాన్ని డిజిపి చంద్రబాబుకు లేఖలో స్పష్టం చేశారు. మరి వాస్తవం ఇదైతే రెండు రోజులుగా చంద్రబాబు చినబాబు అండ్ కో ప్రభుత్వం మీద బురద చల్లేయటం ఏమిటి ? రాష్ట్రంలో ఎక్కడ ఏమి జరిగినా దాన్ని వెంటనే ప్రభుత్వానికి ఆపాదించేసి జగన్ పై బురద చల్లేయాలని అనుకుంటే ఇలాంటి షాకులే తగులుతాయన్న విషయాన్ని చంద్రబాబు గుర్తుంచుకోవాలి.

## పాఠశాలల ప్రారంభ నవంబర్ 2వ తేదీ



**తాడేపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 29 :** ఏపీలో పాఠశాలల ప్రారంభించే తేదీ మరోసారి వాయిదా పడింది. అక్టోబర్ 5న ఏపీలోని ప్రభుత్వ పాఠశాలలను తెరవాలని భావించిన జగన్ సర్కార్.. మరో నెల రోజుల పాటు ఈ తేదీని వాయిదా వేసింది. ప్రస్తుత కరోనా పరిస్థితుల దృష్ట్యా నవంబర్ 2న స్కూళ్లు ప్రారంభించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. అయితే జగనన్న విద్యా కానుకను మాత్రం అక్టోబర్ 5న ప్రారంభించాలని జగన్ సర్కార్ భావిస్తోంది. ఆ రోజు రాష్ట్రంలోని ఏదో ఒక ప్రభుత్వ పాఠశాలలో జరిగే ఈ కార్యక్రమంలో సీఎం జగన్ పాల్గొననున్నారు. విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను అందజేయనున్నారు. ఏపీలో స్కూల్స్‌ను ప్రారంభించాలని జగన్ సర్కార్ ఎప్పటి నుంచో ప్రయత్నిస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లోని సౌకర్యాలను మరింతగా మెరుగు పరిచేందుకు నాడు నేడు అనే కార్యక్రమం మొదలుపెట్టిన జగన్ సర్కార్.. ఇందుకోసం భారీగా ఖర్చు చేస్తోంది. పాఠశాలల పున:ప్రారంభానికి ముందే జగనన్న విద్యాకానుక కార్యక్రమాన్ని అమలు చేయాలని భావిస్తున్న ఏపీ ప్రభుత్వం.. ఈసారి పాఠశాలల ప్రారంభానికి ముందే విద్యాకానుకను అమలు చేయాలని నిర్ణయించింది. అందుకే పాఠశాలల పున:ప్రారంభం తేదీ వాయిదా పడినప్పటికీ.. జగనన్న విద్యాకానుకను మాత్రం అక్టోబర్ 5న ప్రారంభించాలని భావిస్తోంది. విద్యార్థులకు కావాల్సిన యూనిఫామ్‌లు, పుస్తకాలు, స్కూల్ బ్యాగ్స్ వంటివి జగనన్న విద్యాకానుక కిట్ల ద్వారా వారికి అందించనుంది ఏపీ ప్రభుత్వం.

## కేంద్రాన్ని ధిక్కరించాలని రాష్ట్రాలకు సోనియా సూచన



**ఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ఆమోదించుకున్న వ్యవసాయ బిల్లులపై దేశవ్యాప్తంగా రైతు సంఘాలు ప్రతిపక్షాలు రైతులు ఆందోళన చేస్తున్న సంగతి తెలిసిందే. కర్ణాటకలో అయితే బంద్ కూడా విజయవంతం అయ్యింది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ కీలక సూచనలు చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు వ్యవసాయ చట్టాలను అమలు చేయకుండా ఉండేందుకు ఉన్న అన్ని అవకాశాలను అన్వేషించాలని సూచించింది. ఇదే సమయంలో కేంద్రం తెచ్చిన వ్యవసాయ చట్టాలు అమలు చేయకుండా కొత్తగా రాష్ట్రాలే చట్టాలు చేయాలని.. ఈ మేరకు అన్ని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలతోపాటు మిగతా రాష్ట్రాలు కూడా ఆలోచన చేయాలని సోనియాగాంధీ కీలక సూచనలు చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ నిరంకుశ వ్యవసాయ చట్టాలను అధిగమించే చర్యలు ప్రయత్నాలపై దృష్టి పెట్టాలని.. రైతులను రక్షించే చట్టాలను ఆయా ప్రభుత్వాలు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. మొత్తానికి సెంటర్ తీసుకొచ్చిన వ్యవసాయ చట్టాలను తిరస్కరించడానికి కొత్త చట్టాలను తేవాలని రాష్ట్రాలకు సోనియా సూచన చేశారు.

## సీఎం జగన్‌కు ధన్యవాదాలు తెలిపిన ఎస్పీ చరణ్ !



ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం మరణం నుండి యావత్ సినీ లోకం ఇంకా తేరుకోలేదు. ఎస్పీ బాలు మరణాన్ని సంగీత అభిమానులే కాదు.. సినీ ప్రపంచమే ఇంకా జీర్ణించుకోలేక పోతోంది. ఎస్పీ బాలు మన ముందు లేకప్పటికీ ఆయన తన పాటల రూపంలో ఎప్పుడూ మనతోనే ఉంటారు అని సినీ అభిమానులు అంటున్నారు. ఇదిలా ఉంటే సంగీత ప్రపంచానికి ఎన్నో సేవలు చేసిన ఎస్పీ బాలుకి భారతరత్న ఇవ్వాలని భారతరత్న అవార్డుకు కేంద్రానికి సీఎం జగన్ ప్రతిపాదించారు. దీనికి సంబంధించి ఎస్పీ చరణ్ కు ఏపీ సీఎం కార్యాలయం నుంచి లేఖ కూడా అందింది. తన తండ్రి ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంను భారతరత్న అవార్డు ఇవ్వాలని లేఖ రాసిన ఏపీ సీఎం వైఎస్ జగన్ కు ఎస్పీ చరణ్ కృతజ్ఞతలు తెలిపారు. భారతరత్న అవార్డుకు ప్రతిపాదించినట్లు ఏపీ సీఎం కార్యాలయం నుంచి ఉత్తరం అందగానే ఎంతో సంతోషించానని నాన్నకు భారతరత్న ఇస్తే ఎంతో గౌరవంగా భావిస్తానని అన్నారు. ఇక మరోవైపు సీఎం జగన్ కు ప్రముఖ నటుడు కమల్ హాసన్ కూడా కృతజ్ఞతలు తెలిపారు. ఎస్పీ బాలుకు భారత రత్న కోసం ప్రతిపాదించడంపై ఆయన ట్విట్టర్ ద్వారా స్పందించారు. బాలుకి భారతరత్న ఇవ్వాలని కోరినందుకు సీఎం జగన్ కు ధన్యవాదాలు తెలుపుతున్నాను ఎస్పీ బాలు కోసం మీరు చేసిన వినతి చాలా గౌరవమైనది. దీనిపై తమిళనాడులోనే కాదు.. దేశమంతా ఉన్న ఎస్పీ బాలు అభిమానులు ఎంతో హర్షం వ్యక్తం చేస్తారు.. అంటూ కమల్ ఏపీ సీఎం జగన్ పై ప్రశంసల వర్షం కురిపించారు.

## సివిల్స్ వాయిదా కుదరదు



**న్యూఢిల్లీ:** దేశంలో కరోనా విస్తరిస్తున్న వేళ నిర్వహిస్తున్న సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షలకు చేపట్టిన రవాణా ఏర్పాట్లపై నివేదిక ఇవ్వాలని సుప్రీంకోర్టు సోమవారం యూపీఎస్‌సీని ఆదేశించింది. దేశంలో కోవిడ్ మహమ్మారి ప్రబలంగా ఉండటంతోపాటు అనేక ప్రాంతాల్లో సంభవిస్తున్న వరదల సమయంలో అక్టోబర్ 4వ తేదీన జరగబోయే సివిల్స్ పరీక్షలను వాయిదా వేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. జస్టిస్ ఏ.ఎం. ఖాన్విల్కర్, జస్టిస్ బి.ఆర్.గవాయి, జస్టిస్ కృష్ణ మురారిల ధర్మాసనం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇరు పక్షాల వాదనలు వింది. పరీక్షలు రాసే అభ్యర్థుల కోసం చేపట్టిన రవాణా ఏర్పాట్లపై మంగళవారంకల్లా వివరాలతో అఫిడవిట్ సమర్పించాలని యూపీఎస్‌సీని ధర్మాసనం ఆదేశించింది. బుధవారం మళ్లీ విచారణ చేపడతామని తెలిపింది. అంతకుముందు..మే 31వ తేదీనే ఈ పరీక్షల తేదీలు ఖరారు చేశామనీ, వాయిదా వేయడం కుదరదని ధర్మాసనానికి యూపీఎస్‌సీ తెలిపింది. ఇప్పటికే చాలా మంది అభ్యర్థులు ఈ-అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకున్నారని పేర్కొంది.పిటిషనర్లు వాసిరెడ్డి గోవర్ధన సాయి ప్రకాశ్ తదితర 19 మంది తరఫున అలోక్ శ్రీవాస్తవ వాదనలు వినిపించారు. దేశంలో కోవిడ్ వ్యాప్తి, వర్షాలు, వరదలు తగ్గుముఖం పట్టే వరకు సివిల్స్ పరీక్షలను కనీసం మూడు నెలలపాటు వాయిదా వేయాలని కోరారు. దేశవ్యాప్తంగా ఉన్న 72 నగరాల్లో 6 లక్షల మంది అభ్యర్థులు 7 గంటలపాటు ఈ పరీక్షలను రాయాల్సి ఉంటుందనీ, చాలా మంది అభ్యర్థులు కనీసం 300-400 కిలోమీటర్ల దూరం ప్రయాణించి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాల్సి ఉంటుందని వివరించారు. ఈ పరిస్థితుల్లో కోవిడ్, వరదల కారణంగా అభ్యర్థుల ఆరోగ్యం, భద్రత ప్రమాదంలో పడతాయని పేర్కొన్నారు.

### పాఠకులకు విజ్ఞప్తి

www.vaartavali.com వెబ్‌సైట్‌లో వార్తావళి దినపత్రిక ఇంటర్నెట్ పేపర్ వస్తుందని చెప్పడానికి వార్తావళి దినపత్రిక యాజమాన్యం తెలియపరుస్తున్నది. ఈ అవకాశాన్ని పాఠకులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరుతున్నాము.

## 5 ఏజెన్సీ ప్రాంతాల్లో ఆస్పత్రుల నిర్మాణం..

ఏపీలో 2019 సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజారిటీ స్థానాల్లో గెలిచి సగౌరవంగా అధికారాన్ని చేపట్టిన సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ముందు చెప్పిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకుసాగుతున్నారు. ఎన్నికల ప్రచారం లో ఇచ్చిన హామీలు ఎన్నికల ఫలితాల తర్వాత నేతలు అసలు గుర్తుకు రాని ఈ రోజుల్లో అధికారంలోకి వచ్చిన తోలి ఏడాదిలోనే దాదాపుగా ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన 90 శాతం హామీలని నిరవేర్చారు. ప్రతి పేద వాడికి కూడా ఎదో ఒక విదంగా సహాయం చేయాలనే లక్ష్యంతో ఎన్నో సంక్షేమ పథకాల్ని తీసుకొచ్చారు. ఈ క్రమంలోనే తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. గిరిజన ప్రజలపై తాజాగా జగన్ సర్కారు శుభవార్త చెప్పింది.

(మిగతా 6వ పేజీలో)

## రైలు ప్రయాణం: అదనంగా మరో రూ. 35!



**న్యూఢిల్లీ:** ప్రయాణీకులపై భారం పెంచాలని రైల్వే శాఖ భావిస్తోంది. ఒక్కో టికెట్‌పై యూజర్ ఫీ రూపంలో రూ. 10 నుంచి రూ. 35 వరకు అదనంగా వసూలు చేయాలన్న ప్రతిపాదన ఉందని సంబంధిత వర్గాలు సోమవారం వెల్లడించాయి. స్టేషన్లను ఆధునీకరించి, ప్రయాణీకులకు మెరుగైన వసతులు కల్పించేందుకు ఈ నిధులను వినియోగించాలని భావిస్తున్నట్లు తెలిపాయి. త్వరలో ఈ ప్రతిపాదన కేంద్ర మంత్రివర్గం ముందుకు వెళ్లనుందని పేర్కొన్నాయి. కాగా నవీకరిస్తున్న, రద్దీగా ఉండే రైల్వే స్టేషన్లలో రైల్ టికెట్ ధరతో కలిపి యూజర్ చార్జీలు వసూలు చేస్తామని భారతీయ రైల్వే ఇదివరకే ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా దేశంలోని 7 వేల రైల్వే స్టేషన్లలో 10-15 శాతం స్టేషన్లలో వీటిని అమలు చేస్తామని రైల్వే బోర్డు చైర్మన్ వీకే యాదవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అంతేగాక ఒకసారి స్టేషన్ ఆధునీకరణ పూర్తయ్యాక యూజర్ చార్జీ సొమ్మును రాయితీలకు మళ్లిస్తామని, అప్పటివరకు ఈ సొమ్మును స్టేషన్ అభివృద్ధికి వినియోగిస్తామని వివరించారు. ఇక ప్రస్తుతం దాదాపు 50 స్టేషన్లను ఆధునీకరించాలని రైల్వే భావిస్తోంది. ఆయా స్టేషన్ల కింద ఉన్న భూములను 60 ఏళ్లపాటు వాణిజ్య అవసరాలకు లీజుకు ఇవ్వాలనే యోచనలో ఉంది. ఈ విధంగా అభివృద్ధి చేసిన స్టేషన్ హబ్స్‌ను రైలోపోలిస్‌గా పిలుస్తారు.


### విలేకరులు కావలెను

'వార్తావళి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు చిత్తూరు, తిరుపతి, నగరి, మదనపల్లి, శ్రీకాళహస్తి నియోజకవర్గాల ఇన్‌చార్జులుగా పనిచేయుటకు కమీషన్ పద్ధతిలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను. ఆసక్తి గల వారు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

7032034001, 8500159006

త్వరలో 'వార్తావళి' తెలుగు దినపత్రిక యూ ట్యూబ్ చానల్ ప్రారంభమవుతుంది. ఎపిలో వివిధ జిల్లాల్లో, నియోజకవర్గాల వారీగా విలేకరులు కావలెను. యూ ట్యూబ్ చానల్‌లో పనిచేయుటకు ఆసక్తి గల అభ్యర్థులు కావలెను.


bulusu333@gmail.com

మెయిల్‌కి తమ బయోడాటా పంపించగలరు. 8500159006 నెంబరుకు సంప్రదించగలరు

YouTube

# జాతీయం-అంతర్జాతీయం

## నాసల్ స్ప్రేతో కరోనాకు చెక్..



**మెల్‌బోర్న్:** కరోనా వైరస్ ప్రపంచ మానవాళిని ఒణికిస్తోంది. పేద, ధనిక, సెలబ్రెటీ, సామాన్యులు అనే తేడా లేకుండా అందరిని సమానంగా చూస్తోంది. కోవిడ్ దెబ్బకు ప్రపంచ పురోగతి ఓ దశాబ్దం వెనకపడింది. మహమ్మారికి చెక్ పెట్టే వ్యాక్సిన్ కోసం ప్రపంచ దేశాలన్ని తీవ్రంగా శ్రమిస్తు న్నాయి. ఈలోగా పలు సంస్థలు కరోనాను కట్టడి చేసే మార్గాల గురించి పరిశోధనలు నిర్వహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా శాస్త్రవేత్తలు ఓ మంచి వార్త చెప్పారు. జలుబు నుంచి ఉపశమనం కోసం వాడే నాసల్ స్ప్రేతో కరోనాకు చెక్ పెట్టవచ్చు అంటున్నారు. ఆస్ట్రేలియా బయోటెక్ కంపెనీ ఎనా రెస్పిరేటరీ జంతువుల మీద చేసిన ప్రయోగాల ఆధారంగా ఈ విషయాన్ని వెల్లడించారు. నాసల్ స్ప్రే వాడకంతో కరోనా వైరస్ పెరుగుదలని గణనీయంగా తగ్గించవచ్చని వెల్లడించారు. ఈ మేరకు ఫెర్రెట్స్ మీద వ్యాక్సిన్‌కి బదులుగా ఐఎన్ఎన్ఏ-051 ఉత్పత్తిని ప్రయోగించారు. ఇది కోవిడ్-19కి కారణమయ్యే వైరస్ స్థాయిలను 96 శాతం వరకు తగ్గించిందని కంపెనీ తెలిపింది. బ్రిటీష్ ప్రభుత్వ సంస్థ పబ్లిక్ హెల్త్ ఇంగ్లాండ్ ఈ పరిశోధనకు నాయకత్వం వహించింది. ఈ క్రమంలో మరో నాలుగు నెలల్లో ఐఎన్ఎన్ఏ-051ను మానవుల్లో పరీక్షించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఎనా రెస్పిరేటరీ తెలిపింది.

ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలు, రెగ్యులేటరీ అప్రూవల్స్‌కు లోబడి ఈ పరీక్షలు చేస్తామని తెలిపారు. ఇక ఈ నాసల్ స్ప్రే అభివృద్ధి కోసం కంపెనీ 11.7 మిలియన్ డాలర్ల (24 8.24 మిలియన్) ని సమీకరించింది. పెట్టుబడిదారులలో వెంచర్ క్యాపిటల్ సంస్థ బ్రాండన్ క్యాపిటల్ లిమిటెడ్, ఆస్ట్రేలియన్ ఫెడరల్ గవర్నమెంట్, పెన్షన్ ఫండ్స్ అండ్ బయోటెక్ దిగ్గజం సీఎస్ఎల్ లిమిటెడ్ ఉన్నాయి.


## ట్రంప్ ఐటీ 750 డాలర్లు!

### తక్కువ ఆదాయపన్ను చెల్లించారంటూ న్యూయార్క్‌టైమ్స్ కథనం




**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2016, 2017 సంవత్సరాల్లో ఏటా కేవలం 750 డాలర్ల ఆదాయపన్ను చెల్లించారని న్యూయార్క్‌టైమ్స్ ఒక కథనంలో వెల్లడించింది. అదే 2017లో ఆయన, ఆయన కంపెనీలు భారత్‌లో పన్ను రూపేణా 1,45,400 డాలర్లు చెల్లించారని తెలిపింది. అదే సంవత్సరంలో పనామాలో 15,598 డాలర్లు, ఫిలిప్పీన్స్‌లో 1,56,824 డాలర్ల పన్నును చెల్లించినట్లు వివరించింది. కానీ స్వదేశానికి వచ్చేసరికి గత 15 సంవత్సరాల్లో పదేళ్లు ఎలాంటి పన్ను చెల్లించలేదని పేర్కొంది. ఆయా సంవత్సరాల్లో తనకు లాభాల కన్నా నష్టాలే ఎక్కువని ట్రంప్ చూపినట్లు తెలిపింది. గత ఇరవై సంవత్సరాల టాక్స్ రిటర్న్ డేటాను విశ్లేషించి ఈ విషయం రాబట్టినట్లు తెలిపింది. త్వరలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్న తరుణంలో పన్ను ఆరోపణలు రావడం ట్రంప్‌నకు ఇబ్బందేనని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే ఇవన్నీ అవాస్తవ కథనాలని ట్రంప్ కొట్టి పారేశారు. తాను పన్నులు చెల్లించానని, ప్రస్తుతం తన టాక్స్ రిటర్న్లు ఆడిటింగ్‌లో ఉన్నాయని, పూర్తయ్యాక చెక్ చేసుకోవచ్చని తెలిపారు. న్యూయార్క్‌టైమ్స్ అనవసరంగా తనపై బురదజల్లుతోందన్నారు. పలు రాష్ట్రాల్లో తాను ఎంతో సొమ్మును పన్నుల రూపంలో చెల్లించానన్నారు. తనకున్న పలు కంపెనీలన్నింటి వివరాలతో కలిపి తన ట్యాక్స్ ఫైలింగ్స్ 108 పేజీలుంటుందని చెప్పారు.

## ఐసోలేషన్‌కు నిరాకరిస్తే 10వేల పౌండ్ల ఫైన్!



**లండన్:** ఇంగ్లాండులో కరోనా వైరస్ వ్యాప్తి కట్టడికి ప్రభుత్వం సోమవారం నుంచి కొత్త మార్గదర్శకాలను అమల్లోకి తెచ్చింది. జాతీయ వైద్య సేవల విభాగం చేపట్టిన టెస్ట్ అండ్ ట్రేస్‌లో భాగంగా కరోనా పాజిటివ్ వచ్చిన ప్రతి ఒక్కరూ స్వతహాగా ఐసోలేషన్‌కు వెళ్లాలని.. అది వారి చట్టపరమైన విధిగా ఆదేశాలు జారీ చేసింది. అందుకు విరుద్ధంగా ఐసోలేషన్‌కు వెళ్లడానికి ఎవరైనా నిరాకరిస్తే వారికి వేయి యూరోల నుంచి 10వేల పౌండ్ల వరకు జరిమానా విధించనున్నట్లు తెలిపింది. ఇప్పటికే దీనిపై మాట్లాడిన ప్రధాని బోరిస్ జాన్సన్.. దేశంలో కరోనా సెకండ్ వేవ్ కనిపిస్తోందని.. అందుకే కొత్త నిబంధనలను అమల్లోకి తెస్తున్నట్లు చెప్పారు. ఈక్రమంలో సోమవారం ఈ నిబంధన అమల్లోకి వచ్చింది. కరోనా పాజిటివ్ వచ్చినప్పటికీ ఐసోలేషన్‌కు నిరాకరిస్తే జరిమానా ఉంటుందని జాతీయ వైద్య సేవల విభాగం తెలిపింది. ఐసోలేషన్ కారణంగా ఇంటి వద్దే ఉండి ఆదాయం కోల్పోయిన వారి కోసం కూడా ప్రభుత్వం ఓ పథకం ప్రకటించింది. అలాంటి వారికి టెస్ట్ అండ్ ట్రేస్‌లో భాగంగా 500 పౌండ్ల నగదు ఇవ్వనున్నట్లు పేర్కొంది. ఇక టెస్ట్ అండ్ ట్రేజ్ సిస్టమ్‌ను వీలైనంత తొందరగా పూర్తి చేసేందుకు ఆరోగ్య శాఖ అధికారులు పనిచేస్తున్నారు. అంతేకాకుండా ఆరోగ్య సిబ్బందికి సైతం పీపీఈ కిట్లు త్వరలో పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించింది. ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ కార్యదర్శి మాట్ హ్యాన్‌కాక్ మాట్లాడుతూ.. కరోనా ఎవరికైనా రావచ్చు. ఎవరైనా దాన్ని వ్యాప్తి చెందించవచ్చు. కాబట్టి ఇప్పుడు వ్యాప్తి తగ్గించడంలో అందరూ కీలక పాత్ర పోషించాలని తెలిపారు.

## ఉగ్ర జాబితా నుంచి 4వేల మందిని తొలగించిన పాక్!



**దిల్లీ:** ఐక్యరాజ్యసమితి వేదికగా జమ్మూకశ్మీర్ విషయంలో జోక్యం చేసుకున్న పాక్ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు భారత్ మరోసారి ధీటైన జవాబిచ్చింది. భారత్‌కు వ్యతిరేకంగా సీమాంతర ఉగ్రవాదాన్ని ఎగదోస్తూ, ఉగ్ర మూకలకు మద్దతుగా పాకిస్థాన్ పోషిస్తున్న పాత్రను ఐరాస మానవ హక్కుల మండలి ముందు బట్టబయలు చేసింది.

అంతేకాకుండా మైనారిటీల విషయంలో పాక్ అనుసరిస్తున్న తీరును కూడా భారత్ ఎండగట్టింది. ప్రపంచమంతా కరోనా వైరస్‌పై పోరాటంలో నిమగ్నమై ఉంటే పాక్ మాత్రం 4వేల మంది ఉగ్రవాదులను జాబితా నుంచి తొలగించి, వారికి స్వర్గధామంగా మారిందని ఆదేశానికి బదులిచ్చింది. ఈ మేరకు ఐరాసలో భారత ప్రతినిధి పవన్ బాదే సమావేశంలో ప్రసంగించారు. 'భారత్‌కు వ్యతిరేకంగా సీమాంతర ఉగ్రవాదాన్ని ఎగదోయడం కోసం పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో భారీ స్థాయిలో ఉగ్ర శిక్షణ శిబిరాలు, ఉగ్ర స్థావరాలు విచ్చలవిడిగా విస్తరిస్తున్నాయి. ప్రపంచమంతా కరోనా వైరస్‌పై పోరాటంలో నిమగ్నమై ఉంటే.. పాక్ మాత్రం ఉగ్ర కార్యకలాపాలను కొనసాగించేందుకు గానూ 4వేల మందికి పైగా అంతర్జాతీయ ఉగ్రవాదులను జాబితా నుంచి తొలగించింది' అని పవన్ బాదే తెలిపారు. కాగా పాక్‌ను ఎఫ్ఏటీఎఫ్(ఆర్థిక చర్యల కార్యదళం)లో బ్లాక్ లిస్టులో చేర్చాలా వద్దా అనే అంశంపై అక్టోబర్‌లో నిర్ణయం తీసుకోనున్న నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ప్రస్తుతం పాక్ ఎఫ్ఏటీఎఫ్ గ్రే లిస్టులో ఉంది.

## సరిహద్దుల్లో తీవ్ర ఘర్షణ.. ఎదురుకాల్పులు



**ఎరెవాన్:** వివాదాస్పద నగొర్నొ-కరబక్ ప్రాంతంపై పట్టు కోసం ఆర్మేనియా, అజర్‌బైజాన్ మధ్య ఆది, సోమవారాల్లో తీవ్ర ఘర్షణ జరిగింది. ఘర్షణలకు నువ్వంటే నువ్వు కారణమని ఇరు దేశాలు దుమ్మెత్తి పోసుకున్నాయి. దాదాపు చిన్నపాటి యుద్ధాన్ని తలపించే ఈ ఘర్షణల్లో ఇరుపక్షాల్లో కలిపి దాదాపు 20-30 వరకు మరణాలు సంభవించినట్లు తెలుస్తోంది. సోమవారం తర్‌తర్ నగరంపై ఆర్మేనియా ఆర్మీ కాల్పులు జరిపిందని అజర్‌బైజాన్ రక్షణ మంత్రి ఆరోపించారు. ప్రతిగా తాము జరిపిన ఎదురుకాల్పుల్లో దాదాపు 550 మంది ఆర్మేనియా సైనికులు మరణించారని చెప్పగా ఈ ఆరోపణలను, మరణాలను ఆర్మేనియా తోసిపుచ్చింది. కాగా ఘర్షణలకు దిగుతున్న ఆర్మేనియా, అజర్‌బైజాన్ రెండింటితో భారత్‌కు మంచి సంబంధాలే ఉన్నాయి. ఈనేపథ్యంలో ఘర్షణపై భారత్ ఆచితూచి స్పందించాల్సి ఉంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అజర్‌బైజాన్, ఆర్మేనియా మధ్య ఎన్నో ఏళ్లుగా నగర్నొ-కబరక్ ప్రాంత ఆధిపత్యంపై ఘర్షణ జరుగుతూనే ఉంది. దట్టమైన అడవులు, పర్వతాలుండే ఈ ప్రాంతం ఇరుదేశాలకు మధ్యన ఉంది. పేరుకు ఈ ప్రాంతం అజర్‌బైజాన్ ఆధీనంలో ఉన్నట్లు చెబుతున్నా, పాలన రిపబ్లిక్ ఆఫ్ అర్ట్‌సక్ ప్రభుత్వం జరుపుతుంది.

## ఆ తీర్పుపై స్పష్టత అవసరం: సుప్రీంకోర్టు


**న్యూఢిల్లీ:** భూసేకరణ, నష్ట పరిహారం చెల్లింపు విషయంలో ఐదుగురు జడ్జీల బెంచ్ ఇచ్చిన తీర్పుపై స్పష్టత అవసరమని చీఫ్ జస్టిస్ ఎస్ఏ బాబ్డే, జస్టిస్ ఏఎస్ బోపన్న, జస్టిస్ రామసుబ్రమణియన్‌ల సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొంది. ఐదుగురు సభ్యుల ధర్మాసనం తీర్పులోని కొన్ని అంశాలపై చర్చించాల్సి ఉందని వెల్లడించింది. ఈ సందర్భంగా సీజేఐ మాట్లాడుతూ.. "దీనికి సంబంధించి నా మదిలో అనేక ప్రశ్నలు మెదలుతున్నాయి. ఈ విషయం గురించి నా సహోదరుల (న్యాయమూర్తులు)తో చర్చించాల్సి ఉంది. ఈ కేసులో రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పు గందరగోళం సృష్టించేదిగా ఉంది" అని వ్యాఖ్యానించారు. కాగా భూసేకరణ, నష్ట పరిహారం చెల్లింపు ప్రక్రియ 2014 జనవరి ఒకటిలోగా పూర్తయితే 2013 భూసేకరణ చట్టం ప్రకారం దీనిపై మళ్లీ వివాదం సృష్టించడం చెల్లదని ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఈ ఏడాది మార్చి 6న తీర్పు వెలువరించింది. దీనిపై బాధితులు మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

## సేనకు సీఎం, పవార్‌కు పెద్దపోస్టు: బీజేపీ ఆఫర్



**ముంబై :** మహారాష్ట్రంలో తిరిగి అధికారంలోకి వచ్చేందుకు కేంద్రంలోని అధికార బీజేపీ ప్రయత్నాలను ముమ్మరం చేసింది. పాతమిత్రపక్షం శివసేనను తిరిగి తమవైపుకు తిప్పుకునేందుకు రంగం సిద్ధంచేస్తోంది. ఈ మేరకు శివసేనతో మంతనాలు చేసేందుకు దూతలను దేశ ఆర్థిక రాజధాని ముంబైకు పంపుతోంది. దీనిలో భాగంగానే కేంద్రమంత్రి రాందాస్ అథవాలే సోమవారం ముంబై చేరుకున్నారు. నేతలతో ముఖ్య సమావేశం నిర్వహించి స్థానిక రాజకీయ పరిస్థితుల గురించి ఆరా తీశారు. అనంతరం మీడియా సమావేశం ఏర్పాటు చేసి పలు కీలక అంశాలను ప్రస్తావించారు. పాతమిత్రుడు శివసేనను తిరిగి ఎన్డీయే కూటమిలోకి ఆహ్వానిస్తు న్నామని తెలిపారు. అంతేకాకుండా రానున్న ఏడాది కాలంపాటు సీఎం పదవి కూడా ఉద్ధవ్ ఠాక్రేకే అప్పగిస్తామని, కేంద్రంలోనూ కీలక పదవులు కట్టబెడతామని హామీ ఇచ్చారు. ఒకవేళ ఉద్ధవ్ వెనకడుగు వేస్తే ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్ ఎన్డీయే కూటమిలో చేరొచ్చని ఆహ్వానించారు. మహా వికాస్ ఆఘాడీని నుంచి పవార్ వైదిలిగి తమతో చేతులు కలపాలని కోరారు. ఎన్సీపీ మద్దతుతో బీజేపీ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. అంతేకాకుండా కేంద్రంలో శరద్ పవార్‌కు కీలక పదవి అప్పగిస్తామని, ఈ మేరకు పార్టీ పెద్దలు కూడా అంగీకరించారని వ్యాఖ్యానించారు. కాగా కేంద్రంలోని బీజేపీ సర్కార్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన వ్యవసాయ బిల్లులకు నిరసనగా మిత్రపక్షం శిరోమణీ అకాలీదళ్ ఎన్డీయే కూటమి నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే. దీంతో పార్లమెంట్ ఉభయ సభల్లో ఆ పార్టీకి కొంత లోటు ఏర్పడింది. దీనిని శివసేనతో పూడ్చుకోవాలని బీజేపీ భావిస్తోంది. ఇదిలావుండగా మహారాష్ట్ర మాజీ సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ గతవారం శివసేన ఎంపీ సంజయ్ రౌత్‌తో రహస్య సమావేశమైన విషయం తెలిసిందే. బీజేపీ పెద్దల సలహా మేరకు ఫడ్నవిస్, రౌత్ మధ్య సమావేశం జరిగిందని రాజకీయ వర్గల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. శివసేనను తిరిగి తమవైపుకు తిప్పుకునే విధంగా వ్యూహరచన చేసినట్లు తెలుస్తోంది.

## యాసిడ్ దాడికి పాల్పడితే 20ఏళ్లు జైలుశిక్ష



**కాఠ్‌మాండూ:** యాసిడ్ దాడులకు పాల్పడాలనుకునే వారి వెన్నులో వణుకు పుట్టించేలా నేపాల్ ప్రభుత్వం సరికొత్త ఆర్డినెన్స్‌ను తీసుకొచ్చింది. దీని ప్రకారం ఇకపై ఎవరైనా యాసిడ్ దాడులకు పాల్పడితే 20 ఏళ్ల పాటు జైలు శిక్షతో పాటు ఒక మిలియన్ రూపాయల జరిమానా విధించనున్నట్టు అధికారులు వెల్లడించారు. యాసిడ్, ఇతర హానికర రసాయనాల విక్రయం, వినియోగం నియంత్రణపై నేపాల్ అధ్యక్షురాలు బిద్యాదేవి భండారి సోమవారం ఆర్డినెన్స్ జారీ చేశారు. దీని ప్రకారం యాసిడ్ దాడులకు పాల్పడేవాళ్లకు కఠిన శిక్షలు అమలు చేయనున్నారు. ఇకపై యాసిడ్ అమ్మకం, విక్రయంపై లైసెన్స్ పొందాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. గత కొన్నేళ్లుగా దేశంలో యాసిడ్ దాడులు పెరగడంతో నిందితులను కఠినంగా శిక్షించాలని, మార్కెట్లో యాసిడ్ అమ్మకం, సరఫరాను నియంత్రించాలంటూ ప్రజల నుంచి పెద్ద ఎత్తున డిమాండ్లు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం ఉన్న చట్టానికి మరిన్ని నిబంధనలు చేరుస్తూ కొత్త ఆర్డినెన్స్ తీసుకొచ్చారు. తద్వారా భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా నియంత్రించేలా మరింత కఠినంగా దీన్ని రూపొందించారు. ఇదివరకు ఉన్న చట్టం ప్రకారమైతే యాసిడ్ దాడులకు పాల్పడే వారికి ఎనిమిదేళ్ల జైలు శిక్ష అమలులో ఉండేది.

## ఎయిమ్స్‌లో చేరిన ఉమాభారతి!



**రిషికేశ్:** కరోనాతో బాధపడుతున్న కేంద్ర మాజీ మంత్రి, భాజపా సీనియర్ నాయకురాలు ఉమాభారతి ఆస్పత్రిలో చేరారు. జ్వరం తీవ్రమవడంతో రిషికేశ్‌లోని ఎయిమ్స్‌లో చేరినట్లు సోమవారం ఆమె ట్విటర్ ద్వారా వెల్లడించారు. వైద్యులు అనుమతిస్తే బుధవారం జరగబోయే బాబ్రీ మసీదు కూల్చివేత కేసు విచారణ నిమిత్తం లఖ్‌నవూలో ఉన్న సీబీఐ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరవుతానని తెలిపారు. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ హర్షవర్ధన్ తన ఆరోగ్యంపై తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఉమాభారతి చెప్పారు. ఆదివారం రాత్రి జ్వరం ఎక్కువ కావడంతో సన్నిహితులు ఆందోళనకు గురయ్యారని తెలిపారు. దీంతో పాటు వైద్య పరీక్షల అనంతరం వైద్యులు అనుమతిస్తే బాబ్రీ మసీదు కేసు విచారణకు హాజరయ్యే అవకాశం ఏర్పడుతుందన్నారు. ఈ కారణాల వల్లే తాను ఆస్పత్రిలో చేరానని వివరించారు. హిమాలయాల్లో నివసించే సాధువుల నుంచే తనకు కరోనా సోకిందని వస్తున్న వార్తల్ని ఆమె ఖండించారు. దిల్లీకి చెందిన తన కారు డ్రైవర్‌కు తొలుత పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యిందని.. అనంతరం జరిపిన పరీక్షల్లో తనకూ కరోనా ఉన్నట్లు తేలిందన్నారు. వైరస్ సోకిన విషయం డ్రైవర్‌కు ముందు తెలియదని వివరించారు.

## డిప్యూటీ స్పీకర్, 11మంది ఎమ్మెల్యేలకు కరోనా




**భువనేశ్వర్:** ఒడిశాలో కరోనా వైరస్ విజృంభిస్తోంది. మంగళ వారం నుంచి అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్న వేళ డిప్యూటీ స్పీకర్ రజనీకాంత్ సింగ్, మరో 11 మంది ఎమ్మెల్యేలకు కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ కావడం కలకలం రేపుతోంది. వర్షాకాల సమావేశాల సందర్భంగా శాసనసభ్యులు, పాత్రికేయులు, అధికారులకు ప్రత్యేకంగా కరోనా పరీక్షలు నిర్వహించారు. కొవిడ్ నెగెటివ్‌గా తేలిన వారిని మాత్రమే సభలోకి అనుమతిస్తామని ప్రకటించారు. స్పీకర్ ఎస్.ఎన్ పాత్రో ఆదేశాల నేపథ్యంలో నిర్వహించిన ఈ పరీక్షల్లో ఇంకొందరి నివేదికలు మంగళవారం రానున్నాయని అధికారులు వెల్లడించారు. మరోవైపు, ప్రభుత్వ చీఫ్ విప్ పరమిళ మల్లిక్‌కు గత ఆదివారం రోజే కరోనా పాజిటివ్‌గా తేలింది. తాను కరోనా బారిన పడ్డానని, భువనేశ్వర్‌లోని ఆస్పత్రిలో చేరినట్టు డిప్యూటీ స్పీకర్ తెలిపారు. తనతో కాంటాక్ట్ అయినవారంతా పరీక్షలు చేయించుకోవాలని ట్విటర్‌లో కోరారు. ఒడిశాలో ఇప్పటివరకు తొమ్మిది మంది మంత్రులతో పాటు మొత్తం 50 మంది ఎమ్మెల్యేలు ఈ వైరస్ బారినపడ్డారు. వీరిలో చాలామంది క్వారంటైన్ సమయం ముగిసింది.

## ఆర్మేనియా, అజర్‌బైజాన్ మధ్య భీకర పోరు

### 21 మందికి పైగా మృత్యువాత..

### ఆర్మేనియా, అజర్‌బైజాన్ మధ్య భీకర పోరు




**యెరవాన్ :** ఆర్మేనియా, అజర్‌బైజాన్ దేశాల వివాదాస్పద ప్రాంతమైన నాగోర్నో- కరాబాఖ్ ప్రాంతంపై ఆధిపత్యం చెలాయించడానికి రెండో రోజూ ఘర్షణ కొనసాగింది. ఈ రెండు దేశాల మధ్య ఆదివారం జరిగిన పోరులో 16 మంది చనిపోగా సోమవారం 21 మందికి పైగా మృతి చెందారు. తమ దేశానికి చెందిన ఆరుగురు పౌరులు మృత్యువాత పడినట్లు... 19 మంది గాయాలపాలైనట్లు అజర్‌బైజాన్ తెలిపింది. ఈ క్రమంలో 15 మందికి పైగా తమ సైనికులు చనిపోయినట్లు నాగోర్నో- కరాబాఖ్ మద్దతు కలిగిన ఆర్మేనియా బలగాలు ప్రకటించాయి. దీంతో పాటు ఆదివారం జరిగిన ఘర్షణలో కోల్పోయిన భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపాయి. నాగోర్నో-కరాబాఖ్ ప్రాంతానికి ఉత్తర భాగాన ఉన్న అజర్‌బైజాలోని అజేరీ పట్టణాన్ని ఆర్మేనియా బలగాలు చుట్టుముట్టినట్లు అజర్‌బైజాన్ రక్షణ శాఖ తెలిపింది. ఈ నేపథ్యంలో కారాబాఖ్‌లోని వ్యూహాత్మక ప్రాంతాలను తమ సైనికులు స్వాధీనం చేసుకున్నట్లు వివరించింది. ఈ దేశాల మధ్య 2016 లోనూ ఘర్షణలు జరిగాయి. ఆ సమయంలో దాదాపు 100 మందికి పైగా మృత్యువాతపడ్డారు. ఈ ఏడాది జులై నెలలో జరిగిన పోరులోనూ 16 మంది మరణించారు. నాగోర్నో- కరాబాఖ్ ప్రాంతం భౌగోళికపరంగా అజర్‌బైజాన్ దేశంలో ఉంది. అయినా అజర్‌బైజాన్ విధానాలను వ్యతిరేకించే ఆర్మేనియా బలగాలే ఎప్పటి నుంచో దానిపై ఆధిపత్యం చెలాయిస్తున్నాయి.

## విజయనగరం- శ్రీకాకుళం- కాకినాడ



## వ్యవసాయ బిల్లులు రద్దు చేయాలని కలెక్టరేట్ వద్ద వామక్షాలు నిరసన దీక్ష



**విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 29 :** వ్యవాయరంగానికి నష్టం చేసి భూములు ను కార్పొరేట్ శక్తులు అప్పచెప్పి. రైతాంగాన్ని. ఆహార భద్రతకు హాని కలిగించే మోడీ ప్రభుత్వం తీసుకున్న మూడు వ్యవసాయ బిల్లులు నూవెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 29 న ఈ రోజు కలెక్టరేట్ వద్ద నిరసన దీక్షలు చేపట్టారు ఈ దీక్షలు నుద్దేశించిసీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రెడశంకరరావు.. సీపీఐ జిల్లాకార్యదర్శి ఓమ్మి రమణ మాట్లాడుతూ. పై విధంగా అన్నారు. ఈ దుర్మార్గమైన బిల్లు ను వై సి. పి... టీ. డి. పి లు బలపరచి రైతు ద్రోహులు గా నిరూపించారు అనివిమర్శించారు. ఇప్పటి కైనా ఆ పార్టీ నేతలు బీజీపీ వైఖరికి అనుగుణంగా అడుగులు వేయడం మానాలని విజ్ఞప్తి చేశారు.. ఇప్పటికే కేంద్ర మంత్రి రాజీనామా చేసినా. దేశ వ్యాప్తంగా రైతులు. ప్రజలు. పోరాడుతున్నా.. రాష్ట్రపతి ఆమోదం వేయడం.. చట్టం చేయడం. ప్రజాస్వామ్యం కూని చేయబడిందని అన్నారు. తక్షణమే స్వామి నాదన్ కమిటీ సిఫార్స్ లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. వామపక్షాల పోరాటాన్ని ప్రజలంతా బలపర్చాలని కోరారు ఈ దీక్షలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పి. రమణమ్మ. సురేష్.. పట్టణ నాయుకుల ఆనంద్.. సీపీఐ జిల్లా సహాయకార్యదర్శి బుగత అశోక్. టీ. జీవన్ తది తరులు పాల్గొన్నారు.

## మొక్కలను సంరక్షించడం సామాజిక బాధ్యత

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎం.హరి జవహర్‌లాల్



**విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 29 :** మొక్కలను సంరక్షించడం సామాజిక బాధ్యత అని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎం.హరి జవహర్‌లాల్ అన్నారు. మనకోసం, మన భవిష్యత్ తరాలకోసం ప్రతీఒక్కరూ మొక్కలను నాటి, వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. హరిత విజయ నగరం సాధనలో భాగంగా పట్టణంలోని తోట పాలెం బ్యాంకు కాలనీ, మున్సిపల్ పార్కులో మంగళవారం ఉదయం మొక్కలను నాటారు. అంతకుముందు మూడు రోజులనుంచీ ఈ పార్కును శుభ్రపరిచే కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం మొక్కలను నాటి, ట్రీగార్డులను అమర్చారు. అవి పెరిగే వరకూ కొన్నాళ్లపాటు ఆ మొక్కలను జాగ్రత్తగా చూసుకోవాలని, ప్రతీరోజూ నీళ్లుపోయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్ ఎస్ వర్మ, డిఎఫ్ఓ ఎస్.జానకిరావు, ప్లాంటేషన్ రవి, డాక్టర్ వెంకటేశ్వర్రావు, స్థానికులు పాల్గొన్నారు.

## తక్షణమే కేజీబీవీ అధ్యాపకులను విధుల్లోకి తీసుకోవాలి

### శ్రీకాకుళం జిల్లా ఒప్పంద, పొరుగు సేవల సంఘ అధ్యక్షుడు సురేష్‌బాబు



**శ్రీకాకుళం, వార్తావళి, సెప్టెంబర్ 29 :** శ్రీకాకుళం జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టులో గత ఏడాది 2019/2020 విద్యాసంవత్సరంలో కేజీబీవీ ఇంటర్మీడియట్ కళాశాలలో 20 మంది అధ్యాపకులు జీవితాలు త్రిశంకు స్వర్గంలో పడ్డారు, గత సంవత్సరంలో ఈ అధ్యాపకులు ఒప్పంద అధ్యాపకుల వలె విద్యార్థులకు పాఠాలను బోధించడం, రాత్రి 24 గంటలు కళాశాలలో ఉండి విద్యార్థులకు అదనపు తరగతులు బోధించడం, ప్రాక్టికల్స్ నిర్వహించడం, విద్యార్థులకు పరీక్షలు పెట్టి వారి యొక్క మేధస్సును పెంచడం, ప్రభుత్వం ప్రధాన పరీక్షల్లో పరిశీలన పర్యవేక్షించడం, విద్యార్థుల యొక్క చివరి పరీక్షల్లో మూల్యాంకనం చేయడం, ఎన్నికలు వీధులను, నిర్వహించడం, బడి మానేసిన విద్యార్థులను తిరిగి బడిలో చేర్పించడం అనేక కార్యక్రమాలను నిర్వహించిన వీరిని విధుల నుంచి అర్ధాంతరంగా తొలగించడం జరిగింది వీరిని ఉద్యోగస్తులుగా గుర్తించి తొలగించడం చాలా బాధాకరం విషయమని శ్రీకాకుళం జిల్లా ఒప్పంద, పొరుగు సేవల సంఘ అధ్యక్షుడు సురేష్ బాబు మంగళవారం శ్రీకాకుళం జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయము ఎదుట విధుల నుంచి తొలగించిన కేజీబీవీ అధ్యాపకులకు ధర్నాకు సంఘీభావం తెలిపారు. వీరికి శ్రీకాకుళం జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు చైర్మన్ ,శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ జె. నివాస్, సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ అధికారిని బి. చంద్రకళ, సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు అధికారి పైడి. వెంకట రమణ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, రాష్ట్ర సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ అధికారిని వీ. సెలవి, తిరిగి తమ ఉద్యోగాలను ఇవ్వవలసిందిగా మిక్కిలి వినయ పూర్వకంగా కోరుతున్నారు.

## పట్టాల పంపిణీ పనుల పర్యవేక్షణ

### త్వరిత గతిన సిద్ధం చేయండి

### ఐ.టి.డి.ఏ, ప్రాజెక్ట్ అధికారి కూర్మనాథ్

**జియ్యమ్మవలస, వార్తావళి, సెప్టెంబర్ 29 :** అక్టోబర్ 02, 2020న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలననుసరించి భూమిలేని గిరిజన రైతులను గుర్తించి లబ్ధిదారులకు పట్టాలు అందించడం జరుగుతుందని ప్రాజెక్ట్ అధికారి ఆర్.కూర్మనాథ్ పేర్కొన్నారు. పట్టాలు పంపిణీ కార్యక్రమానికి సంబంధించి మంగళవారం ఐ.టి.డి. ఎ ప్రాజెక్ట్ అధికారి ఆర్.కూర్మనాథ్ జియ్యమ్మవలస మండలం గవరంపేట, పెద్ద మేరంగి గ్రామాలు పర్యటించి గ్రామాలలో భూమి లేని రైతులతో ముఖాముఖి మాట్లాడి వారికి భూమి ఉందా, లేదా అన్న వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తహశీల్దారుతో మాట్లాడుతూ ప్రభుత్వ భూములు గుర్తించిన వివరాలు అడిగి తెలుసుకొని, సర్వే నిర్వహించి ప్రభుత్వ భూములు వుంటే గుర్తించి తదుపరి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ పర్యటనలో జియ్యమ్మవలస మండల తహశీల్దార్ కె.గిరిధర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, వి.ఆర్.ఓ లు తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మంగళవారం నాడు తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ లు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కోవిడ్ నివారణ చర్యలు, ధాన్యం కొనుగోలు, ఉపాధి హామీ పథకం, పాఠశాల విద్యాశాఖ లో నాడు- నేడు పనుల పురోగతి, గ్రామ సచివాలయాల పనితీరు, మెడికల్ కళాశాల ల కోసం స్థలం కేటాయింపు, అటవీ హక్కుల చట్టం ప్రకారం పట్టాల పంపిణీ, హౌసింగ్- ఇళ్ల స్థలాల పంపిణీ, వరద సహాయక చర్యల పై సమీక్షించారు. విశాఖపట్నం నుంచి జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్, జాయింట్ కలెక్టర్ లు, ఎం.వేణుగోపాల్ రెడ్డి, అరుణ్ బాబు, గోవింద రావు, జీవీఎంసీ కమీషనర్ జి.సృజన, రూరల్ ఎస్పీ కృష్ణా రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**- వార్తావళి, విజయవాడ**



శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం లొలిస్వామి వారికి ప్రీతీ కరమైన అరటిపళ్ళుతో ప్రత్యేక అలంకరణ సేవలి నిర్వహించారు.

**- వార్తావళి, జియ్యమ్మవలస**

## ముఖ్యమంత్రి చొరవ అభినందనీయం: భీశెట్టి




**విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 29 :** శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం అనే గాన గంధర్వుడు గాయకుడుగా నటుడుగా డబ్బింగ్ ఆర్టిస్టుగా బుల్లితెర వ్యాఖ్యాతగా బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించి ప్రపంచ దేశాలకు తెలుగు తేజాన్ని చూపించినందుకు బాలు కి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ను అందించాలని భీశెట్టి ఫౌండేషన్ చైర్మన్,డాక్టర్ పి.వి.జి.రాజు కళావేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు, సోమవారం అట్టాడలోని బిఎన్ఆర్ ఆశ్రమం లో స్వర్గీయ బాలసుబ్రహ్మణ్యం స్మృతి గా "వేయి స్వరాల మన బాలు" అనే అంశంపై సంతాప సభను ఏర్పాటు చేశారు ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన భీశెట్టి బాబ్జి బాలసుబ్రహ్మణ్యం చిత్రపటం వద్ద జ్యోతి ని వెలిగించిన అనంతరం మాట్లాడుతూ బాలు మన తెలుగుజాతి సంపదని 16 భాషల్లో 40 వేల పాటలతో పాటుగా అనేక కచేరీలుతో ప్రపంచంలో కోట్లాదిమందిని తన పాటలతో కట్టిపడేసారని బాలు స్వయంకృషితో విశ్రమించని స్వరంతో వయస్సుని మించిన వినయంతో నిలువెత్తు తెలుగు తనంతో తెలుగుజాతిని తలెత్తుకు తిరిగేలా చేసాడని,సంగీత జగత్తులోదేశం మరువలేని మహా మనిషి బాలసుబ్రహ్మణ్యం మాత్రమే నని భీశెట్టి అన్నారు. ఈ సమావేశంలో అశ్రమం నిర్వాహకులు ఆల్ల సుదీర్ కుమార్, రెడ్డిపల్లి శ్రీను,పల్ల రమేష్, నమ్మి శ్రీనివాస్,పిల్లేడ భార్గవి, భవాని, మానస, పాల్గొన్నారు.



విజయనగరంలో పార్టీ కార్యాలయంలో అరకు పార్లమెంటరీ అధ్యక్షులు ఎమ్మెల్సీ గుమ్మడి సంధ్యారాణికి అభినందనలు తెలియజేసిన మాజీ శాసనసభ్యులు డా.కొండపల్లి అప్పలనాయుడు.

**- వార్తావళి, కొత్తవలస**



శ్రీకాకుళం జిల్లా ఆమదవలస నియోజకవర్గంలో బూర్జ మండలంలోని ఉప్పవాడ వెంకంపేట, కంట్లా, లచ్చయ్యపేటలో వివిధ పనులకు శంకుస్థాపన స్పీకర్ తమ్మినేని సీతారాం చేశారు.

**- వార్తావళి, శ్రీకాకుళం**

## ఆర్టీసిలో పనిచేస్తున్న పోస్టర్ కళాసీల సమస్యలను పరిష్కరించాలి



**ఎస్‌కోట, వార్తావళి, సెప్టెంబర్ 29 :** యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రంగరాజు విజయనగరం టౌన్ ఏ పి ఎస్ ఆర్ టి సి లో ఎన్నో ఏళ్లుగా పోస్టర్ లైసెన్స్ కళా శీలు గా పనిచేస్తున్న వీరిని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రంగరాజు అన్నారు మంగళవారం స్థానిక అమర్ భవన్లో ఆర్టిసి పోస్టర్ లైసెన్స్ కళా శీల సంఘం(ఏఐటియుసి )ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్ రంగరాజు మాట్లాడుతూ ప్రతి ఏటా సుమారు 70 నుండి 80 కోట్ల వరకు ఏపీఎస్ఆర్టీసీ కి కార్గో సేవలు ద్వారా ఆదాయం అందిస్తున్న పోస్టర్ కళా శీల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేయాలి పిఎఫ్, ఈ ఎస్ ఐ సదుపాయం కల్పించాలని, ఆరు నెలలకు రవాణా సమయంలో నెలకు పదివేల రూపాయలు చెల్లించేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేయాలన్నారు ఆర్టీసీ ఉద్యోగులు వలే వీరిని ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు ఆర్టీసీ కార్మికులకు ఇచ్చే సదుపాయాలు అన్నీ పోస్టర్ లైసెన్స్ కళా శిలకు వచ్చేలా చూడాలన్నారు కూలి రేట్లు హక్కుల సాధన కోసం రానున్న కాలంలో నిరసన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు దీనిలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న 150 మంది కార్మికులతో అక్టోబర్ 6 న ఆర్ ఎం కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం అక్టోబర్ 10వ తేదీన మంత్రులకు ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు సమర్పిస్తాం అన్నారు ఈ కార్యక్రమంలో చందర్రావు ఆర్ లక్ష్మణ, కే శ్రీను, రామకృష్ణ, తాతబాబు, గురు నాయుడు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించే విధంగా కృషి



**విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 29 :** కోవిడ్ 19 కారణంగా విద్యార్థినీ విద్యార్థుల పాస్ సర్టిఫికెట్ల మంజూరులోనూ, ఆయా ప్రవేశ పరీక్షల అనుమతి లో జరుగుతున్న జాప్యంపై ప్రభుత్వం దృష్టికి మరియు సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తానని విజయనగరం నియోజకవర్గ శాసనస భ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర కన్వీనర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. సోమవారం సాయంత్రం జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు గదుల వెంకటరావు ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే కోలగట్ల ని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోలగట్ల వారితో మాట్లాడుతూ కరోనా నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పరీక్షలు రాయకుండానే విద్యార్థినీ విద్యార్థులను పాస్ పాస్ చేయడం జరిగిందని, సంబంధిత సర్టిఫికెట్లు కూడా త్వరితగతిన విద్యార్థిని విద్యార్థులకు అందేలా చూడాలని ప్రభుత్వానికి, సంబంధిత శాఖ అధికారులకు తెలియజేస్తాం అన్నారు. విద్యార్థినీ విద్యార్థుల సంవత్సరం వృధా కాకుండా కరోనా నేపథ్యంలో అందర్నీ పాస్ చేయించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. సంక్షేమ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు ఎంసెట్ పరీక్షను త్వరితగతిన జరిపించే విధంగా చూడాలని, విద్యార్థినీ విద్యార్థుల పాస్ ధ్రువీకరణ పత్రాలను త్వరితగతిన అందేలా చూడాలని కోరారు. ఎమ్మెల్యే కోలగట్లని కలిసిన వారిలో సంఘం ప్రతినిధులు ఎం భూషణం ప్రసాద్, పలువురు సంఘం ప్రతినిధులు ఉన్నారు.

## రైతు భరోసా కేంద్రాల ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేయాలి

### ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ కె.దయానంద్




**విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 29 :** జిల్లాలో రైతుల వద్ద నున్న మొక్కజొన్నను రైతుభరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసి వెంటనే చెల్లింపులు జరపాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ కె. దయానంద్ కోరారు. మంగళవారం నాడు పార్టీ సభ్యులతో కలిసి పలు రైతుభరోసా కేంద్రాలను పరిశీలించారు. రైతుభరోసా కేంద్రాల ద్వారా రైతులకు అందిస్తున్న సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దయానంద్ మాట్లాడుతూ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడంతో మొక్కజొన్న పండించిన రైతుల వద్ద పోగులు పడి ఉన్నాయని ప్రభుత్వం కొనక, దళారులకు తక్కువ ధరకు అమ్మలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే రైతుల వద్ద నున్న మొక్కజొన్నను లాభసాటి ధరకు కొనుగోలు చేయాలని కోరారు . వరి పండించే రైతుకు ఖరీఫ్ నాటికి విత్తనాలను అందించలేదని, వర్షాభావ పరిస్థితుల రీత్యా పంట నష్టపోయిన రైతుకు పరిహారం చెల్లించాలని, జిల్లాలో కరువు మండలాలను వెంటనే ప్రకటించాలని అయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో పార్టీ సహాయ కార్యదర్శి బూరాడ శ్రీనివాస్, సైలాడ రమణ, కిలాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయంలో కరోనా ఆసుపత్రుల జాబితా



**శ్రీకాకుళం, వార్తావళి, సెప్టెంబర్ 29 :** కరోనా ఆసుపత్రుల జాబితా ప్రతి గ్రామ సచివాలయంలో ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశించారు. ఆరోగ్య శ్రీ ఆసుపత్రుల జాబితా సైతం సచివాలయంలో ప్రదర్శించాలని స్పష్టం చేశారు. కరోనా పరీక్షలలో దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నామని ఆయన అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కరోనా పరీక్షలకు, ఆసుపత్రిలో చేరుటకు హెల్ప్ లైన్ నంబరుగా 104 ను బాగా ప్రాచుర్యం కల్పించాలని అన్నారు. కరోనా చికిత్స ఆసుపత్రుల్లో ఆహారం, పారిశుద్ధ్యం, వైద్య పరికరాలు, వైద్యులు, సిబ్బంది పనితీరుపై నివేదికలు తరచూ సమర్పించాలని పేర్కొన్నారు. ఇదే విధానం కోవిడ్ కేర్ కేంద్రాల్లో సైతం ఉండాలని ఆయన స్పష్టం చేసారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జె నివాస్, ఎస్పీ అమిత్ బర్దార్, జేసిలు డా.కె.శ్రీనివాసులు, సుమిత్ కుమార్, ఆర్.శ్రీరాములు నాయుడు, వ్యవసాయ శాఖ జెడి కె.శ్రీధర్, సిపిఓ ఎం.మోహన్ రావు, సమగ్ర శిక్షా అభియాన్ ఇఇ వెంకట కృష్ణయ్య, జెడ్పి డిప్యూటీ సిఇఓ ప్రభావతి, మార్కెటింగ్ ఎడి బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## కోవిడ్ ఆసుపత్రుల వివరాలను ప్రతి సచివాలయంలో ప్రదర్శించాలి



**విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 29 :** రాష్ట్రంలో కోవిడ్ విస్తరణ, మరణాలు తగ్గుముఖం పట్టడం సంతోషకరమని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి తెలిపారు. కోవిడ్ ను మరింత నియంత్రించ డానికి కోవిడ్ ఆసుపత్రుల వివరాలను ప్రతి సచివాలయంలో ప్రదర్శించాలని అలాగే ఆరోగ్యశ్రీ ఆసుపత్రుల వివరాలను కూడా అందరికీ తెలిసేలా ప్రదర్శించాలని తెలిపారు. మంగళవారం జిల్లా కలక్టర్లు, ఎస్పిలతో తాడేపల్లి కేంప్ కార్యాలయం నుండి కోవిడ్, ధాన్యం సేకరణ, ఉపాధి హామి, నాడు నేడు, సచివాలయాల పనితీరు, ఇళ్ల పట్టాలు, వరద సహాయ చర్యలుపై ముఖ్యమంత్రి సమీక్షించారు. కోవిడ్ ఆసుపత్రులలో అన్ని సౌకర్యాలు కల్పించాలని, 104 కాల్ సెంటర్ సమర్థవంతంగా పనిచేసేలా చూడాలని ఆదేశించారు. ప్రతి పంటకు కనీస గిట్టుబాటు ధరను నిర్ణయించి అక్టోబరు 1న విడుదల చేస్తామని ఆ ధరల వివరాలను ప్రతి రైతు భరోసా కేంద్రాలలో ప్రదర్శించాలని సూచించారు. రైతు పండించే ప్రతి పంట ఈ ధర కంటే ఎక్కువే ఉండాలని స్పష్టం చేసారు. రైతు భరోసా కేంద్రాల వద్ద కనీసం 30 ఎకరాల భూమిని గుర్తించాలని ఈ స్దలంలోనే రైతుల పంటలను విక్రయించేందుకు జనతా బజార్ లను మరల ప్రారంభించడం జరుగుతుందన్నారు. సచివాలయాల ద్వారా 543 రకాల సేవలను అందించడం జరుగుతుందని వాటి వివరాలను ప్రదర్శించాలని అన్నారు. ఈ సేవల ప్రమాణాలను సంయుక్త కలక్టర్లు (అభివృద్ధి) తనిఖీచేసి మెరుగుపడేలా చూడాలన్నారు. రికార్డుల నిర్వహణ, బయోమెట్రిక్ అటెండెన్స్ పరిశీలించాలన్నారు. అక్టోబరు 5 నుండి విద్యా కానుక పథకం ద్వారా పాఠశాల విద్యార్థులకు కిట్లను అందించడం జరుగుతుందన్నారు. అక్టోబరు 2వ తేదీన గిరిజనులకు పట్టాల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్కు జిల్లా కలక్టరు డా. ఎం. హరి జవహర్ లాల్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బి. రాజకుమారి, విజయనగరం నుండి సంయుక్త కలక్టర్లు డా. జి.సి. కిషోర్ కుమార్, జె. వెంకటరావు, డా.ఆర్. మహేష్ కుమార్, అసిస్టెంట్ కలక్టరు కె. సింహాచలం, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు లాటరీ ద్వారా ఎంపిక

**నెల్లిమర్ల, వార్తావళి, సెప్టెంబర్ 29 :** నెల్లిమర్ల లోని మహాత్మా జ్యోతిభా పూలే గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రవేశాలకు గాను ఎంపిక ప్రక్రియను రెండు రోజులపాటు లాటరీ ద్వారా చేపట్టనున్నట్లు ప్రిన్సిపాల్ డి. సత్యారావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 30 వ తారీఖున బాలురకు, అక్టోబర్ 01న బాలికల ప్రవేశాలకు ఎంపిక ప్రక్రియ విజయనగరం కలెక్టరేట్ ఆడిటోరియంలో జరుగుతుందని వివరించారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

# సంపాదకీయం



## సాగు రంగ సంస్కరణలు

దేశంలో మహమ్మారి స్వైరవిహారం ఇంకా కొనసాగుతుండగానే బిహార్ అసెంబ్లీ ఎన్నికల ముహూర్తం ఖరారైంది. అక్టోబర్ 28, నవంబర్ 3, 7 తేదీల్లో మూడు దఫాలుగా జరిగే ఈ ఎన్నికల ఫలితాలు అదే నెల 10న వెలువడతాయి. ఒకపక్క గత అయిదేళ్లుగా అక్కడి ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వ పనితీరుపై ఎవరూ అంత సంతృప్తిగా లేరు. కరోనా కారణంగా విధించిన లాక్‌డౌన్ వల్ల ఉపాధి కోల్పోయినవారు, వేర్వేరు రాష్ట్రాలకు వలసపోయి, ఎన్నో కష్టాలుపడి వెనక్కొచ్చిన లక్షలమంది తమను ప్రభుత్వం సరిగా ఆదుకోలేదని విమర్శిస్తున్నారు. ఇటీవల పార్లమెంటులో ఆమోదించిన సాగు రంగ సంస్కరణలపై రైతాంగంలో సంశయాలున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికలు వచ్చిపడినందుకు సాధారణంగా అయితే పాలక కూటమి ఆందోళన పడాలి. ఈ పరీక్ష నుంచి ఘన విజయం సాధించి గట్టెక్కడం ఎలా అన్న విచికిత్సలో వుండాలి. కానీ ఎన్నికల సర్వేలు తమకే అనుకూలంగా ఉండటం పాలక కూటమికి భరోసానిస్తోంది. 243మంది సభ్యులుండే అసెంబ్లీలో ఎన్‌డీఏ కూటమికి 141 నుంచి 161 స్థానాలు వస్తాయని సీ ఓటర్ సర్వే చెబుతోంది. ఆర్జేడీ కాంగ్రెస్‌ల ఆధ్వర్యంలోని విపక్ష కూటమి 64 నుంచి 84 లోపు సీట్లతో సరిపెట్టుకోవాల్సి వస్తుందని ఆ సర్వే అంచనా. ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ గత పదిహేనేళ్లుగా ముఖ్యమంత్రి పీఠంపై వున్నారు. ఆయనకు మొదటి రెండు దఫాల్లోనూ పాలనాదక్షుడిగా మంచి పేరే వచ్చింది. రాష్ట్రంలో నేరాలను అరికట్టి, అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తున్న నేతగా గుర్తింపు వచ్చింది. కానీ గత అయిదేళ్ల పాలన అందుకు విరుద్ధం. కరోనాను అరికట్టడానికి అవసరమైన చర్యలు తీసుకోవడంలో, వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైంది. ఉపాధి లేమి ఆ రాష్ట్రాన్ని మొదటినుంచి పీడిస్తోంది. కరోనా వచ్చి ఆ సమస్య తీవ్రతను మరింత పెంచింది. లాక్‌డౌన్‌లో రాజస్తాన్‌లోని కోటలో చిక్కుకున్న బిహార్ విద్యార్థుల్ని వెనక్కి తీసుకురావడానికి నితీష్ ఏ మాత్రం ఆసక్తి చూపలేదు. అందుకు కేంద్ర హోంశాఖ మార్గదర్శకాలు సాకుగా చూపారు.కానీ బీజేపీ నాయకత్వంలోని యూపీ ప్రభుత్వం వేరే రాష్ట్రాల్లోవున్న తమవారిని తీసుకొచ్చేందుకు వందల బస్సులు పంపింది. ఈ అంశాల విషయంలో జనం తీవ్ర అసంతృప్తితో వున్నారని సర్వే చెబుతోంది. అయినా వారు కూటమి వైపే మొగ్గు చూప్రడానికి రెండు ప్రధాన కారణాలున్నాయని సర్వే నిర్వా హకులు అంటున్నారు. రాష్ట్రంలో సమర్థవంతమైన ప్రతిపక్షం కొరవడటం, ప్రధాని నరేంద్ర మోదీపై జనంలో విశ్వాసం ఉండటం వల్లే ఎన్‌డీఏ విజయం సాధ్యమవుతోందని చెబుతున్నారు. సీఎం అభ్యర్థిగా నితీష్‌కుమార్ వైపు 30.3 శాతం మంది మొగ్గుచూపితే ఇతరులు ఆయన దరిదాపుల్లో కూడా లేరు. అలాగని గతంతో పోలిస్తే నితీష్‌కున్న ప్రజాదరణ తగ్గింది. అయితే నరేంద్రమోదీకి 48.8 శాతం ఆదరణ వుండటం ఎన్‌డీఏకు కలిసొచ్చే అంశం. ఇటు అధికార పక్షం, అటు విపక్షం కూడా ఇంతవరకూ సీట్ల సర్దుబాటు చేసుకోలేక సతమత మవుతున్నాయి. ఒకటి రెండు రోజుల్లోనే సీట్ల పంపకం పూర్తవుతుందని ఎన్‌డీఏ కూటమి అంటున్నా అదంత సులభం కాదు. ముఖ్యంగా 2015 నాటి ఎన్నికల్లో ఆర్జేడీ, కాంగ్రెస్‌లతో జట్టు కట్టిన జేడీ(యూ)... ఎల్‌జేపీ వంటి పార్టీలతో కలిసి పోటీచేసిన బీజేపీ మధ్య దాదాపు 51 సీట్ల పంచాయతీ తేలవలసి వుంది. 2017లో కూటమి భాగస్వామ్య పక్షాలతో విభేదించిన జేడీ(యూ), దాన్నుంచి బయటికొచ్చి ప్రత్యర్థి కూటమి ఎన్‌డీఏలో భాగస్వామిగా మారింది. ఆ ఎన్నికల్లో 28 చోట్ల జేడీ (యూ) నెగ్గితే, 23 చోట్ల బీజేపీ నెగ్గింది. ఆ స్థానాలు తమవంటే తమవని ఇద్దరూ పట్టుబడు తున్నారు. పోనీ ఓట్ల శాతం ఆధారంగా నిర్ణయిద్దామన్నా అదంత సులభం కాదు.రాజకీయంగా బాగా పట్టున్నా, గత ఎన్నికల్లో అవతలి పార్టీ కంటే కొద్దిగా ఓట్ల శాతం తగ్గినంత మాత్రాన సీటు ఎలా వదులుకోవాలన్న మీమాంస రెండు పార్టీల్లోనూ తలెత్తుతోంది.

కనుక కలిసి పోటీచేసిన 2010 అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ప్రాతిపదికగా పంపకాలు వుండాలనుకున్నా తాజాగా కూటమిలో చేరిన దళిత నేత జితన్ రాం మంజీ నేతృత్వంలోని హిందూస్తానీ ఆవామ్ మోర్చా(సెక్యులర్), కొత్తగా చేరబోతున్న ఉపేంద్ర కుష్వాహా నాయకత్వంలోని రాష్ట్రీయ లోక్ సమతా పార్టీలకు కూడా కొన్ని సీట్లు ఇవ్వాల్సివస్తుంది. ఇవన్నీ మరో రెండు రోజుల్లో తేలిపోతాయని ఎన్‌డీఏ కూటమి విశ్వాసం. సీట్ల బేరసారాల్లో ఇదివరకుతో పోలిస్తే నితీష్ కుమార్ బలహీనపడ్డారు. నిరుడు జరిగిన లోక్‌సభ ఎన్ని కల్లో అక్కడున్న 40 స్థానాల్లో జేడీ(యూ), బీజేపీలో చెరో 17 స్థానాలకూ పోటీ చేయగా, కూటమి లోని మరో పక్షం ఎల్‌జేపీకి ఆరు కేటాయించారు. బీజేపీ, ఎల్‌జేపీలు అన్ని స్థానాల్లోనూ నెగ్గగా, జేడీ(యూ) ఒక సీటు కోల్పోయింది. పైగా నెగ్గినచోట్ల గతంకన్నా దాని ఓట్లు తగ్గాయి. ఇంకా వెనక్కు వెళ్తే 2015లో జేడీ(యూ) 101 స్థానాల్లో పోటీచేసి 71 మాత్రమే గెల్చుకుంది. అంతక్రితం ఎన్నికల్లో అది 115 నెగ్గింది. తాజాగా సీట్ల పంపకాల్లో ఎల్‌జేపీ ఒత్తిడి తట్టుకోవడానికి నితీషే జితన్‌రాంను కూటమివైపు తీసుకొచ్చారు. ఇక ప్రధాన ప్రతిపక్షం ఆర్జేడీ పరిస్థితి కూడా అంతంతమాత్రమే. పార్టీ అధినేత, మాజీ సీఎం లాలూ ప్రసాద్ యాదవ్‌తో మొదటినుంచీ సన్నిహితంగా వున్న రఘువంశ్ ప్రసాద్ తన మరణానికి ముందు ఆర్జేడీకి గుడ్‌బై చెప్పారు. అలాగే జితన్ రాం, కుష్వాహాలు కూడా ఆ పార్టీతో చెలిమి వదులుకున్నారు. ఇదే అదనుగా కాంగ్రెస్ తనకు 70 స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేస్తోంది. అయితే అన్ని స్థానాల్లో పోటీచేసే సత్తా దానికుందా అన్నది ప్రశ్నార్థకమే. రాష్ట్ర జనాభాలో 17 శాతంగా వున్న ముస్లింల ఓటును ఆర్జేడీ-కాంగ్రెస్ కూటమి చేజిక్కించుకోగలదా అన్నది చూడాల్సివుంది. ఏదేమైనా కరోనా తీవ్రత తగ్గని వర్తమానంలో ఎన్నికల ప్రచారం, పోలింగ్ నిర్వహణ కత్తి మీద సాము. కరోనా కేసులు పెరిగితే అటు ప్రభుత్వ యంత్రాంగం, ఇటు ఎన్నికల సంఘం ఆ నింద భరించాల్సివస్తుంది.

# సెప్టెంబర్ 30 శ్యామ చరణ్ లాహిరి వర్థంతి

**1207 : పర్షియన్ కవి, ఇస్లామీయ న్యాయతత్వవాది, ధార్మికవేత్త మరియు సూఫీ జలాలుద్దీన్ ముహమ్మద్ రూమి జననం (మ.1273).**

**1828 : భారత యోగీశ్వరుడు మరియు మహావతార్ బాబాజీ కి శిష్యుడు లాహిరి మహాశయులు జననం (మ.1895).(చిత్రంలో)**

**1955 : అమెరికాకు చెందిన నటుడు జేమ్స్ డీన్ మరణం (జ.1931).**

**1961 : భారతదేశపు మాజీ క్రికెట్ క్రీడాకారుడు చంద్రకాంత్ పండిత్ జననం.**

**1964 : ఇటలీ నటి మరియు ఫ్యాషన్ మోడల్ మోనికా బెల్లూచి జననం.**

**1971 : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా పి.వి.నరసింహారావు పదవీస్వీకారం చేశాడు.**

**1980 : మాజీ టెన్నిస్ క్రీడాకారిణి మార్టినా హింగిస్ జననం.**

**1990 : కన్నడ సినిమాలో పాపులర్ నటుడు, దర్శకుడు. సుప్రసిద్ధ నవలా రచయిత శంకర్ నాగ్ మరణం (జ.1954).**


శ్యామ చరణ్ లాహిరి (1828 సెప్టెంబరు 30 - 1895 సెప్టెంబరు 26) "లాహిరి మహాశయుడు" గా ప్రసిద్ధుడు. అతను భారత యోగీశ్వరుడు, గురువు, మహావతార్ బాబాజీకి శిష్యుడు. అతను "యోగిరాజ్", "కాశీ బాబా"గా సుపరిచితుడు. అతను 1861 లో మహావతార్ బాబాజీ నుండి యోగంలో ఒక భాగమైన క్రియా యోగను నేర్చు కున్నాడు. ఈయన యుక్తేశ్వర్ గిరి అనే యోగికి గురువు. "మహాశయ" అనే సంస్కృత ఆధ్యాత్మిక పదానికి అర్థం "విశాల మనస్తత్వం". అతను భారతీయ యోగులలో విలక్షణమైనవాడు: అతను గృహస్థునిగా వివాహం చేసుకొని కుటుంబాన్ని పెంచడం, బ్రిటిష్ భారత ప్రభుత్వ మిలటరీ ఇంజనీరింగ్ విభాగానికి అకౌంటెంట్‌గా పనిచేయడం. చేసాడు. లాహిరి తన కుటుంబంతో కలిసి ఆలయంలో లేదా ఆశ్రమంలో కాకుండా వారణాసిలో నివసించాడు. అతను 19వ శతాబ్దపు హిందూ మతవాదులలో గణనీయమైన ఖ్యాతిని పొందాడు. 1946 లో శ్రీ యుక్తేశ్వర్ గిరి శిష్యుడైన పరమహంస యోగానంద రాసిన పుస్తకం "ఒక యోగి ఆత్మ కథ" ద్వారా అతను పశ్చిమ దేశాలలో గురించ బడ్డాడు. నానటికీ ఉనికి కోల్పోతున్న క్రియా యోగా సాధనను ప్రపంచానికి తిరిగి పరిచయం చేయడానికి లాహిరి మహాశయుని మహావతార్ బాబాజీ ఎన్నుకున్నారని యోగా నంద తన పుస్తకంలో రాశాడుబీ అందుకని, యోగానంద అతన్ని యోగావతార్ లేదా "యోగా అవతారం" గా భావిం చాడు. లాహిరి శిష్యులలో యోగానంద తల్లిదండ్రులతో పాటు యోగానంద సొంత గురువు కూడా ఉన్నారు. యోగా నందుల వారు ఒక సంవత్సరము వయస్సు వారై ఉండగ లాహిరి బాబా శిష్యులైన అతని తండ్రిగారు గురుదేవుల వద్దకు ఆశీర్వదము నిమిత్తం కుమారుడిని తీసుకొని వెళ్ళిరి.



అప్పుడు లాహిరీ బాబా ఆ బాలుని తన ఒళ్ళో కూర్చోబెట్టుకొని "ఈ బాలుడు అనేక ఆత్మలను భగవంతుని దగ్గరకు తీసుకుని వెళ్ళే గురువు అవుతారని" చెప్పిరి. శిశుదశలో యోగానంద యోగి అవుతారని, "ఆధ్యాత్మిక యంత్రంగా అనేక ఆత్మలను దేవుని దగ్గరకు తీసుకొని వెళతాడు" అని లాహిరి మహాశయుడు ప్రవచించాడు. హుగిరి బెంగాల్ రాజ్యంలోని నాయిడా జిల్లాకు చెందిన ఘుని గ్రామంలో ఒక బ్రాహ్మణ కుటుంబంలో 1828 సెప్టెంబరు 30న గౌర్ మోహన్ లాహిరి, ముక్తాక్షి దంపతులకు చిన్న కుమారునిగ జన్మించాడు. అతని బాల్యంలోనే తల్లి మరణించింది. ఆమె శివుని భక్తురాలని తప్ప ఆమె గురించి ఏ సమాచారం తెలియదు. మూడు, నాలుగు సంవత్సరాల వయస్సులో, అతను తరచూ ధ్యానంలో కూర్చుని కనిపించేవాడు. ఈ ధ్యానంలో అతని శరీరం మెడ వరకు ఇసుకలో ఖననం చేయబడి ఉండేది. లాహిరికి ఐదు సంవత్సరాల వయసులో, తన కుటుంబానికి పూర్వీకుల నుండి సంక్రమించిన ఇల్లు వరదలో కొట్టుకు పోయింది, కాబట్టి అతని కుటుంబం వారణాసికి వెళ్లింది, అక్కడ అతను తన జీవితంలో ఎక్కువ భాగం గడిపాడు. చిన్నతనంలో, అతను ఉర్దూ, హిందీ భాషలను అభ్యసించాడు. క్రమంగా ప్రభుత్వ సంస్కృత కళాశాలలో బెంగాలీ, సంస్కృతం, పెర్షియన్, ఫ్రెంచ్, ఇంగ్లీష్ భాషలతో పాటు వేదాధ్యయనం కూడా చేసాడు.

# అందరం జ్ఞాన స్వరూపులమే!

తల్లి అంగీకారం తీసుకొని బాలశంకరులు తన జన్మస్థలమైన కాలడిని విడిచి, గురు అన్వేషణలో నర్మదా నదీతీరం చేరతాడు. అక్కడ ఆ బాలజ్ఞానికి గౌడపాదుల శిష్యుడైన గోవింద భగవత్పాదులు ఉండే గుహ దర్శనమిస్తుంది. 'గోవింద భగవత్పాదులకు నమస్కారం' అని స్తోత్రం చెయ్యగా, గుహ లోపలి నుంచే గోవింద భగవత్పాదులు 'ఎవరు నువ్వు?' అని అడుగుతారు. శంకరులు దశశ్లోకి స్తోత్రం చేస్తూ ఇలా అంటారు. 'నేను భూమిని కాదు, నీటిని కాదు, అగ్నిని కాదు, గాలినికాదు, ఆకాశాన్నీ కాను, ఎలాంటి గుణాలు లేనివాడిని. ఇంద్రియాలు, వేరే చిత్తం లేనివాడిని. నిత్య శివతత్వాన్ని. విభజన లేని జ్ఞానసారాన్ని'అంటాడు. ఇంతటి అద్భుతమైన, అద్వైత బోధను వినిపించిన బాలశంకరులను, గోవింద భగవత్పాదులు జ్ఞానబోధతో అనుగ్రహించారు. ఒక బాలకుడు ఇలా తనని తాను 'సత్యస్వరూపుడనని' ఎందుకు పేర్కొన్నాడు? తాను 'విభజన లేని జ్ఞానసారాన్ని' అని ఎలా ప్రకటించగలిగాడు? అమ్మ కడుపులో పడక ముందు మనం పంచభూతాలలో లయమై ఉన్నాం. అమ్మ తినే ఆహారమే మనకు ఈ భౌతిక రూపాన్ని ఇచ్చింది. మన పూర్వరూపాలైన పంచభూతాలు సూర్యుని వల్ల ఉనికిలోకి వచ్చాయి. అనంత శక్తి వల్లే సూర్యుడు ఉనికిలోకి వచ్చాడు. సకల ఖగోళ వస్తువులన్నిటినీ కన్నది కూడా ఈ అనంతశక్తే. అదొక తత్త్వం. దాని ఉనికి జ్ఞానం. అది ఎక్కడా గతి తప్పడం లేదు. నక్షత్రాలు, గ్రహాల జననాలు, వాటి గమనాలు, మరణాలు.. అన్నీ చక్కగా, సవ్యంగా కోట్ల ఏండ్లుగా నిరంతరం సాగుతూనే ఉన్నాయి. వాటిమధ్య ఏ సంఘర్షణా లేదు. ఎవరో నియంత్రిస్తున్నట్టుగా అత్యద్భుత సమన్వయంతో, నిర్దిష్ట వేగంతో భ్రమణ, పరిభ్రమణల్ని కావిస్తున్నాయి. ఈ చక్ర భ్రమణం ఎప్పటినుండి ఎప్పటివరకు, ఎంతమేరకు సాగుతుందో ఎవరికీ తెలియదు. అనంతశక్తిగా నిండి ఉన్న ఈ జ్ఞానమే ఇంతటి తతంగాన్ని



ఇసుమంత తేడా లేకుండా కొనసాగిస్తుందన్నది సత్యం. ఈ జ్ఞానం ఎంత గొప్పదో మన శరీరమే చెబుతుంది. ఈ దేహం కోట్ల కణాల సంకలనం. ఎన్నో కార్యకలాపాల సమన్వయ, సహకారాలకు జీవావయవాలకు ఆధారం. వీటన్నిటినీ మించింది మనిషి మస్తిష్కం. ఇప్పటికీ మన మెదడు ఎన్ని టెరాబైట్‌ల జ్ఞాపకశక్తిని కలిగి ఉందో ఆధునిక విజ్ఞానశాస్త్ర అంచనాకు అందడం లేదు. అద్భుత మేధోశక్తితో కూడిన కోట్లాది జీవులను సృష్టించిన ఈ భూమిని మొదలుకొని, సూర్యున్ని, సౌర కుటుంబాన్ని, వీటన్నిటితోపాటు కోటానుకోట్ల ఖగోళ వస్తువులను అనంతంగా సృష్టిస్తున్న ఈ అనంతశక్తికి ఉన్న జ్ఞానం ఇంత అని ఎలా అంచనా వేయగలం?

ఈ జ్ఞానమయ ఆత్మ అణువణువునా నిండి ఉండటం వల్లే చరాచర సృష్టి అంతా ఏకీకృత జ్ఞానాంశయై ఒకే నిబద్ధతతో, నిష్ఠతో చరిస్తున్నది. ఎక్కడా గతి తప్పనిదై, ఎన్నడూ మితిమీరనిదై సృష్టి, స్థితి, లయలలో ఇమిడిపోయి ఈ విశ్వం మనుగడ సాగిస్తున్నది. ఈ జ్ఞానం అపారమై, అనంతమై, అణువణువునా ఆత్మయై విరాజిల్లుతున్నది. అందుకే 'బ్రహ్మవిత్ బ్రహ్మ భవతి' అన్నట్లుగా 'బ్రహ్మన్ని తెలుసుకున్నవాడు బ్రహ్మమే' అవుతున్నాడు. అలాగే, బ్రహ్మన్ని అర్థం చేసుకున్న ఆదిశంకరుడు బ్రహ్మం స్థానే నిలబడి అంతటి సత్యవాక్కులను ప్రకటించాడు. ఆ జగద్గురువు కూడా జీవులందరిలాగే ఈ జ్ఞానమయ ఆత్మనుంచే ఉద్భవించాడు. ఈ జ్ఞానమయ కోశంలోనే జీవుల జనన, గమన, మరణాలు అనంతంగా జరుగుతున్నాయి. జీవి పూర్వోత్తర స్థితులు కూడా ఇందులోనే లయమై ఉంటున్నాయి. అందుకే, శంకరులతో పాటు ప్రతి జీవీ జ్ఞాన స్వరూపమే. అది తెలుసుకోవడమే ఆత్మజ్ఞానం.

# అయోధ్యకు భరతుని రాక

(నిన్నటి తరువాయి)




తల వంచుకుని ఆలోచిస్తూ, తల్లి సౌధానికి చేరుకున్నాడు.తల వంచుకుని వస్తున్న భరతుణ్ణి చూసింది కైక. బంగారు పీఠం దిగింది. 'నాయనా' అంది ఆనం దంగా. ఆప్యాయంగా చేతులు జాచింది. తల్లి కౌగిట చేరలేదు భరతుడు. ముందుగా ఆమె పాదాలను ఆశ్రయించాడు. వాటికి నమస్కరించాడు. కుమారుని భక్తిప్రపత్తులకు ముగ్ధురాలైంది కైక. భుజాలు గుచ్చి పట్టుకుని లేవనెత్తిందతన్ని. శిరస్సున ముద్దుపెట్టింది. కౌగిలించుకుంది. "నాన్నా! చాలా దూరం ప్రయాణించి వచ్చావు. బాగా అలసిపోయి ఉంటావు" అంది. సమాధానంగా సన్నగా నవ్వాడు భరతుడు. 'తాతగారూ, మామయ్యా అందరూ క్షేమమే కదా?" అడిగింది. క్షేమమన్నట్టుగా తలూపాడు భరతుడు. "గిరివ్రజపురం ఎలా ఉందయ్యా? అక్కడ ఇన్నాళ్ళూ ఎలా గడిపావు?" అడిగింది.బాగానే గడిపానన్నాడు భరతుడు. ఏడురోజుల పాటు ప్రయాణించి వచ్చానన్నాడు. బాగా అల సటగా ఉందన్నాడు. తాతగారూ, మామయ్యా చాలా కానుకలు ఇచ్చారనీ, వాటన్నిటినీ వెనుక పరివారం తీసుకు వస్తున్నదనీ చెప్పాడు. వేగులు వేగంగా అయోధ్యకు చేరుకోమన్నారు. తమ్మునిసహా వచ్చానన్నాడు. అంతా 'కట్టె కొట్టె తెచ్చే' అన్నట్టుగా మాట్లాడాడు. మందిరంలోని తండ్రి తల్పంకేసి చూశాడు. అక్కడ కూడా తండ్రి కనిపించలేదతనికి. అనుమానంగా అడిగాడిలా. "నాన్నగారు ఎక్కడ ఉన్నారమ్మా? అక్కడ ఆయన మందిరంలోనూ లేరు, ఇక్కడ నీ దగ్గర కూడా లేరంటే... ఎక్కడ ఉన్నట్టు?"సమాధానంగా ఇబ్బందిగా చూసింది కైక."నాన్న పెద్దమ్మ మందిరంలో ఉన్నారా? వెళ్ళి పలకరించి వస్తానమ్మా" అని అటుగా నడవబోయాడు. అతన్ని వారిస్తున్నట్టుగా 'నాయనా' అంది కైక. ఆగాడు భరతుడు. కొడుకు రాజు, తను రాజమాత. రాజ్యం తమది. ఆ శుభవార్త ముందు చెప్పనా? లేదంటే... మహారాజు మరణం గురించి ముందు చెప్పనా? ఏది ముందుగా చెప్పడం బాగుంటుందంటూ ఆలోచించ సాగింది కైక."ఏంటమ్మా?" అడిగాడు భరతుడు. "ఏం లేదయ్యా! ఎలా చెప్పాలో తెలియడం లేదు...""ఏంటమ్మా?" ఆందోళన చెందాడు భరతుడు."నీ తండ్రి, దశరథ మహారాజు పుణ్యలోకాలకి చేరుకున్నాడయ్యా, మరణించాడు" అన్నది కైక."అమ్మా" హతాశుడయ్యాడు భరతుడు. "మహారాజు మరణించాడా?" నమ్మలేనట్టుగా అడిగాడు."అవున్నాయనా! మహారాజు మనకిక లేడు" అన్నది కైక. ఆ మాటకి 'నాన్నా' అని పెనుకేక పెట్టి కుప్పకూలిపోయాడు భరతుడు. నేలకేసి తలబాదుకుని రోదించసాగాడు."ఊరుకో నాయనా! ఊరుకో! తేరుకో" అంది కైక. తెప్పరిల్లాడు భరతుడు. తల్పం కేసి చూశాడు. పరిగెత్తాడక్కడకి. తల్పాన్ని చేత్తో రాస్తూ మరింతగా పలవరించాడు. కన్నీటిధారగా కరిగిపోయాడు. "ఊరుకోరా నాన్నా! ఊరుకో" అంది కైక. అటుగా ఉన్న భరతుణ్ణి ఇటుగా తనకి అభి ముఖంగా తిప్పుకున్నదామె."వేదాలూ, శాస్త్రాలూ అధ్యయనం చేసినవాడివి. మేధావివి. నీకు నేను చెప్పాలా? ఎవరైనా ఈ భూమ్మీద ఎంత కాలం ఉంటారు చెప్పు? పైవాడి పిలుపు రాగానే వెళ్ళక తప్పదు. నీ తండ్రికి పిలుపొచ్చింది, వెళ్ళిపోయాడు. అందుకు ఇంతగా దుఃఖించాలా? చిన్నపిల్లాడిలా ఏడుస్తున్నావు, బాగా లేదు, కళ్ళు తుడుచుకో." అంది కైక."ఏదైనా యజ్ఞం తలపెట్టారేమో! లేదంటే అన్న రామయ్యకి యౌవరాజ్య పట్టాభిషేకం చేస్తున్నారేమో, తొందరగా రమ్మంటున్నారనుకున్నాను, అంతేగాని, ఇలా అని నేను ఊహించలేదమ్మా, ఊహించ లేదు." అన్నాడు భరతుడు. అతడు అంతగా తల్లడిల్లిపోవడాన్ని తట్టుకోలేకపోతోంది కైక."ఏమైందమ్మా? నాన్నగారికి ఏమైంది? నాన్నగారెలా మరణించారు?" అడిగాడు భరతుడు.చెప్పనా? వద్దా అన్న సంశయంలో కళ్ళు మూసు కుంది కైక."దగ్గరకు వెళ్తే చాలు, నాన్నా, భరతా, బాగున్నావయ్యా అంటూ చేతుల్లోకి తీసుకుని, నా నుదుట ముద్దుపెట్టే తండ్రి, ఇక లేడంటే ఏంటో గుబులుగా ఉందమ్మా! ఎంతైనా రామలక్ష్మణులు అదృష్టవంతులు. ఆ మహాత్ముని అంత్యక్రియలు చేసి, ధన్యు లయ్యారు." అన్నాడు భరతుడు. అవునని కాని, కాదని కాని ఏమీ మాట్లాడలేదు కైక. భరతుణ్ణి అభావంగా చూసిందామె.

(మిగతా రేపటి సంచికలో)

# మీ గుండె చప్పుడు వింటున్నారా?

"ఏమోయ్.. వింటున్నావా...? నువ్వు ఇలాగే సిగరెట్లు కాలుస్తూ ఉంటే.. ఎప్పుడో ఒకసారి నేను మూలకు పడటం ఖాయం. శరీరాన్ని కదిలించకుండా అట్లా కూర్చునే ఉన్నావనుకో.. ఏదో ఒకరోజు నా కదలిక కూడా ఆగిపోవడం తథ్యం. మొన్నటి వరకు నీకు చెక్ చేసిన డాక్టర్ ఒకవైపు, నీ భార్య మరోవైపు చెప్తున్నా వినకపోతివి. ఇప్పుడు నాకు రక్తం అందడం లేదు.. ఊపిరాడటం లేదు... నేను ఎంత ప్రయత్నించినా ఈ స్పందనల వేగాన్ని ఆపలేకపోతున్నా.. వెంటనే డాక్టర్ దగ్గరికి బయలుదేరు".గుప్పెడంత గుండె.. మనకోసం అహోరాత్రాలు ఆగకుండా పనిచేసే హృదయం.. మనతో మాట్లాడితే ఇలాగే ఉంటుందేమో! తనకు జబ్బు చేసిందని మన గుండె మనకు ముందుగానే సంకేతాలను పంపుతూ ఉంటుంది. అవేంటో సరిగ్గా అర్థం చేసుకుని, సకాలంలో స్పందిస్తే గుండెను కాపాడుకోవచ్చు. ప్రాణాపాయాన్ని తప్పించుకోవచ్చు. గుండెపోటు వచ్చిన గంటలోగా వైద్య సహాయం అందితే ప్రాణాల మీదకు రాకుండా ఉంటుందని చెప్తారు డాక్టర్లు. గుండెపోటు విషయంలోనే కాదు.. ఏ రకమైన గుండె సమస్య అయినా ఎంత తొందరగా చికిత్స తీసుకోగలిగితే గుండెకు అయ్యే డ్యామేజీ అంత తక్కువగా ఉంటుంది. ఇలా తొందరగా చికిత్స అందాలంటే గుండెకు జబ్బు చేసిందనే విషయాన్ని సరైన సమయంలో గుర్తించగలగాలి. అలా తెలుసుకోవాలంటే మన గుండె చప్పుడును గమనిస్తూ ఉండాలి. లక్షణాల రూపంలో అది మనతో చెప్పే మాటల్ని వినగలగాలి. గుండె కష్టంలో ఉన్నప్పుడు అది ముఖ్యంగా మూడు సమస్యలుగా బయటపడుతుంది. అప్పటివరకూ రెండంతస్తులూ చకచకా ఎక్కేసినవాళ్లు ఒక్క అంతస్తు మెట్లు ఎక్కేసరికే ఆయాసపడుతున్నారంటే.. గుండె తనకు వైద్యం అందించమని అడుగుతున్నట్టే. ఓ పది అంతస్తులు ఒకేసారి ఎక్కితే ఎవరికైనా ఆయాసం వస్తుంది. కానీ ఇంతకుముందు ఎక్కగలిగిన మెట్లు ఎక్కినా, గతంలో సునాయాసంగా నడవగలిగిన దూరం నడుస్తున్నా ఇప్పుడు ఆయాసం వస్తున్నదంటే మాత్రం ఆలోచించాల్సిందే. ఎందుకంటే అప్పటివరకూ ఆ రెండంతస్తుల మేర ఎక్కగలిగేందుకు మాత్రమే మన కండరాలు, గుండెతో పాటు అన్ని అవయవాలు తమను తాము సర్దుబాటు చేసుకుని ఉంటాయి. కానీ ఆయాసం వస్తున్నదంటే వీటిలో ఏ భాగం పనితీరైనా డిస్టర్బ్ అయిందని అర్థం. సాధారణంగా ఆయాసం ఉందంటే గుండెజబ్బే ఉందని అనుకోవచ్చు. కానీ ఊపిరితిత్తుల్లో సమస్య ఉన్నా, రక్తం తక్కువై రక్తహీనత ఉన్నా, కండరాల బలహీనత ఉన్నా ఆయాసం వస్తుంది. గుండె కండరం బలహీనపడినప్పుడు (కార్డియోమ యోపతి) అది రక్తాన్ని ఎప్పటిలా పంపు చేయలేకపోవడం వల్ల ఆయాసం వస్తుంది. ఇందుకు కారణాలు అనేకం. గుండె కవాటాల్లో అడ్డంకులు ఉండటం లేదా అవి లీక్ కావడం గానీ జరగవచ్చు. బ్లాక్ ఉంటే రక్తం సరిగా బయటికి వెళ్లదు. లీక్ అయితే రక్తం రివర్స్‌లో వెనక్కి వెళ్తుంది. ఈ కారణాల వల్ల ఆయాసం వస్తుంది. కరొనరీ ఆర్టరీ వ్యాధుల్లో గుండెకు రక్తాన్ని సరఫరా చేసే రక్తనాళాల్లో అడ్డంకులు ఏర్పడుతాయి. దాంతో గుండెకు రక్తం అందక




ఆయాసంగా ఉంటుంది. పుట్టుకతో గుండెలో రంధ్రాలు ఉన్నవాళ్లలో (కంజెనిటల్ హార్ట్ డిసీజెస్) ఏ వయసులో అయినా అది సమస్యగా మారవచ్చు. ఇది కూడా ఆయాసంగానే వ్యక్తమవుతుంది. కొన్ని రంధ్రాలు పుట్టిన ఏడాది, అయిదేండ్ల వయసులోనే కనిపించవచ్చు. మరికొందరిలో 40 ఏండ్లు దాటిన తరువాత కూడా ఆయాసం వచ్చి రంధ్రం ఉన్నదని తేలవచ్చు. లేదా కొందరిలో అసలు అవి బయటపడవు. జీవితాంతం వాళ్లలో ఏ సమస్యా లేకపోవచ్చు. గుండెనొప్పి అంటే.. గుండెలో నొప్పితో ఛాతీ పట్టుకుని కుప్పకూలిపోవడమే అనుకుంటాం. హృద్రోగాల లక్షణాలలో ఛాతీనొప్పి అంత సాధారణమైనది. సాధారణంగా గుండె రక్తనాళాల్లో అడ్డంకులు ఏర్పడినప్పుడు (కరొనరీ ఆర్టరీ డిసీజ్) దానికి తగినంత రక్తం అందదు. దాంతో ఛాతీలో నొప్పి మొదలవుతుంది. సాధారణంగా ఒక దగ్గర కూర్చోకుండా ఏదైనా పనిచేస్తున్నప్పుడు, నడుస్తున్నప్పుడు ఛాతీ నొప్పి ఎక్కువ అవుతుంటుంది. గుండెపోటు అయితే విశ్రాంతిగా ఉన్నప్పుడు కూడా ఛాతీలో నొప్పి వస్తుంది. ఇలాంటప్పుడు చెమట అధికంగా పట్టడం కూడా చూస్తుంటాం. కరొనరీ ఆర్టరీ వ్యాధి మాత్రమే కాదు హృదయ స్పందనల్లో తేడాలు ఉన్నప్పుడు కూడా గుండె నొప్పి లేదా ఛాతీ నొప్పి రావచ్చు. కొన్నిసార్లు ఛాతీ నొప్పితో పాటు ఆయాసం కూడా ఎక్కువ కావడం గమనిస్తుంటాం. కొన్ని రకాల గుండెపోట్లలో పొట్ట పైభాగంలో నొప్పి వస్తుంది. ఇలాంటప్పుడు అది గ్యాస్ వల్ల కావచ్చని పొరబడే ప్రమాదం ఉంది. దీనివల్ల గ్యాస్ టాబ్లెట్లు వాడటం, గ్యాస్ట్రోఎంటరాలజిస్టును సంప్రదించడం, దవాఖానకు వెళ్లడం ఆలస్యం చేయడం లాంటి పొరపాట్లు జరుగుతుంటాయి. అంతకు ముందు ఎప్పుడూ లేకుండా అకస్మాత్తుగా పై పొట్టలో నొప్పి వస్తున్నదంటే జాగ్రత్తపడాలి. సాధారణంగా ఎప్పటికీ గ్యాస్ సమస్య ఉండేవాళ్లలో గుర్తించడం కష్టం అవుతుంది. అయితే ఎప్పుడూ లేని విధంగా గ్యాస్ట్రిక్ పెయిన్ వస్తున్నదంటే అశ్రద్ధ చేయవద్దు. చాలా సందర్భాల్లో ఈ నొప్పితో పాటుగా చెమట అధికంగా రావడం, ఆయాసం, గుండె వేగం తగ్గి కండ్లు తిరుగుతున్నట్టుగా అనిపిస్తున్నదంటే వెంటనే అప్రమత్తం కావాలి. భయంతో గుండె వేగం పెరిగింది.. దడ మొదలైంది... అనడం వింటుంటాం. అంటే హృదయ స్పందనల వేగం పెరుగుతుందన్నమాట. ఇలాంటప్పుడు కనిపించే లక్షణమే గుండెదడ. గుండె నిమిషానికి 70 నుంచి 80 సార్లు కొట్టుకోవాలి. గుండెలోని విద్యుత్ ప్రవాహం వల్ల ఈ హృదయ స్పందన జరుగుతూ ఉంటుంది. కొందరికి ఈ విద్యుత్ ప్రవాహంలో తేడాలు వస్తాయి.


గొంతులోనపలుకు గొప్ప గమకములు!
తూర్పు వెళ్ళురైలుతూగునెంతొ!
గొప్పగానుపలుకు గొప్ప
సంగీతము!
పలుకుబాలు యేగె పరమ
పదము!



– మల్లాది సోమేశ్వర శర్మ,
9603995769





లౌకిక చింతలూ, తాపత్రయమూ నీ మనస్సును కలవరపెట్టనివ్వకు. విధ్యుక్త కర్మలు సకాలంలో నిర్వర్తిస్తూ నీ మనస్సును మాత్రం సదా భగవంతుని యందు నిమగ్నం చేయి.



వంట పాత్రను రోజూ తోమాలి, లేకుంటే చిలుము పట్టి పాడై పనికిరాకుండా పోతుంది. అలాగే మనసును ప్రతిరోజూ సాధన(జప,ధ్యాన మొదలగునవి) ద్వారా శుభ్రపరుస్తూ ఉండాలి. లేకుంటే మనసు అపవిత్రత పెరుగుతూ పోతుంది.

# ఉత్కంఠగా అల్లరి నరేష్ 'నాంది'




'ఒక మనిషి పుట్టడానికి కూడా తొమ్మిది నెలలే టైమ్ పడుతుంది. మరి నాకు న్యాయం చెప్పడానికేంటి సర్.. ఇన్ని సంవత్సరాలు పడుతోంది' అంటూ ప్రశ్నిస్తున్నారు కథానాయకుడు అల్లరి నరేష్. ఆయన కీలకపాత్రలో నటిస్తున్న చిత్రం 'నాంది'. విజయ్ కనకమేడల దర్శకుడు. మంగళవారం నరేష్ పుట్టిన రోజు సందర్భంగా 'నాంది' టీజర్ విడుదలైంది. యువ కథానాయకుడు విజయ్ దేవరకొండ టీజర్‌ను అభిమానులతో పంచుకున్నారు. "ఈ ప్రపంచాన్ని టీజర్ రూపంలో పంచుకోవడం చాలా సంతోషంగా ఉంది. 'నాంది' చిత్ర బృందానికి నా తరపున హృదయపూర్వక అభినందనలు. నరేష్ అన్న ఇందులో మీరు అద్భుతంగా ఉన్నారు" అని టీజర్‌ను పంచుకున్న సందర్భంగా విజయ్‌దేవర కొండ పేర్కొన్నారు.

ఇక సినిమాలో వరలక్ష్మి శరత్‌కుమార్ లాయర్ ఆద్య పాత్రలో నటిస్తుండగా, రాధా ప్రకాశ్‌గా ప్రియదర్శి, కిషోర్ అనే పోలీస్ పాత్రలో హరీశ్ ఉత్తమన్, సంతోష్‌గా నటుడు ప్రవీణ్ కనిపించనున్నారు. లాక్‌డౌన్ కంటే ముందే ఎనభై శాతం చిత్రీకరణను పూర్తి చేసుకుంది. శ్రీచరణ్ పాకాల ఈ సినిమాకు సంగీతం సమకూర్చారు.

## ఆది సాయికుమార్ 'శశి' చిత్రం డబ్బింగ్ పనులు ప్రారంభం



ఆది సాయికుమార్ హీరోగా నటిస్తోన్న 'శశి' సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు మొదలయ్యాయి. శ్రీనివాస్ నాయుడు నడికట్ల డైరెక్ట్ చేస్తోన్న ఈ చిత్రాన్ని శ్రీ హనుమాన్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఆర్.పి. వర్మ, రామాంజనేయులు, చింతలపూడి శ్రీనివాస్ నిర్మిస్తున్నారు. హీరో ఆది సాయికుమార్ డబ్బింగ్ చెప్పడం ద్వారా సోమవారం 'శశి' చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనులు ప్రారంభమయ్యాయని బ్యానర్ అధికారిక ట్విట్టర్ అకౌంట్ ద్వారా తెలిపారు. ఆది డబ్బింగ్ చెబుతున్న ఫొటోను షేర్ చేశారు. లాక్‌డౌన్ ముగిసి, సినిమాల షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చిన దానికి అనుగుణంగా అన్ని జాగ్రత్తలూ తీసుకుంటూ డబ్బింగ్ పనులు స్టార్ట్ చేశారు. ఇప్పటివరకూ కనిపించని సరికొత్త రూపంలో ఆది ఈ సినిమాలో కనిపించనున్నారు. ఆయన జోడీగా సురభి నటిస్తోన్న ఈ చిత్రంలో మరో నాయిక పాత్రను రాశీ సింగ్ పోషిస్తున్నారు. ఒక పాట మినహా సినిమా షూటింగ్ అంతా పూర్తయింది. ఆ పాటను కూడా మూడు రోజుల్లో పూర్తి చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న 'శశి' సినిమాకు అరుణ్ చిలువేరు సంగీతం అందిస్తుండగా, అమర్‌నాథ్ బొమ్మిరెడ్డి సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. ఆది సాయికుమార్, సురభి, రాశీ సింగ్, వెన్నెల కిశోర్, తులసి, జయప్రకాష్, రాజీవ్ కనకాల, అజయ్, వైవా హర్ష, సుదర్శన్, స్వప్నిక, శిరీష, శరణ్య, హర్ష, మహేష్, కృష్ణతేజ, భద్రం, వేణుగోపాలరావు తదితరులు నటిస్తున్న

# ముద్దులు, కౌగిలింతలా.. అమ్మో..



తెలుగు రాష్ట్రాల్లో సినిమా షూటింగులకి అనుమతులు వచ్చిన సంగతి తెలిసిందే. గత ముడు నెలలుగా సినిమా షూటింగులు లేక ఇబ్బంది పడిన వారందరికీ ఈ వార్త ఎంతో ఊరటని కలిగించింది. అనుమతులు రావడంతోనే అప్పటి వరకూ ఆగిపోయిన సీరియల్స్, సినిమా, టెలివిజన్ కి సంబంధించిన షూటింగులు స్టార్ట్ అయ్యాయి. ప్రభుత్వం సూచించిన నిబంధనల ప్రకారం భౌతిక దూరం పాటిస్తూ చిత్రీకరణ జరుపుకుంటున్నాయి. అయితే కరోనా సమయంలో సినిమా షూటింగులకి పెద్ద ఇబ్బంది ఏర్పడింది. ముఖ్యంగా నటీనటులు ఒకానొక విషయంలో ఆందోళనకి గురవుతున్నారు. షూటింగ్ అన్నాక మరీ అంటీముట్టనట్టు ఉన్నా కూడా కుదరదు. స్క్రిప్ట్ ప్రకారం కొన్ని చేయాల్సి ఉంటుంది. అయితే ఇప్పుడు అదే అందరికీ భయంగా మారింది. కరోనా రోజు రోజుకీ పెరిగిపోతున్న నేపథ్యంలో ఎప్పుడు ఏమవుతుందో తెలియట్లేదు. అందుకే షూటింగులు చేస్తున్నా కూడా ఆందోళన మాత్రం తగ్గట్లేదట. ఈ నేపథ్యంలో రెజీనా కెసాండ్రా తన భయాన్ని బయటపెట్టింది. కరోనా టైమ్ లో ముద్దు సీన్లు, కౌగిలింతల సీన్లు చేయాలంటే భయంగా ఉందని, అలాంటి సీన్లు చేయడం ఇప్పట్లో కష్టమని చెబుతోంది. సాధారణంగా ఇలాంటి సీన్లు సినిమాల్లో సర్వసాధారణమే అయినా కరోనా కారణంగా ప్రాణాలని హాని కలుగుతుందేమోనన్న భయమే ఎక్కువగా ఉందని చెబుతోంది. ఏదేమైనా కరోనా వైరస్ తర్వాత సినిమా కథల్లోనూ మార్పులు చేసుకోవాల్సిందేనేమో..!

# తమన్నాకి గట్టిగానే ఇస్తున్నారుగా..!



ప్రస్తుతం ఓటీటీ హవా జోరుగా ఉంది. థియేటర్స్ లాక్‌డౌన్ నడుస్తుంది కాబట్టి.. అందరూ ఓటీటీల మీదే పడ్డారు. అందుకే ఇప్పుడు అందరూ ఓటీటీలను లైం టైం లోకి తేవడానికి నానా కష్టాలు పడుతున్నారు. ఓటీటీల హవా పెరుగుతుంది అనుకున్న అల్లు అరవింద్ కరోనా కన్నా ముందే ఆహా అంటూ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌ని మొదలుపెట్టాడు. అయితే అమెజాన్, నెట్ ఫ్లిక్స్, హాట్ స్టార్ లాంటి వాటి ముందు ఆహా ఓటిటి ప్లాట్ ఫామ్... ఓహో అన్నట్టుగా మిగిలిపోవడంతో.. ప్రస్తుతం ఓటీటీస్ కి ఉన్న క్రేజ్‌తో అల్లు అరవింద్ ఆహా మీద క్రేజ్ తెచ్చే ప్లాన్స్ సిద్ధం చేస్తున్నాడు. దాదాపుగా 80 కోట్లు పెట్టిన అరవింద్ అండ్ బ్యాచ్ ఇంకా పెట్టుబడిని ఆహాకి ఎక్కిస్తూనే ఉన్నారు. అయినా లాభాలు మాత్రం ఇప్పుడప్పుడే వచ్చేలా కనిపించకపోవడంతో.. ఆహాని భారీగా ప్రమోట్ చెయ్యాలని డిసైడ్ అయ్యారు. ఇప్పటికే ఆహాకి విజయ్ దేవరకొండని బ్రాండ్ అంబాసిడర్‌గా చేసిన అరవింద్.. ఇప్పుడు ఆహా ప్రమోషన్స్‌కి తమన్నాని దించుతున్నాడు. తమన్నా హోస్ట్‌గా ఆహా నుండి ఓ షో రాబోతుంది. అందులో తమన్నా హోస్ట్‌గా సెలబ్రిటీస్‌ని ప్రశ్నలడుగుతూ ఆహాని ప్రమోట్ చేస్తూ ఆ షోని ఆడిస్తుంది. అయితే తమన్నా లాంటి క్రేజీ హీరోయిన్‌ని తీసుకుని ఆహాని ఆహా అన్న రేంజ్ లో ప్రమోట్ చేయించే ప్లాన్స్ లో భాగంగా తమన్నా కి భారీగానే ముట్ట జెబుతున్నారట. హీరోయిన్స్ ఆఫర్స్ తగ్గినా.. ఐటెం సాంగ్స్ తోనో మారేదన్నా అవకాశాలతోనో రెచ్చిపోతున్న తమన్నాకి ఆహా కి హోస్ట్ చేసినందుకుగాను... ఒక్కో ఎపిసోడ్ కి 8 నుండి 10 లక్షల పారితోషకం ఇవ్వబోతున్నారని టాక్. వారానికి ఓ ఎపిసోడ్ చొప్పున.. తమన్నాతో ఇలాంటి ఎపిసోడ్స్ నెలకి ఐదారు చేయించాలని చూస్తున్నారట. మరి ఆ లెక్కన నెలకు ఐదు వేసుకున్న తమన్నాకి 50 లక్షలు ముడతాయన్నమాట,. ఇక తమన్నా షో ని కేవలం ఆహా ప్లాట్‌ఫామ్ మీద నుండే కాకుండా ఓ టీవీ ఛానల్ లోను ప్రసారం చేస్తారని తెలుస్తుంది.

# వాళ్లకంటే బాగా నటించాలనుకుంటా!



"చిత్ర పరిశ్రమలోనే కాదు.. ఏ రంగంలోనైనా సరే చక్కటి ఆరోగ్య కరమైన పోటీ వాతావరణం ఉన్నప్పుడే మనల్ని మనం సరికొత్తగా నిరూపించుకోగలుగుతాం" అంటోంది నభా నటేష్. 'నన్ను దోచుకుందువటే' చిత్రంతో సినీప్రియుల మదిని గెలుచుకున్న నభా.. 'ఇస్మార్ట్ శంకర్'తో మంచి విజయం అందుకుంది. ఆ తర్వాత రవితేజతో 'డిస్కోరాజా'లో ఆడిపాడింది. సినీ పరిశ్రమలో నాయికల మధ్య పోటీ వాతావరణం ఎలా ఉంటుంది? దాని వల్ల ఒత్తిడికి గురవుతుంటారా? అంటే... పోటీ వాతావరణాన్ని తానెప్పుడూ ఇష్టపడతానని చెప్పింది. "పోటీ ఉన్నప్పుడే కదా.. మనల్ని మనం మరింత మెరుగ్గా తీర్చిదిద్దుకోవడానికి అవకాశం దొరికేది. పరిశ్రమలో నాయికల మధ్యనే అని కాదు ప్రతి నటీనటులకీ మధ్య పోటీ ఉండటం సహజమే. ఒకరకంగా ఈ వాతావరణం వల్ల మనం అవతల వారి నుంచి మరిన్ని కొత్త విషయాలు నేర్చుకునే అవకాశం దొరుకుతుంది. నా తొలి చిత్రం నుంచి ఇప్పటి వరకు నేను వేరే హీరోయిన్స్ సినిమాలు చూసి నేర్చుకున్న విషయాలు చాలా ఉన్నాయి. తెరపై వాళ్ల నటనను చూస్తున్నప్పుడు నేను వాళ్లకంటే బాగా నటించాలి అని అనుకుంటా" అని చెప్పింది నభా. ప్రస్తుతం ఈ భామ 'సోలో బ్రతుకే సో బెటర్' చిత్రంలో నటిస్తోంది.

# పూజా కాదు.. రష్మిక సార్ రష్మిక అంతే..!




ప్రస్తుతం టాలీవుడ్‌లో పూజా హెగ్డే – రష్మికలు నువ్వా నేనా అన్న రేంజ్ లో దూసుకుపోతున్నారు. ఎవరైనా హీరో సినిమా మొదలెడితే పూజా హెగ్డే నా, రష్మికానా అని ఆలోచించే స్థితిలో ఈ ఇద్దరు భామలు ఉన్నారు. ఈ ఏడాది సంక్రాంతికి మహేష్‌తో రష్మిక – అల్లు అర్జున్‌తో పూజా హెగ్డే జత కట్టారు. అలాగే పూజా హెగ్డే ప్రభాస్‌తో రాధేశ్యామ్ అంటూ పాన్ ఇండియా మూవీలో నటిస్తుంటే.. రష్మిక అల్లు అర్జున్‌తో పుష్ప సినిమాతో పాన్ ఇండియా మూవీ చేయబోతుంది. అయితే రష్మిక ప్రస్తుతం ఫుల్ డిమాండ్ ఉన్న హీరోయిన్. అలాగే పూజా హెగ్డే కూడా అంతే. ప్రస్తుతం వీళ్ళ చేతుల్లో రెండు మూడు సినిమాలున్నాయి. అయితే పూజా హెగ్డే మాత్రం యంగ్ హీరోలైనా, స్టార్ హీరోలైనా తన పాత్రకి ప్రాధాన్యత ఉంటే ఒప్పేసుకుంటుంది. కానీ రష్మిక అలా కాదు.. తనకి స్టార్ హీరోల ఛాన్స్ అయితేనే తన దగ్గరకి తెమ్మని తన మేనేజర్‌కి చెబుతుందట. ప్రస్తుతం లెవల్ మారింది. అందుకే ఇద్దరు హీరోయిన్స్ ఆఫర్ అయినా.. చిన్న హీరోల ఆఫర్ అయినా తన దగ్గర వరకు తేవొద్దని, కేవలం స్టార్ ఛాన్స్ ఉంటేనే రమ్మని చెబుతున్నదట. ఇంతకు ముందు నాని 'శ్యామ్ సింగరాయ్' సినిమాలో రష్మికకి సెకండ్ హీరోయిన్ పాత్ర వస్తే రిజెక్ట్ చేసింది అని న్యూస్ విషయంలోనే రష్మిక ఇలా మార్గదర్శకాలు పాస్ చేసిందట. ఇలాంటి వార్తల వలన తన ఇమేజ్ డ్యామేజ్ అవుతుంది.. అందుకే అలాంటి ఆఫర్ విషయంలో తనదాకా తేవొద్దని తన మేనేజర్‌కి స్ట్రిట్‌గా ఆర్డర్స్ పాస్ చేసిందట.

## అలీ హీరోగా నటిస్తోన్న 53వ చిత్రమిదే..!




అలీ, నియా హీరో హీరోయిన్లుగా రవికుమార్ సమర్పణలో మూకాంబికా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వి.బాల నాగేశ్వర రావు దర్శకత్వంలో వి.నాగేశ్వరరావు, సూర్యవంతరం, ఎం.ఎన్.యు.సుధాకర్ నిర్మిస్తోన్న చిత్రం 'మా గంగానది'. 'అంత పవిత్రమైనది స్త్రీ' అనేది ఉపశీర్షిక. ఈ చిత్రంలో అలీ కుమార్తె బేబీ జువేరియా నటించడం విశేషం. ఈ సినిమా ట్రైలర్‌ను హీరో అలీ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో చిత్ర హీరో అలీ, డైరెక్టర్ వి.బాల నాగేశ్వరరావు, నిర్మాతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరో అలీ మాట్లాడుతూ.. "మా గంగానది చిత్ర ట్రైలర్‌ను విడుదల చేస్తున్నాం. సాధారణంగా మనం నటించిన సినిమా టీజర్, ట్రైలర్‌ను మరొకరిచేత విడుదల చేయిస్తుంటాం. కానీ కరోనా వల్ల అందరూ సామాజిక దూరం పాటించాల్సి వస్తుంది. అందుకని నా సినిమా ట్రైలర్‌ను నేనే గెస్ట్‌గా మారి విడుదల చేస్తున్నాను. సినిమాలో తొలిసారి సీరియస్ పాత్ర చేశాను. ఇందులో నా కుమార్తె పాత్రలో నా కూతురు జువేరియా నటించింది. జువేరియాలను స్క్రీన్‌పై చూడాలనేది వాళ్ల అమ్మ ఆశ.

## 'బంగారు బుల్లోడు' టీజర్ కూడా రెడీ!



జూన్ 30 అల్లరి నరేష్ పుట్టినరోజు సందర్భంగా ఆయన నటిస్తున్న 'నాంది' సినిమా నుంచి ఎఫ్ఐఆర్ పేరుతో ఫస్ట్ ఇంపాక్ట్ రివీల్ అంటూ ఒక చిన్న గ్లింప్స్‌ను విడుదల చేస్తున్నట్లుగా చిత్రయూనిట్ ప్రకటిం చింది. ఆ సినిమాకు సంబంధించి విడుదలైన అల్లరి నరేష్ పోస్టర్‌తో 'నాంది' చాలా వైవిధ్యంగా ఉండబోతుందనేది అర్థమైంది. ఇక అల్లరోడి పుట్టినరోజు కానుకగా ఆయన నటించిన మరో చిత్రం నుంచి కూడా టీజర్ విడుదల చేయబోతున్నట్లుగా ప్రకటించారు. నందమూరి బాలకృష్ణ నటించిన సూపర్ హిట్ చిత్రం 'బంగారు బుల్లోడు'. ఇప్పుడీ టైటిల్‌తో అల్లరి నరేష్ ఓ చిత్రం చేస్తున్న విషయం తెలిసిందే. ఏ టీవీ సమర్పణలో ఏ.కె.ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై పి.వి.గిరి దర్శకత్వంలో రామబ్రహ్మం సుంకర ఈ చిత్రాన్ని నిర్మించారు. అల్లరి నరేష్ నటిస్తోన్న 55వ చిత్రమిది. ఈ చిత్రం నుంచి జూన్ 30 అల్లరి నరేష్ బర్త్‌డే కానుకగా టీజర్‌ను విడుదల చేస్తున్నట్లుగా చిత్రయూనిట్ అధికారికంగా ప్రకటించింది. టీజర్‌ను జూన్ 30న సాయంత్రం 4గంటల 05 నిమిషాలకు విడుదల చేయనున్నారు. ఈ చిత్రంలో అల్లరి నరేష్ సరసన పూజా జవేరి హీరోయిన్‌గా నటించింది. ఈ చిత్రం త్వరలో ఓటీటీలో విడుదలకానుందనే వార్తలు ఈ మధ్య వినిపిస్తున్నాయి.

# జగపతిబాబు జోరు తగ్గలేదు కానీ.. !!



చాలా కాలం తర్వాత 'లెజెండ్' మూవీతో జగపతిబాబు కెరీర్ స్పీడ్ అందుకుంది. అంతకు ముందు హీరోగా ఆయన క్లిష్ట స్థితిలో ఉన్నాడు. ఒకదాని తర్వాత ఒకటిగా ఆయన సినిమాలు ప్రేక్షకుల తిరస్కారానికి గురవుతూ వచ్చాయి. ఆ పరిస్థితుల్లో బోయపాటి శ్రీను డైరెక్ట్ చేసిన 'లెజెండ్'.. ఆయన కెరీర్ దశ, దిశ.. రెండింటినీ మార్చేసింది. జితేంద్ర అనే కరడుకట్టిన కిరాతకుడి క్యారెక్టర్‌లో బాలకృష్ణకు సరైన విలన్ అనిపించాడు జగపతిబాబు. ఆ సినిమా తర్వాత నుంచీ ఒకవైపు విలన్‌గా, మరోవైపు క్యారెక్టర్ ఆర్టిస్టుగా రాణిస్తూ, చేతినిండా సినిమా ఆఫర్లతో బిజీ అయిపోయాడు. హీరోగా ఎప్పుడూ లక్షల్లోనే రెమ్యూనరేషన్ అందుకుంటూ వచ్చిన ఆయన లెజెండ్‌లో విలన్ రోల్ చేయడం కోసం కోటి రూపాయలు అందుకొని శభాష్ అనిపించాడు. నాన్నకు ప్రేమతో, జయ జానకి నాయక, రంగస్థలం, నేల టిక్కెట్టు, సాక్ష్యం, అరవింద సమేత వీరరాఘవ, మహర్షి వంటి చిత్రాల్లో విలన్‌గా తన ప్రతిభా పాటవాల్ని ప్రదర్శించాడు. వాటితో పాటే హీరో లేదా హీరోయిన్ ఫాదర్‌గా మంచి పాత్రలనూ ఆయన చేశాడు. అయితే మహేష్ సినిమా 'సరిలేరు నీకెవ్వరు' సినిమాలో విలన్ క్యారెక్టర్ తప్పిపోవడం ఆయనకు పెద్ద షాక్. మూడు నాలుగు రోజులు షూటింగ్‌లోనూ పాల్గొన్నాక.. ఆయనను తప్పించి, ఆ క్యారెక్టర్‌ను ప్రకాష్‌రాజ్‌తో చేయించారు నిర్మాత దిల్ రాజు, దర్శకుడు అనిల్ రావిపూడి. ఈ విషయాన్ని బహిర్గతం చేసి, బాహాటంగానే తన ఆవేదనను వ్యక్తం చేశాడు జగపతి. ప్రకాష్‌రాజ్ స్వయంగా కోరడం వల్లే జగపతిని తప్పించి, ఆయనను తీసుకున్నారని తర్వాత కథనాలు వచ్చాయి. అది గతం.. ఆశ్చర్యకరంగా జగపతిబాబుకు 'సరిలేరు నీకెవ్వరు' సినిమా తప్పిపోయిన దగ్గర్నుంచీ ఇంతదాకా మరో భారీ సినిమాలో అవకాశం రాలేదు. నానితో 'వి', 'టక్ జగదీష్', కీర్తి సురేష్‌తో 'మిస్ ఇండియా', 'గుడ్‌లక్ సఖి', మహేష్ మేనల్లుడు అశోక్ గల్లా పరిచయ చిత్రం వంటి సినిమాలే ఆయన చేస్తున్నాడు. అలాగే ఇతర భాషా సినిమాలూ ఆయన చేస్తున్నాడు. కన్నడంలో 'పొగరు', 'రాబర్ట్', తమిళంలో విజయ్ సేతుపతి సినిమా 'లాబమ్'లో విలన్ రోల్స్ చేస్తున్నాడు జగపతి. చేతిలో అరడజను సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ ప్రస్తుతం టాలీవుడ్‌లో నిర్మాణంలో ఉన్న ఏ ఒక్క భారీ సినిమాలోనూ ఆయన నటిస్తున్న జాడ కనిపించడం లేదు. ఆర్ఆర్ఆర్, ఆచార్య, రాధేశ్యామ్, పుష్ప, వకీల్ సాబ్, విరూపాక్ష, నారప్ప, బీబీ3 తదితర చిత్రాలలో ఏ ఒక్కదానిలోనూ ఆయన నటించడం లేదు. హీరోగా డిమాండ్ లేకపోయినా విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా తనలోని వెర్సటాలిటీని ప్రదర్శిస్తూ జోరు చూపించిన మన జగపతిబాబును భారీ సినిమాల దర్శకులూ, నిర్మాతలూ ఉపేక్షించడం సరికాదని ఫిల్మ్‌నగర్ జనాలు అభిప్రాయపడుతున్నారు.

# తిరుపతి, నెల్లూరు, కర్నూలు, కడప




## అక్టోబర్ 1న భవన నిర్మాణ కార్మికుల ఆందోళన



**కడప, వార్తావళి, సెప్టెంబర్ 29 :** భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ అక్టోబర్ 1వ తేదీన కడప జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట భవన నిర్మాణ కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ ఆధ్వర్యంలో ఆందోళన చేయనున్నట్లు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు రామ్మోహన్, చంద్ర రెడ్డి, మద్దిలేటి, లింగన్న రమణయ్య తెలియజేశారు. మంగళవారం నాడు స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లాలో దాదాపు లక్ష మందికి పైగా భవన నిర్మాణ కార్మికులు ఉన్నారని, వీరి సమస్యలు పరిష్కారం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ఒకవైపు ప్రతి భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకు నెలకు 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేస్తుంటే, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డులో ఉన్న నిధులను దాదాపు నాలుగు వందల కోట్ల రూపాయలు ఇతర శాఖలకు మళ్లించి ప్రభుత్వం ఉపయోగించుకోవడం సమంజసం కాదన్నారు. చట్టప్రకారం సంక్షేమ బోర్డు నిధులను వాడుకునే హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నుంచి 450 కోట్ల రూపాయల్ని పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ అప్పగిస్తూ నెంబర్ 17 ను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. దీనివల్ల భవన నిర్మాణ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. అనేకసార్లు ముఖ్యమంత్రికీ కార్మిక శాఖ ఉన్నతాధికారులకు, మంత్రులకు, ఎమ్మెల్యేలకు విజ్ఞప్తి చేసిన ఇప్పటివరకు ప్రభుత్వం స్పందించడంకు లేదన్నారు. ఇసుక కొరత కారణంగా గత కొద్ది నెలలుగా ఇబ్బందులు పడుతున్న భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయాలని చేసిన డిమాండ్ను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందన్నారు. ఒకవైపు నిర్లక్ష్యం చేస్తూ మరో వైపు సంక్షేమ నిధుల కాచేయాలని ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా అక్టోబర్ 1వ తేదీన కడప జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## సీసీ కెమెరా దృశ్యాలు బహిర్గతం చేయాలి

### న్యాయమూర్తి రామకృష్ణ డిమాండ్



**చిత్తూరు, వార్తావళి, సెప్టెంబర్ 29:** చిత్తూరు జిల్లా బి.కొత్తకోటలో తన సోదరుడు రామచంద్రపై జరిగిన దాడి కేసులో పోలీసులు సీసీ కెమెరా దృశ్యాలను బహిర్గతం చేయాలని న్యాయమూర్తి రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ విషయంలో పోలీసులు రెండు రోజులుగా తమ కర్తవ్యాన్ని వదిలేసి ఓ మంత్రిని సంతృప్తి పరిచేందుకు చాలా ప్రయాస పడుతున్నారని ఆరోపించారు. తన సోదరుడిపై జరిగిన దాడి కేసులో పోలీసులు తీరు చూస్తుంటే జాలేస్తోందని న్యాయమూర్తి రామకృష్ణ అన్నారు. చిత్తూరు జిల్లా ఎస్పీ సెంథిల్ కుమార్ చెబుతున్న విషయాలకు, వాస్తవాలకు పొంతన లేదని... డీజీపీ ప్రకటన మరింత హాస్యాస్పదంగా ఉందన్నారు. దాడి జరిగిన రోజు అక్కడే ఉన్న ఎస్పీ అప్పుడే ఎందుకు స్పందించలేదు? అని ప్రశ్నించారు. రాడ్లతో కొట్టినట్లు సీసీ ఫుటేజీలో కనపించడంలేదని ఎస్పీ చేస్తున్న వ్యాఖ్యలను రామకృష్ణ తప్పుపట్టారు. దాడి చేసినవారు ఏ పార్టీ వారైనా.. అరెస్టు చేసి శిక్షించాలని కోరారు. ఎస్పీ వ్యాఖ్యలు అతనిపై న్యాయస్థానంలో వ్యాజ్యం వేసేందుకు అవకాశం కల్పించాయని న్యాయమూర్తి రామకృష్ణ అన్నారు.

## గాల్లో కరోనా వ్యాప్తిపై సీసీఎంబీ శోధన

**హైదరాబాద్:** కరోనా వైరస్ గాలి ద్వారా వ్యాపిస్తుందా? అన్న ప్రశ్నకు సమాధానం వెతికేందుకు హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (సీసీఎంబీ) శాస్త్రవేత్తలు నడుం బిగించారు. ఆసుపత్రి వాతావరణంలో ఈ వైరస్ వ్యాప్తి ఎలా ఉంటుందో తెలుసుకునేందుకు సిద్ధమ య్యారు. వైరస్ గాలి ద్వారా ఎంత దూరం ప్రయాణించగలదు? ఎంత సమయం గాల్లో ఉండగలదు? వైరస్ బారిన పడ్డ వ్యక్తి నుంచి వెలువడ్డవి ఎంత సమయం ఉండగలవు? అన్న అంశాలన్నింటినీ ఈ పరిశోధనల ద్వారా తెలుసుకోనున్నారు. సుమారు పది రోజుల క్రితమే ఈ పరిశోధన మొదలైంది. కొన్ని నెలల క్రితం కరోనా వైరస్ గాలి ద్వారా వ్యాపించగలదని ప్రపంచవ్యాప్తంగా ఉన్న దాదాపు 200 మంది శాస్త్రవేత్తలు ప్రపంచ ఆరోగ్య సంస్థకు ఓ లేఖ రాసిన నేపథ్యంలో ఈ పరిశోధనకు ప్రాముఖ్యత ఏర్పడింది. ప్రస్తుతం తాము ఆసుపత్రి వాతావరణంలో వైరస్ వ్యాప్తిపై పరిశోధనలు చేస్తున్నామని, దీని ఫలితాల ఆధారంగా బ్యాంకు, షాపింగ్‌మాల్స్ వంటి ప్రాంతాలపై పరిశోధనలు చేపడతామని సీసీఎంబీ డైరెక్టర్ డాక్టర్ రాకేశ్ మిశ్రా తెలిపారు. ఆసుపత్రి వాతావరణంలో జరిగే పరిశోధన కోసం ఐసీయూ, కోవిడ్ వార్డు తదితర ప్రాంతాల్లో ప్రత్యేక పరికరం సాయంతో గాలి నమూనాలు సేకరిస్తామని రోగికి రెండు నుంచి ఎనిమిది మీటర్ల దూరం నుంచి సేకరించిన నమూనాలతో పరిశోధనలు చేస్తామని వివరించారు. వైరస్ ఎంత దూరం ప్రయాణించగలదో నిర్వచించగలిగితే ఆరోగ్య కార్యకర్తలకు రక్షణ కల్పించే విషయంలో మార్పులు చేర్పులు చేయవచ్చునని చెప్పారు.



జిల్లాలోని గురజాల పట్టణంలో ఫ్రూట్ మార్కెట్ వద్ద రూ.500 దొంగ నోట్లు మారుస్తున్న నలుగురిని గురజాల పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితులు గురజాల మండలం తేలుకుట్ల గ్రామానికి చెందిన వ్యక్తులుగా గుర్తించారు. వారి వద్ద నుండి 7 దొంగ రూ.500 నోట్లను స్వాధీనం చేసుకున్నారు. నలుగురు వ్యక్తులను స్టేషన్‌కు తరలించి విచారిస్తున్నారు.

**- వార్తావళి, గుంటూరు**



పాత మల్లం పేట ఎల్లవరం పంచాయతీలో ఉన్న గిరిజన గ్రామలను ఐటిడిలో కలపాలని కోరుతూ ఈరోజు మండల నాయకులు గిరిబాబు లెక్కల సత్యనారాయణ గిరిజన సంఘం నాయకులు కశిమి రమణ ఆధ్వర్యంలో పలు గ్రామాల ప్రజలు ఈరోజు నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్‌ని కలిసి వినతిపత్రం అందించారు. గొలుగొండ మండలం లో 44 గిరిజన గ్రామాలు ఉండగా 30 గ్రామాలకు కలిపి వాటిలో 14 గ్రామాలు ఐటిడిఏ కలపకుండా గ్రామసభ నిర్వహించి లేదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల గిరిజనులు పాల్గొన్నరు.

**- వార్తావళి, ఎల్లవరం**

### ఇనుప సామాన్లు లారీల్లో ముమ్మరంగా తనిఖీలు

**కంచికచర్ల :** కంచికచర్లలో జాతీయ రహదారిపై పోలీసుల వాహనాల తనిఖీల్లో భాగంగా హైదరాబాద్ నుండి విజయవాడ వస్తున్న రైల్వే పాత ఇనుప సామాన్లు లారీని ముమ్మరంగా తనిఖీలు నిర్వహించిన పోలీసులు ఇసుప సామాన్లుల మధ్యలో ఖరీదైన మద్యం సీసాలను రవాణా చేస్తున్నట్టు గుర్తించిన కంచికచర్ల పోలీసులు 62మద్యం సీసాలను పట్టుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

## ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య

**కడప, వార్తావళి, సెప్టెంబర్ 29 :** కడప జిల్లా వేంపల్లిలోని గండిరోడ్డులో సుజాత అనే వివాహిత ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కర్ణాటక రాష్ట్రం బాగేపల్లికు చెందిన సుజాత, వేంపల్లి వాసితో వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. రాత్రి సుజాత ఇంట్లో ఫ్యాన్?కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆమె భర్త ఉదయం నిద్రలేచి చూడగా...మృతి చెందినట్లు చెబుతున్నాడు. స్థానికుల సమాచారంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. భార్యాభర్తలిద్దరూ అన్యోన్యంగా స్థానిక గండి రోడ్?లో బట్టల షాప్ పెట్టుకుని జీవనం సాగించేవారు.

## గుజరాత్‌లో విషాదం: ముగ్గురు మృతి

**గాంధీనగర్:** గుజరాత్‌లో విషాదం చోటు చేసుకుంది. రాష్టంలోని వడోదర జిల్లా బవమన్‌పురాలో నిర్మాణంలో ఉన్న ఓ భవనం సోమవారం అర్ధరాత్రి కుప్పకూలింది. ఈ ప్రమా దంలో ముగ్గురు మృతి చెందారు. ఒకరు తీవ్రంగా గాయప డగా స్థానిక ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందకున్న స్థానిక పోలీసులు, రెస్కూ టీం ఘటనాస్థలికి చేరుకున్నారు. ప్రమాద స్థలిలో శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికి తీసేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

(మొదటిపేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్‌లోని ఐటిడిఎ ప్రాంతాల్లో మల్టీస్పెషాలిటీ హాస్పిటల్స్ నిర్మాణాలకు పూనుకుంది. వీటికోసం నేడు ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. మొత్తంగా 5 ఏజెన్సీ ప్రాంతాల్లో ఆసుపత్రుల నిర్మాణం కోసం రూ 246.3 కోట్లకు పరిపాలనా అనుమతులు ఇచ్చింది. ఒక్కో ఆసుపత్రికి 49.26 కోట్ల రూపాయలు కేటాయించింది. సీతంపేట (శ్రీకాకుళం) పార్వతీపురం (విజయనగరం) రామచంద్రపురం (తూ.గో) బుట్టాయిగూడెం (ప.గో) దోర్నాల (కర్నూల్) లో అత్యాధునిక సౌకర్యాలతో ఆసుపత్రులను ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. ఏపీ ప్రభుత్వం తాజా నిర్ణయంతో అసలే సరైన రోడ్లు రవాణా సదుపాయాల్లేక.. ఆరోగ్యం క్షీణిస్తే గిరిపుత్రులు.. నిండు గర్భిణిలు పడుతున్న బ్రతుకు వ్యథలు కొంతైనా తీరే అవకాశం ఉంది.

ఏపీలో 2019 సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజారిటీ స్థానాల్లో గెలిచి సగౌరవంగా అధికారాన్ని చేపట్టిన సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ముందు చెప్పిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకుసాగుతున్నారు. ఎన్నికల ప్రచారం లో ఇచ్చిన హామీలు ఎన్నికల ఫలితాల తర్వాత నేతలు అసలు గుర్తుకు రాని ఈ రోజుల్లో అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే దాదాపుగా ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన 90 శాతం హామీలని నిరవేర్చారు. ప్రతి పేద వాడికి కూడా ఎదో ఒక విదంగా సహాయం చేయాలనే లక్ష్యంతో ఎన్నో సంక్షేమ పథకాల్ని తీసుకొచ్చారు. ఈ క్రమంలోనే తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. గిరిజన ప్రజలపై తాజాగా జగన్ సర్కారు శుభవార్త చెప్పింది. ఆంధ్రప్రదేశ్ లోని ఐటిడిఎ ప్రాంతాల్లో మల్టీస్పెషాలిటీ హాస్పిటల్స్ నిర్మాణాలకు పూనుకుంది. వీటికోసం నేడు ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. మొత్తంగా 5 ఏజెన్సీ ప్రాంతాల్లో ఆసుపత్రుల నిర్మాణం కోసం రూ 246.3 కోట్లకు పరిపాలనా అనుమతులు ఇచ్చింది. ఒక్కో ఆసుపత్రికి 49.26 కోట్ల రూపాయలు కేటాయించింది. సీతంపేట (శ్రీకాకుళం) పార్వతీపురం (విజయనగరం) రామచంద్రపురం (తూ.గో) బుట్టాయిగూడెం (ప.గో) దోర్నాల (కర్నూల్) లో అత్యాధునిక సౌకర్యాలతో ఆసుపత్రులను ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. ఏపీ ప్రభుత్వం తాజా నిర్ణయంతో అసలే సరైన రోడ్లు రవాణా సదుపాయాల్లేక.. ఆరోగ్యం క్షీణిస్తే గిరిపుత్రులు.. నిండు గర్భిణిలు పడుతున్న బ్రతుకు వ్యథలు కొంతైనా తీరే అవకాశం ఉంది.

## పోలీసులు, ఇసుక ట్రాక్టర్ డ్రైవర్ల మధ్య ఇసుక వివాదం

**కొయ్యలగూడెం, వార్తావళి, సెప్టెంబర్ 29:** పశ్చిమగోదావరి జిల్లా కొయ్యలగూడెం మండలం రామనుజపురంలో సోమవారం అర్ధరాత్రి పోలీసులు, ఇసుక ట్రాక్టర్ డ్రైవర్లకు మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. అర్ధరాత్రి స్థానిక వాగుల్లో ఇసుకను తరలిస్తున్నారన్న సమాచారం మేరకు కొయ్యలగూడెం ఎస్సై దాడి చేసి నాలుగు ట్రాక్టర్లను పట్టుకున్నారు. నిబంధన ప్రకారం ప్రభుత్వానికి డీడీలు తీశామని.. ఎలా సీజ్ చేస్తారంటూ డ్రైవర్లు పోలీసులను అడ్డుకున్నారు. వాలంటీరు, పంచాయతీ కార్యదర్శి ఇసుకను తరలించేందుకు అనుమతి ఇచ్చారని.. పోలీసులు ఎలా ఆపుతారంటూ చుట్టుముట్టారు. ఘర్షణ పెద్దది కావడంతో జంగారెడ్డిగూడెం పోలీసులు వెళ్లారు. పట్టుబడిన ట్రాక్టర్లు స్టేషన్‌కి తరలిస్తే అనుమతి పత్రాలు పరిశీలించి విడుదల చేస్తామని ఎస్సై చెప్పటంతో తెల్లవారుజామున స్టేషన్‌కు తరలించారు.

## అనుమతుల్లేకుండా వైద్యం అందిస్తున్న ఆస్పత్రులపై దాడులు చేయాలి

**గుంటూరు, వార్తావళి, సెప్టెంబర్ 29:** కరోనా పాజిటివ్ రోగులకు అనుమతుల్లేకుండా వైద్యం అందిస్తున్న ఆస్పత్రులపై దాడులు చేసి చర్యలు తీసుకోండి. అధికారులను ఆదేశించిన గుంటూరు జిల్లా కలెక్టర్ శామ్యూల్ ఆనంద్ కుమార్లి కొవిడ్-19 పాజిటివ్ వ్యక్తులకు అనుమతులు లేకుండా చికిత్స అందిస్తున్నట్లు వస్తున్న ఫిర్యాదులపై గుంటూరు జిల్లా కలెక్టర్ శామ్యూల్ ఆనంద్ కుమార్ స్పందించారు. రెవెన్యూ అధికారులు వారి పరిధిలోని ప్రైవేటు ఆసుపత్రుల్లో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టాలని అనుమతులు లేకుండా కరోనా చికిత్స అందిస్తున్న ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## మత విద్వేషాలు రెచ్చగొడితే ఉపేక్షించేది లేదు: జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్



**శ్రీకాకుళం, వార్తావళి, సెప్టెంబర్ 29 :** జిల్లా ఎస్పీ శ్రీ అమిత్ బర్దార్ గారు జిల్లా పోలీసు కార్యాలయంలో దేవాలయం మసీదులు,చర్చ్ లు మరియు దర్గాలు మొదలగునవి పరిరక్షణలో బాగంగా పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ.. జిల్లాలో గల పలు దేవాలయాలు, మసీదులు,చర్చ్ లు మరియు దర్గాలు పరిరక్షణలో బాగంగా ఎటువంటి అవాంతరాలు, దుర్ఘటనలు జరగకుండా ముందుస్తు చర్యలు బాగంగా పోలీసు స్టేషన్లు పరిధిలో వారి వారి ఎస్.ఐ,సిఐ మరియు డిఎస్పీలు మత పెద్దలు తో మత శాంతి కమిటీ" లును ఏర్పాటు చేసి మత పార్థన మందిరాలు పరిరక్షణలో బాగంగా సిసి కెమెరాలను ఏర్పాట్లు చేసికొని, దేవాలయలు రక్షణా కొరకు పటిష్టమైన భద్రతాపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందిని అన్నారు.ఇందులో భాగంగా కొంతమంది అసాంఘిక శక్తులు మతసామరస్యానికి భంగము కలిగించే విధంగా అసత్య ప్రచారాలు చేస్తూ ప్రభుత్వంపై చెడ్డ పేరు తెచ్చేవిధంగా కుట్రపూరితంగా వ్యవహరిస్తు ప్రజా శాంతికి భంగం కలిగిస్తున్నారని,అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఇప్పటికే ఎచ్చెర్ల స్టేషన్ పరిధిలో సోషల్ మీడియాలో విగ్రహాల ధ్వంసం విషయంపై అసత్య ప్రచారం చేసినందుకు గాను కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని తెలియజేశారు. ఇలాంటి సంఘటనలు జిల్లాలో పునరావృతం కాకుండా, అటువంటి చర్యలకు పాల్పడిన వారిని గుర్తించి బైండోవర్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని మరియు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామ స్థాయి మండల స్థాయిలో ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ కానిస్టేబుల్, గ్రామ వాలెంటర్లు, మహిళా సంరక్షణ కార్యదర్శులు మరియు గ్రామంలో యువత తో గ్రామ రక్షణ దళాలను ఏర్పాటు చేసి దేవాలయాల పరిరక్షణ పై పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు.

# గోదా రంగనాథస్వామి ఆలయం, ఏదులాబాద్, తెలంగాణ

ఈ రంగారెడ్డి జిల్లా ఘట్కేసర్ మండలంలోని ఏదులాబాద్ గ్రామంలో నెలకొన్న శ్రీ గోదాసమేత మన్నార్ రంగనాయక స్వామి ఆలయం ప్రశాంత వాతావరణంలో అలరారుతోంది. ఈ ఆలయానికి ఘనమైన పౌరాణిక, చారిత్రక నేపథ్యం ఉంది. రంగనాథుడే తన భర్తగా ప్రకటించిన పరమ పవిత్రమైన ప్రణయాత్మక భక్తురాలు గోదాదేవి. సాక్షాత్తు ఆ జగజనని ఈ ఆలయంలో మన్నార్ రంగనాయక స్వామి సహితంగా కొలువు దీరి ఉంది. దక్షిణ భారత దేశంలోనే అరుదైన, విశేషమైన రెండు గోదాదేవి దేవాలయాలలో ఇది ఒకటిగా స్థానిక పండితులు చెబుతారు.విష్ణు పురాణంలో గోదాదేవి గురించిన కథను ఈ సందర్భంగా తెలుసుకుందాం. విష్ణుచిత్తుడనే పెరియాళ్వారుకు ఓ పూల తోటలో తులసీవనంలో దైవదత్తంగా లభించిన ఆడబిడ్డ గోదాదేవి. ఆ గోదాదేవికే ఆండాళ్ అనే పేరు ఉంది. ఆ తల్లి ఆండాళ్‌గా పెరిగి పెద్దదవుతుంది. అయితే చిత్రంగా అమలిన ప్రేమ భక్తితో ఆమె ఏకంగా శ్రీరంగనాయకస్వామిని తన భర్తగా ఎంచుకొని ఆరాధిస్తుంది. తండ్రి విష్ణుచిత్తుడు స్వామి కోసం సిద్ధం చేసిన పూలమాలను తన తండ్రికి తెలియకుండా తానే ధరించేది.ఆ విషయాన్ని ఒక రోజు గమనించిన తండ్రి ఇదేమిటి? అని కలత చెందేవాడు. అతనికి పెరుమాళ్ళే స్వప్నంలో కనిపించి వాస్తవాన్ని విష్ణు చిత్తుడికి ఆండాళ్‌ని తన వద్దకు చేర్చమని వివరించి కోరాడట. ఈమె ఎవరో కాదు అమ్మవారి అవతారమే అన్న సత్యం విష్ణుచిత్తుడికి బోధపడుతుంది. ఈ ఆలయ చరిత్రను బట్టి చూస్తే సుమారు 4.5 శతాబ్దాల క్రితం కులీకుత్‌బ్‌షాహీల కాలంలో ఏదులాబాద్‌ను రాయపురంగా పిలిచేవారు.అప్పల దేశికుల వంశానికి చెందినవారు అప్పట్లో దేశాటనం చేస్తూ ఈ ప్రాంతానికి వచ్చారు. తండ్రి శ్రీనివాస దేశికుడు గతించడంతో తల్లి అప్పల అలివేలమ్మతో బాలుడైన అప్పలాచార్యులు ఇక్కడే స్థిరపడినట్లు చరిత్ర ఉంది. ఈ ప్రాంతమంతా ఆనాడు అనేక గుట్టలతో ఉండేది. ఎక్కువగా గరుడ పక్షులు సంచారం చేస్తుండటంతో లి'గరుడాద్రి'లి గానూ ఈ ప్రదేశాన్ని పిలిచేవారు. అలివేలమ్మతో కూడి కొడుకు అప్పలాచార్యుల వారి ఆదేశానుసారంగానే తమ మేనమామ ఉండే తమిళనాడులోని మదురై దగ్గర గల విల్లిపుత్తూరుకు వెళతాడు. అక్కడి ఆలయంలోని గోదా రంగనాయక స్వామిని దర్శనం చేసుకుని విశ్రమిస్తారు. ఆ రాత్రి అప్పలాచార్యులకి గోదామాత కలలో కనిపించి తనను ఇక్కడి నుండి రాయపురం తీసుకు వెళ్లవలసిందిగా కోరిందట మరునాడు గోదాదేవి విగ్రహరూపంలో ఒక స్వర్ణమంజూష (ఊయల)లో వారికి లభించినట్లు కథనం. అలా వారి వల్ల ఈ గోదా రంగనాయకుల విగ్రహాలు ఈ ఏదులాబాద్‌కు చేరినట్లు స్థల పురాణ కథనం.అప్పల దేశికుల వంశస్థులే అప్పట్లోనే ఒక చిన్నగుడి కట్టారని, కొన్నాళ్లకు అప్పలాచార్యులకు తిగిరి స్వప్నంలో అమ్మవారు కనిపించి, తనకు పెద్ద ఆలయం కట్టమని ఆదేశించిదట. తాను 'నిరుపేదనని' చెప్పినప్పుడు అమ్మవారే స్వయంగా పలువురి నుండి ఆర్థిక సహాయం కూడా అందించడంతో విశాలమైన ఆలయాన్ని ఆ వంశస్థులు నిర్మించినట్లు తెలుస్తోంది. ఇక్కడి అమ్మవారు ధరించే మట్టిగాజుల గురించి కూడా ఓ కథనం ప్రచారంలో ఉంది. గోదామాత బాలిక రూపంలో ఓ గాజుల వ్యాపారి దగ్గరకు వచ్చి మట్టి గాజులు వేయించుకుందట డబ్బులు మాత్రం మా నాయన గారు ఇస్తారు అని చెప్పిందట.ఆ వ్యాపారి అప్పల దేశికుల వారిని డబ్బుల గురించి అడిగితే పిల్లలు లేని నాకు అమ్మాయి గాజులు వేయించుకోవడం ఏమిటి? అని ఒక్కసారి ఆలోచించి గుడి తలుపులు తెరచి చూడగా ఆ మట్టి గాజులు అమ్మవారి చేతికి కనిపించాయట. ఇప్పటికీ ప్రతీ సంవత్సరం నాగుల పంచమి నాడు అమ్మవారికి మట్టి



గాజులు వేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవాలు కడు రమ్యంగా భాసిస్తుంటాయి. వేలాది మంది భక్తుల సమక్షంలో జరిగే ఈ వేడుక కడు రమణీయంగా, నేత్ర పర్వం కావిస్తుందటుంది. పది, ఇరవై గ్రామాల భక్తులు.. అలాగే దేశ విదేశాలలో స్థిరపడిన ఈ గ్రామ ప్రజలు తప్పకుండా ఈ ఆయయాన్ని ఆ విశేష తిథిన తప్పకుండా సందర్శిస్తారు.శ్రావణమాసంలో పాడ్యమి మొదలు సప్తమి దాకా ఏదులాబాద్‌లోని రంగనాయక స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. ధనుర్మాసంలో సంక్రాంతి పర్వదినం వరకు అధ్యయన ఉత్సవాలు నిర్వహిస్తారు. నాగుల పంచమి నాడు జరిగే రథోత్సవం నాటి శోభ వర్ణించ శక్యం కాదు. రథస్థగం కేశవం దృష్ట్వా పునర్జమ్మ నవిద్యతే అన్నారు. రథంలోని స్వామిని దర్శిస్తే పునర్జన్మ ఉండదనేది వేదోక్తి. ఈ సంబరాన్ని వీక్షించడానికి వేలాది మంది భక్తులు తరలివస్తారు. శ్రీ గోదారంగనాయక స్వామి దేవాలయంలో ఏడాది పొడుగునా పలు రకాలు సేవా కార్యక్రమాలు జరుగుతుంటాయి. వివిధ ఉత్సవాలలో, శేషవాహన సేవ, అశ్వవాహన సేవ, గజవాహన సేవ, హనుమంత సేవలు వివిధ వాహన సేవలు నిర్వహిస్తారు. ఈ ఆలయంలో జరిగే గోదాకళ్యాణం చూసి తరించాల్సిందే తప్ప వర్ణించ శక్యం కాదు. ప్రతిష్ట విమాన రథోత్సవాలు, పూర్ణాహుతి, ఘరిపురి వంటి కార్యక్రమాలు సంప్రదాయబద్ధంగా శాస్త్రోత్సం నిర్వహిస్తుంటారు. పెళ్లీడు కొచ్చిన కన్నె పిల్లలకు వివాహ ఘడియలు చేరువ చేసే కల్పవల్లిగానూ ఏదులాబాద్‌లోని అమ్మవారు పేరొందింది. దంపతుల పాలిట దేవతగా విలసిల్లుతోంది.

ఎలా చేరుకోవాలి?

ఏదులాబాద్ గ్రామం, ఘటేకేసర్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ.



# విశాఖ రూరల్ వార్తలు

## కార్పొరేట్ స్కూల్స్‌కి దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

### 83 కార్పొరేట్ వార్డ్ పార్టీ ఇంచార్జ్ జాజుల రమేష్



**అనకాపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 29 :** ఆంధ్ర ప్రదేశ్‌లో గతంలో ఎన్నడూ చూడని విదంగా ప్రభుత్వ పాఠశాలలో అత్యంత కరీదైన మెటీరియల్ తో ఎక్కడా రాజీ లేకుండా అవినీతికి తావులేకుండా చేస్తున్న పనులతో పాటుగా, చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు ఇచ్చే నాణ్యమైన పాఠ్యపుస్తకాలతో పాటుగా నోట్ బుక్స్ కూడా మల్లా విద్యార్థులు బయట ఇంకేవి కొనే పనిలేకుండా అన్ని ఇవ్వడం జరుగుతుందని, అంతేకాకుండా ప్రతీ విద్యార్థి కి మూడు జతల యూనిఫారం లు, బూట్లు, బెల్ట్ లు కూడా ఇవ్వ బడుతుందనీ, రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వై యస్ జగన్మోహన్ రెడ్డి గారు ఎక్కడా రాజీలేకుండా విద్య పై ఇంత ఖర్చు చేయడం, ఇప్పటి వరకూ ఎవరూ చేయనీ పని చేస్తున్న ముఖ్యమంత్రి ఇతనేననీ అధ్యాపకులు చెప్పడం, శాసనసభ్యులు గుడివాడ అమర్ నాధ్ గారు కూడా ఏ చిన్న ఇబ్బంది కలిగినా వెంటనే స్పందించటంతో మాకు ఎంతో దైర్యాన్నిస్తుందనీ, విద్యా వైద్యం పై వారు చూపిస్తున్న శ్రద్ధ ఇంతకుముందేన్నడూ చూడలేదనీ, మాకూ అందులో భాగస్వామ్యాన్ని కల్పించినందుకూ వారికి ధన్యవాదములు తెలియచేస్తున్నామనీ పెద్ద హైస్కూల్ ఇంచార్జ్ హెచ్చెమ్ సత్తిబాబు గారు, నరసింహమూర్తి గారు జాజుల రమేష్ గారికి చెప్పడం జరిగింది.

## నిందితులను అదుపులోకి తీసుకుంటాం డీఎస్పీ శ్రావణి



**అనకాపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 29 :** అనకాపల్లి పరిసర ప్రాంతాల్లో ఫార్మాసిటీ కంపెనీల నుంచి వ్యర్థాలను తీసుకొచ్చి కాలుష్యానికి కారణమవుతున్న నిందితులను అదుపులోకి తీసుకున్నామని డీఎస్పీ శ్రావణి వెల్లడించారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దీనికి సంబంధించిన అంశాలను తెలిపారు. ఇటీవల కాలంలో ఫార్మా వ్యర్థాలను వేయడంతో పంట పొలాలు దెబ్బతినడం, తాగు సాగు నీటి కాలుష్యానికి కారణం అవడంపై ఫిర్యాదులు అందాయన్నారు. ఈ మేరకు పరిశీలించిన అనంతరం నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. రాంబిల్లి కి చెందిన సాంబశివరావు మీడియేటర్ గా కంపెనీ ల నుంచి వ్యర్థాలను సేకరించి ఎలుగంటి సుబ్రమణ్యం అనే లారీ ఓనర్ కు ఫార్మా కెమికల్ వ్యర్థాలను ఇవ్వడంతో రాత్రివేళలో బహిరంగ ప్రదేశాల్లో వేస్తున్నారన్నారు. సహకరించిన మరొకరితో ముగ్గురిని అదుపులోకి తీసుకుని రిమాండ్కు తరలిస్తున్నట్లు తెలిపారు. 284, 278 సెక్షన్ల కింద కేసు నమోదు చేశామన్నారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులు విచారణ తర్వాత దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు దీనిలో కారకులను గుర్తిస్తామన్నారు. ఈ సమావేశంలో పట్టణ సిఐ భాస్కరరావు, ఎస్సై రాము, ధనుంజయ్ పాల్గొన్నారు.

## డాక్టర్ శ్యామల మృతి కేసుపై మిస్టరీ ఛేదనలో జాప్యం ఎందుకు



**అనకాపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 29 :** కిందట నెల..ఆగస్టు 4న అనుమానాస్పదస్థితిలో మృతి చెందిన ప్రభుత్వ వైద్య రాలు డాక్టర్ శ్యామల మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో, డాక్టర్ శ్యామల మృతి పై మిస్టరీ చేదన లో జాప్యం ఎందుకో తేల్చాలని, ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అనకాపల్లి ఆర్ డి ఓ ఆఫీస్ అధికారిని, జై శ్రీ గారిని కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది అని ప్రజాసంఘాల ఐక్యవేదక కన్వీనర్ బొట్టా చిన్ని యాదవ్ తెలిపారు, ఈ కార్యక్రమంలో, నూకాంబిక దేవస్థానం మాజీ చైర్మన్ బొడ్డేడ అప్పారావు గారు మాట్లాడుతూ, కొవ్వూరు మండలం లో ప్రభుత్వ వైద్య రాలుగా ఏజెన్సీ ప్రాంతాలలో విధినిర్వహణలో, అంకితభావంతో పని చేస్తూ, కోవిడ్ తో ప్రపంచమంతా వణికి పోతున్న సమయంలో ఒక మహిళ అయిన, డాక్టర్ శ్యామల తన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తూ రోగులకు విశిష్ట సేవలు అందిస్తూ మంచి పేరు సంపాదించుకుంటున్న తరుణంలో ఆమె అనుమానాస్పదంగా మృతి చెందడం బాధాకరమని , ఆమె మరణించి సుమారు 50 రోజులు పైబడుతున్నా ఇప్పటివరకు ఆమె మరణంపై సరైన సమగ్ర నివేదిక ఇవ్వడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమైందని, ఆమెది హత్య, ఆత్మహత్య, ప్రమాదవశాత్తో జరిగిందా అనే నిర్ధారణకి కూడా రాలేకపోతున్నారు అని ధ్వజ మెత్తారు. ఈ కార్యక్రమంలో, దళిత సంఘం నాయకులు మట్టా కుమార్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బొబ్బిలి గోవింద రాజు యాదవ్, ఎస్సీ సంఘం నాయకులు సారిక సన్యాసిరావు, సామాజిక కార్యకర్త నాగేశ్వర చౌదరి, యాదవ సంక్షేమ సంఘం నాయకుడు కిల్లాడ నూకరాజు, తదితరులు మాట్లాడి డాక్టర్ శ్యామల వృతి పై మిస్టరీని ఛేదించ వలసిందిగా డిమాండ్ చేశారు.

## సన్నకారు రైతుల కోసం వైఎస్సార్ జలకళ పథకం

### ఎంపీడివో ఎం పోలినాయుడు




**మాడుగుల, వార్తవళి సెప్టెంబరు 29 :** సన్న, చిన్నకారు రైతులకు ఉచితంగా బోర్లు తవ్వించి బీడు భూములను సాగు భూములుగా మార్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ జలకళ పథకం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని స్థానిక ఎంపీడివో ఎం పోలినాయుడు అన్నారు. మంగళ వారం మాడుగుల నియోజకవర్గానికి ప్రభుత్వం కేటాయించిన వైఎస్సార్ జలకళ వాహనాన్ని స్థానిక మోదకొండమ్మ అమ్మవారి ఆలయం వద్ద ఎంపీడివో ఎం పోలినాయుడు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మేలు చేకూర్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వ అనే సంక్షమ పథకాలు పెడుతుందని అన్నారు. దాంటో భాగంగా ఈ పథకాన్ని పెట్టిందని అన్నారు. ఈ పథకాన్ని సన్న చిన్నకారు రైతులకు ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ పథకాన్ని రైతులు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన రైతులను కోరారు. కాగా ఈ కార్యకమ్రంలో నియోజకవర్గస్థాయి అధికారులు, వైకాపా నాయకులు కొల్లి తిరుపతిరావు, ఈసి కోరాడ ఉమామహేశ్వరరావు, గొల్లవిల్లి సంజీవి, వేమవరపు రామధర్మజ, శ్రీనాధు శ్రీనువాసరావు, జవ్వాది వరహాలు, బమ్మిశెట్టి శ్రీను, రొబ్బా మహేష్, కొట్యాడ బాస్కర్రావు, పొలిమేర చిన్నారావు, కుక్కర మోదకొండ, లకిడపు సుందరరాజు, ఎడ్ల హేమంత్ తదితరులు పాల్గన్నారు.

## ఘనంగా అమ్మవారి ఆలయంలో పూజలు

**మాడుగుల, వార్తవళి సెప్టెంబరు 29 :** స్థానిక మోదకొండమ్మ అమ్మవారి ఆలయంలో మంగళవారం కమిటీ సభ్యుల ఆద్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి ఆలయానికి చేరుకొని మొక్కులు, ముడుపులు చెల్లించుకు న్నారు. అలాగే వివిద ప్రాంతాలకు చెంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గని ఘటాల పండుగను నిర్వహించి ఆలయం వరకు కాలినడకన ఊరేగింపుగా వెళ్ళి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయం వెనుకనున్న వంట షెడ్లలో వంటావార్పులు చేసుకొని వన భోజనాలు చేశారు.

## అవనీతి జరిగితే శాఖ పరమైన చర్యలు తప్పవు

### ఎంపీడీవో ఎం పోలినాయుడు



**మాడుగుల, వార్తవళి సెప్టెంబరు 29 :** మాడుగుల మేజర్ పంచాయతీలో ఇంటిపన్ను, సంత వేలంపాట సొమ్ములో అవకతవకలు జరిగాయని వస్తున్న అపోహాలుపై చర్యలు తీసుకొని రికార్డులు పరిశీలన చెయ్యడం జరిగిందని స్థానిక ఎంపీడీవో ఎం పోలినాయుడు అన్నారు. దానికి సంబంధించిన విషయమై మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ 2015-16 నుంచి 2019-20వ సంవత్సరం వరకు సంబంధించి ఈ 5ఏళ్ళ కాలంలో ఇంటి పన్ను 22లక్షల 58వేల 486 రూపాయలు వసూలు చెయ్యడం జరిగిందని అన్నారు. అయితే దానికి సంబంధించి ఇప్పటి వరకు 19లక్షల 81వేల 924 రూపాయలు చెల్లించగా, ఇంకా 2లక్షల 76వేల 562 రూపాయలు చెలించాల్సి ఉందని అన్నారు. ఆ డబ్బులు ఎవరు చెల్లించాలనే దానిపై సృష్టత వచ్చిన తరువాత వారిచేత డబ్బులు చెల్లించుకోవడంతో పాటు శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే 2015-16 నుంచి 2020 వరకు జరిగిన సంత ఆశీళ్ళపాటకు సంబంధించి 38 లక్షల 39వేల రూపాయలు వసూలు కావాల్సి ఉండగా, 29లక్షల 85వేల 5వందల రూపాయలు పంచాయతీ చెల్లించినట్టు రసీదులు ఉన్నాయని, మిగిలిన 8లక్షల 53వేల 5వందల రూపాయలు లెక్క తేలాల్సి ఉందని అన్నారు. అయితే సంత ఆశీళ్ళను అధికంగా పాడుకున్న వారు ఈ మిగిలిన సోమ్ముని చెల్లించలేమని చెప్పడంతో పంచాయతీ కార్యదర్శి లిఖిత పూర్వకంగా డీఎల్‌పీవోకి తెలియపరచడం జరిగిందని అన్నారు. అయితే ఇంకా కట్టాల్సిన సంత ఆశీళ్లను బకాయిదారుల నుంచి వసూలు చేసేందుకు నోటీసులు జారీ చేశామని తెలిపారు. వారు నెల రోజుల్లో చెల్లించకపోతే తహసీల్దార్ దృష్టిలో పెట్టి ఆర్ ఆర్ యాక్టు కింద వసూలు చేస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వానికి సంబంధించిన సొమ్ము ఎవరి సొంతం కాదని, దాన్ని ఉద్దేశ్యపూర్వకంగా సొంతానికి వాడుకున్నట్టు నిర్ధారన అయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ విషయాన్ని ప్రజలు గుర్తించాలని లేని పోని అపోహాలకు పోవద్దని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## కోవిడ్ చికిత్సలో టీకోప్లానిన్ అద్భుతం!

**న్యూఢిల్లీ:** కోవిడ్ చికిత్సలో టీకోప్లానిన్ అనే డ్రగ్‌తో మెరుగైన ఫలితాలు వస్తున్నట్లు ఐఐటీ ఢిల్లీకి చెందిన కుసుమ స్కూల్ ఆఫ్ బయోలాజికల్ సైన్స్ పరిశోధనలో స్పష్టమైంది. ఈ డ్రగ్ ఇప్పటికే క్లినికల్‌గా ఆమోదం పొందింది. కరోనా వైద్యంలో భాగంగా ఉపయోగిస్తున్న ఇతర ఔషధాల కంటే టీకోప్లానిన్ దాదాపు 20 రెట్లు ప్రభావవంతంగా పని చేస్తున్నట్లు గుర్తించామని ఐఐటీ ఢిల్లీ ప్రొఫెసర్ అశోక్ పటేల్ చెప్పారు. 23 ఆమోదిత ఔషధాల మిశ్రమంతో టీకోప్లానిన్ డ్రగ్‌ను తయారుచేశారు. తాజా పరిశోధన వివరాలను అంతర్జాతీయ పత్రిక బయోలాజికల్ మాక్రోమాలిక్యూల్స్‌లో ప్రచురించారు. టీకోప్లానిన్‌పై మరిన్ని పరిశోధనలు జరగాల్సి ఉందని ప్రొఫెసర్ అశోక్ పటేల్ చెప్పారు. కాగా, జలుబు నుంచి ఉపశమనం కోసం వాడే నాసల్ స్ప్రేతో కరోనాను తగ్గించవచ్చని ఆస్ట్రేలియా శాస్త్రవేత్తలు ప్రకటించారు. ఆస్ట్రేలియా బయోటెక్ కంపెనీ ఎనా రెస్పిరేటరీ జంతువుల మీద చేసిన ప్రయోగాల ఆధారంగా ఈ విషయాన్ని వెల్లడించారు.

## అన్నాడీఎంకేలో కుర్చీ వార్



అన్నాడీఎంకే ప్రధాన కార్యాలయానికి వస్తున్న సీఎం ఎడపాడి, డిప్యూటీ సెం పన్నీర్‌సెల్వం

**చెన్నై:** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం అభ్యర్థి ఎవరనే అంశంపై అన్నాడీఎంకేలో నిప్పు రాజుకుంది. సీఎం ఎడపాడి పళనిస్వామి, డిప్యూటీ సీఎం పన్నీర్‌సెల్వం ఎవరికివారు 'నేనంటే నేనే' అంటూ వాదులాడుకునే స్థాయికి చేరింది. వివాదానికి తెరదించేలా అక్టోబరు 7న అధికారిక ప్రకటిన చేయనున్నట్లు పార్టీ సోమవారం స్పష్టం చేసింది.

**ఎడపాడి, పన్నీర్ మాటల యుద్ధం**

చెన్నై రాయపేటలోని అన్నాడీఎంకే ప్రధాన కార్యాలయంలో సోమవారం పార్టీ కార్యవర్గ సమావేశం రసవత్తరంగా సాగింది. ఎడపాడి, పన్నీర్ వర్గాలు రెండుగా విడిపోయి బలప్రదర్శన చేస్తూ తమ నేతలకు స్వాగతం పలికాయి. తమనేతే సీఎం అభ్యర్థి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రాజకీయ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నందున హోం మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు సీఎం ఎడపాడికి బందోబస్తు పెంచారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం ముఖ్యమంత్రి అభ్యర్థిత్వంపై ఈ సమావేశంలో ఎడపాడి, పన్నీర్ మధ్య వాగ్యుద్ధం చోటుచేసుకుంది. ఈ అంశంపై 11 మందితో మార్గదర్శక కమిటీని వేయాలని పన్నీర్ ప్రతిపాదించగా, పార్టీ పరంగానే నిర్ణయం తీసుకోవచ్చు, కమిటీ అవసరం లేదని ఎడపాడి నిరాకరించారు. జయలలిత ఆదేశాల మేరకు సీఎం అయినందున తానే ముఖ్యమంత్రి అభ్యర్థి అని పన్నీర్‌సెల్వం చెప్పగా, మిమ్మల్నే కాదు జయను సైతం సీఎంను చేసింది శశికళేనని ఎడపాడి బదులిచ్చారు. సుమారు ఐదు గంటపాటు సమావేశం జరిగినా ఓ అవగాహనకు రాలేకపోయారు. వచ్చే నెల 7వ తేదీన జరుగనున్న జనరల్ బాడీ సమావేశంలో ఎడపాడి, పన్నీర్ సంయుక్తంగా ప్రకటన చేస్తారని ఆ పార్టీ అగ్రనేత కేపీ మునుస్వామి మీడియాకు తెలిపారు. పార్టీ ప్రయోజనాలు, సిద్ధాంతాలకు కట్టుబడి సమష్టిగా పాటుపడదాం, తమిళనాడు ప్రభుత్వానికి కేంద్రం జీఎస్టీ సహా పలు అభివృద్ధి కార్యక్రమాల బకాయిలను చెల్లించాలని, కరోనా కష్టకాలంలో ప్రజల కోసం శ్రమించిన సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు, ఆరోగ్య, పోలీస్ శాఖలతోపాటు అన్నాడీఎంకే శ్రేణులకు ధన్యవాదాలు, ద్విభాషా విధానం, తమిళనాడులో నీట్ పరీక్ష రద్దు తదితర 15 తీర్మానాలను సమావేశంలో ఆమోదించారు.



జికేవీధి మండల కేంద్రంలో మన్యం బంద్ ని నిర్వహిస్తున్న జీవోనెంబర్ సాధన కమిటీ సభ్యులు ,అంపురంగి బుజ్జిబాబు, గడుతురి సత్యనారాయణ, అంపురంగి శాంతి, ,జీవోనెంబర్3 ని పార్లమెంట్‌లో చట్టబద్ధతకు రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్డ్ లో చేర్పిస్తూ కేంద్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేయాలని, గిరిజన స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయాలని, నాన్ షెడ్యూల్ గిరిజన గ్రామాలను షెడ్యూల్ ఏరియాలో కలపాలి, అతవిహక్కుపత్రాలు అక్టోబర్ 2 నాటికల్లా సాగుదరులందరికి ఇవ్వాలని మన్యం బంద్ నిర్వహించారు. ఈసందర్భంగా జికేవీధి,ధారకొండ లలో స్వచ్చందంగా దుకాణాలు మూసి మన్యం బంధుని వ్యాపారస్తులు సహకరించారు. కార్యక్రమంలో నీలకంఠం,గౌతమ్, పరమేష్, సత్తిబాబు, వెంకన్నపడాల్, తదితరులు పాల్గొని బంద్‌ని కొనసాగిస్తున్నారు.

**-వార్తావళి, జీకే వీధి**

## ఒక్కరిపైనే ఆధారం.. ప్రమాదం



**న్యూఢిల్లీ:** గ్లోబల్ సప్లయ్ చైన్ కేవలం ఒకే ఒక్క వనరుపైనే అధికంగా ఆధారపడి ఉండటం ఎంత ప్రమాదకరమో కోవిడ్ తెలియజెప్పిందని ప్రధాని మోదీ అన్నారు. డెన్మార్క్ ప్రధాని మెట్ ఫ్రెడరిక్సన్‌తో మోదీ సోమవారం వర్చువల్ విధానంలో ద్వైపాక్షిక సమావేశం జరిపారు. ఈ క్లిష్ట సమయంలో గ్లోబల్ సప్లయ్ చైన్‌ను ఒకే దేశానికి బదులు అనేక దేశాలకు విస్తరించుకునే క్రమంలో భాగంగా ఆస్ట్రేలియా, జపాన్ వంటి దేశాలతో భారత్ పనిచేస్తోందనీ, భావసారూప్యం గల దేశాలను ఆహ్వానిస్తోందని మోదీ వివరించారు. గత కొద్ది నెలలుగా సంభవిస్తున్న పరిణామాలు పారదర్శకత, ప్రజాస్వామ్య వ్యవస్థ, నియమాల ఆధారంగా ప్రపంచ దేశాలు కలిసి పనిచేయాల్సిన అవసరాన్ని చాటిచెప్పాయని పేర్కొన్నారు. అధికార గణాంకాల ప్రకారం.. భారత్-డెన్మార్క్ ద్వైపాక్షిక వాణిజ్యం 2016-2019 సంవత్సరాల్లో 2.82 బిలియన్ డాలర్ల నుంచి 3.68 బిలియన్ డాలర్లకు పెరిగింది. సుమారు 200 డెన్మార్క్ కంపెనీలు దేశంలో నౌకాయానం, పునరుత్పాదక ఇంధనం, వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పెట్టుబడులు పెట్టాయి. డెన్మార్క్ కంపెనీల్లో 5వేల మంది భారతీయ నిపుణులు పనిచేస్తున్నారు.

(మొదటిపేజి తరువాయి)

వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ – సన్నద్ధత, రబీ పంటల సాగుపై ప్రణాళిక, వ్యవసాయ సలహా కమిటీల సమావేశాల నిర్వహణపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఖరీఫ్ పంట చేతికొస్తుంది కాబట్టి, అక్టోబర్ 15 నుంచి ధ్యాస పెట్టాలని సీఎం వైఎస్ జగన్ తెలిపారు. ఆర్‌బీకేల ద్వారా మన ప్రొక్యూర్‌మెంట్ మరింత ఎఫెక్టివ్‌గా పనిచేయాలని, ఈ క్రాపింగ్ ప్రతీ పంటకు కంప్లీట్ కావాలన్నారు. ఈ క్రాపింగ్ ఎక్కడా కూడా పెండింగ్ ఉండకూడదని, దీనిపై కలెక్టర్లు, జేసీలు దృష్టి పెట్టాలని సీఎం సూచించారు.

**వరద పరిస్థితిపై సమీక్ష..**

భారీ వర్షాలు, పంట, ఆస్తినష్టం అంచనాపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. కృష్ణా, గుంటూరు, నెల్లూరు కలెక్టర్లతో వరదల పరిస్థితిని సీఎం సమీక్షించారు. పంట, ఆస్తినష్టంపై త్వరగా అంచనాలు పంపించాలని సీఎం ఆదేశించారు. ఆర్‌బీకే లెవల్‌లో ఎన్యూమరేషన్ ఆఫ్ ఫార్మర్స్ డిస్‌ప్లే చేయాలన్నారు. ఇప్పటివరకు వరదల్లో 8 మంది చనిపోయినట్లు సమాచారం వచ్చిందని.. వారి కుటుంబాలకు వెంటనే రూ.5లక్షల చొప్పున పరిహారం అందజేయాలని సీఎం వైఎస్ జగన్ ఆదేశించారు.

**'స్పందన'పై సీఎం వైఎస్ జగన్ సమీక్ష..**

ప్రభుత్వం ఉన్నతస్థాయిలో తీసుకున్న నిర్ణయాలు గ్రామ సచివాలయాల్లో అమలు జరిగినప్పుడే ప్రజలకు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతాయన్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. పక్కాగా తనిఖీలు చేసి రిపేర్ చేసినప్పుడే వ్యవస్థ సక్రమంగా పని చేస్తుందన్నారు. స్పందన కార్యక్రమంపై సీఎం జగన్ మంగళవారం అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'విలేజ్, వార్డ్ సెక్రటేరియట్‌లకు సంబంధించి అందరు కలెక్టర్‌లు, జేసీలు, డిపార్ట్‌మెంట్స్ హెడ్స్ విధిగా తనిఖీలు చేయాలి. ఇప్పటికే గైడ్‌లైన్స్ ఇచ్చాం, కలెక్టర్లు తనిఖీలు చేశారు కానీ జేసీలు మరింత ధ్యాస పెట్టలి. అక్కడి సమస్యలు పరిష్కరించగలిగితే అట్టడుగు స్థాయి ప్రజలకు మేలు జరుగుతుంది. కొన్ని జిల్లాల జేసీలు సరిగా తనిఖీలు చేయలేదు, వెంటనే ఫోకస్ పెట్టండి. డెలివరీ మెకానిజంపై ధ్యాసపెట్టాలి.ప్రతీ జేసీ, కలెక్టర్ ప్రతీ వారం ఖచ్చితంగా తనిఖీ చేయాలి, రిపోర్ట్ ఇక్కడికి పంపాలి, మేం మీ పనితీరును మానిటర్ చేస్తాం, దీనిపై యాప్ కూడా సిద్దంగా ఉంది, ఆన్‌లైన్‌లో రిపోర్ట్ చేయాలి అని తెలిపారు. 'ప్రభుత్వ పథకాలు, సేవలు అన్నీ కూడా డిస్‌ప్లే జరగాలి.. సంక్షేమ పథకాల క్యాలెండర్ కూడా డిస్‌ప్లే చేయాలి, కోవిడ్ హాస్పిటల్స్ లిస్ట్, ఆరోగ్యశ్రీ ఎంప్యానల్ హాస్పిటల్స్ లిస్ట్ డిస్‌ప్లే ఉండాలి. బయోమెట్రిక్ ఖచ్చితంగా ఉండాలి. వలంటీర్ల అటెండెన్స్ కూడా చెక్‌చేయాలి. అనుకున్న టైంలైన్ లోపు సేవలు అందుతున్నాయా లేదా చెక్ చేయాలి. రైస్ కార్డ్, పెన్షన్ కార్డ్, ఆరోగ్యశ్రీ కార్డ్, హౌస్‌సైట్ ఈ నాలుగు కూడా టైంలైన్ లోపు అందాలి. అర్హులకు కొన్ని జిల్లాల్లో రైస్ కార్డులు వెంటనే ఇస్తున్నారని న్యూస్‌లో చూస్తున్నాం.. మంచి పరిణామం. మిగిలిన చోట్ల కూడా ధ్యాస పెట్టండి. రైస్ కార్డ్, పెన్షన్ కార్డు జారీ విలేజ్, వార్డు సెక్రటేరియట్ లెవల్‌లో జరగాలి. కొన్ని జిల్లాలు, శాఖలు ఈ విషయంలో వెనకబడి ఉన్నాయి, వీటిపై ప్రత్యేక దృష్టిపెట్టాలి' అని ముఖ్యమంత్రి సూచించారు. 'నవశకం కింద 6 పాయింట్ వెరిఫికేషన్‌లో అనర్హులు అంటున్నాం. కానీ ఎవరైనా లబ్ధిదారుడు నేను అర్హుడిని అని మళ్ళీ దరఖాస్తు చేస్తే దానికి సంబంధించి వెంటనే దానిపై డిజిటల్ అసిస్టెంట్ ఒక్క రోజులో వెరిఫై చేసి వెల్ఫేర్ సెక్రటరీకి పంపాలి. అక్కడి నుంచి 3 రోజుల్లో ఫీల్డ్ వెరిఫికేషన్ చేయాలి. ఆ తర్వాత సెకండరీ ఫీల్డ్ వెరిఫికేషన్ 3 రోజుల్లో పూర్తిచేసి రిపోర్ట్ ఎంపీడీవో లేదా మునిసిపల్ కమీషనర్‌కు పంపాలి. అక్కడి నుంచి జేసీకి పంపాలి. జేసీలు వెంటనే స్పందించి సరిచేయాలి.

అవసరాన్ని బట్టి డేటా సరిచేయాలి. ఎవరైనా నేను అర్హుడిని అని దరఖాస్తు చేస్తే వెంటనే స్పందించాలి. 17 రోజుల్లో మొత్తం పూర్తిచేసి కార్డు అందించాలి. ఈ విధంగా మార్పు చేస్తే ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతుంది. అందరూ నిర్ణీత టైంలైన్‌లో సేవలు అందించాలి. ప్రతీ లెవల్‌లోనూ వెరిఫికేషన్ తప్పకుండా చేయాలి. ఇలా చేస్తే తప్పులు జరగవు' అన్నారు సీఎం జగన్. గ్రామ, వార్డు సచివాలయం పరీక్షలకు సంబంధించి అందరూ కూడా బాగా పనిచేశారని ముఖ్యమంత్రి ప్రశంసించారు. అక్టోబర్ 2 న ఆర్‌వోఎఫ్‌ఆర్ పట్టాలు ఇచ్చే కార్యక్రమం జరగనుందని తెలిపారు. అక్టోబర్ 5న విద్యాకానుక స్కూల్‌కిట్స్ కార్యక్రమం. అక్టోబర్ నెలాఖరున తోపుడు బండ్లతో రోడ్లపై చిన్న చిన్న వ్యాపారాలు చేసేవారికి వడ్డీ లేకుండా రుణాలు.. జగనన్న తోడు పేరుతో కార్యక్రమం ప్రారంభం కానున్నాయి అని సీఎం జగన్ తెలిపారు.



# విశాఖపట్నం వార్తలు

## డ్రగ్ మాఫియా.. నయా దందా

**మొన్నటి వరకు గంజాయి, కొకైన్.. నేడు హషీష్ ఆయిల్ సరఫరా**

**విశాఖపట్నం అరుకు నుంచి తెచ్చి విక్రయం**

**ఐదుగురు అరెస్ట్ .. 155 గ్రాముల గంజాయి ఆయిల్ స్వాధీనం**

డ్రగ్ మాఫియా.. రోజుకో కొత్త ట్రెండ్‌ను సృష్టిస్తుంది. మొన్నటి వరకు కేవలం గంజాయి, కొకైన్ వంటి మాదక ద్రవ్యాలను సరఫరా చేసి.. ఇప్పుడు ఎవరికీ అనుమానం రాకుండా నూనె రూపంలో ఉన్న డ్రగ్‌ను మార్కెట్‌లోకి తీసుకువచ్చింది. అదే హషీష్ ఆయిల్. ఇది గంజాయి మొక్కల నుంచి తీసిన తైలం. దీన్ని సిగరేట్‌లో ఒకటి లేదా రెండు చుక్కలు వేసుకుని లేదా సిగరేట్‌పై ఈ ఆయిల్ పూత పూసి పీల్చుతారు. దీంతో ఎవరికీ ఎలాంటి అనుమానం రాదు. ఈ క్రమంలో హషీష్ ఆయిల్‌ను సరఫరా చేస్తున్న డ్రగ్ మాఫియాను హైదరాబాద్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సోమవారం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితుల నుంచి 155 గ్రాముల హషీష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఈఎస్ నంద్యాల అంజిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం...నేరేడ్‌మెట్‌కు చెందిన అకరం రంజిత్‌కుమార్(25), బోయిన్‌పల్లికి చెందిన కుకుట్ల నితీష్‌కుమార్ యాదవ్(20), సుచిత్రా ప్రాంతానికి చెందిన చల్లా సాయికుమార్‌రెడ్డి(22), సంజయ్ శర్మ(23), కుత్బుల్లాపూర్‌కు చెందిన సీపన గిరీష్‌కుమార్(24)లు గంజాయి, హషీష్‌కు బానిసయ్యారు. అనంతరం డబ్బుకోసం వ్యసనాన్నే.. వ్యాపారంగా మలుచుకుని హషీష్ ఆయిల్‌ను విక్రయిస్తున్నారు. ఈ క్రమంలో విశాఖపట్నం అరుకు ప్రాంతానికి చెందిన సాయిరెడ్డి, విక్రమ్‌ల వద్ద నుంచి హషీష్ ఆయిల్‌ను రూ.1500కు 5గ్రాముల చొప్పున కొనుగోలు చేసి.. నగరంలోని సుచిత్ర, బాలానగర్, బోయిన్‌పల్లి తదితర ప్రాంతాల్లో 5 గ్రాములను రూ.2500 చొప్పున విక్రయిస్తున్నారు. ఈ మేరకు సమాచారం అందుకున్న హైదరాబాద్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సోమవారం బోయిన్‌పల్లి నుంచి సికింద్రాబాద్ వెళ్లే మార్గంలో రూట్‌వాచ్ నిర్వహించారు. అదే సమయంలో రెండు ద్విచక్ర వాహనాలపై వేర్వేరుగా వస్తున్న ఆ ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. తనిఖీ చేయగా హషీష్ ఆయిల్‌తో కూడిన 31 డబ్బాలు లభించాయి. ఒక్కో డబ్బాలో 5గ్రాముల చొప్పున మొత్తం 155గ్రాముల హషీష్ ఆయిల్, రెండు బైక్‌లు, సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో ఇన్‌స్పెక్టర్ రవి, ఎస్ఐ దామోదర్, హెడ్ కానిస్టేబుళ్లు శ్రీధర్, అజీమ్, కానిస్టేబుళ్లు ప్రకాశ్, రాకేశ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్‌లో పండించే ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉండాలి

**అధికారుల సమావేశంలో వెల్లడించిన జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి**



**విశాఖపట్నం, పశ్చిమం, వార్తావళి, సెప్టెంబర్ 29:** ఖరీఫ్‌లో పండించే ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో 2020-21కు సంబంధించి ఖరీఫ్ సీజన్ లో ధాన్యం కొనుగోలుకు సంబంధిత అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంట పండించే గ్రామాల జాబితా సిద్ధం చేయాలని వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులను ఆదేశించారు. రైతులు తాము పండించే పంటను విక్రయించేందుకు తమ పేర్లను ఆన్ లైన్ లో నమోదు చేసుకుంటే ఏ ఏ తేదీలలో ధాన్యం కొనుగోలుకు వస్తారో తెలియజేస్తారన్నారు. ధాన్యం సేకరణకు సంబంధించి విధి విధానాలపై అధికారులతో చర్చించారు. రైతుల వద్దకు వెళ్లి ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. వెలుగు సిబ్బంది, పిఎసిఎస్ గ్రూపులు వెళ్లి నాణ్యత, రికార్డ్స్, ప్రతీ రోజు రిపోర్టులు అందజేయాలని పేర్కొన్నారు. గ్రామాల్లో టంటం వేయించా లని, గ్రామాలు, రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలుకు సంబంధించి బేనర్లు పెట్టాలని, పాంప్లేట్లు పంపిణీ చేయాలని ఆదేశించారు. నవంబరు 15వ తేదీ నుండి ధాన్యం కొనుగోలు ప్రారంభించాలని, ధాన్యం కొనుగోలు చేయనున్న సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు షెడ్యూల్ తయారు చేయాలని చెప్పారు. రైస్ మిల్లులు సిద్ధంగా ఉంచాలని డిఎస్ఓ రూరల్ శివ ప్రసాద్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ డి.ఎం. పి. వెంకటరావు, వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు లీలావతి, గ్రామీణ పౌర సరఫరాల అధికారి శివప్రసాద్, వ్యవసాయ శాఖ ఎడి కాళేశ్వరరావు, రవాణా శాఖ అధికారులు, డిఆర్డిఎ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని భార్యకు ఆర్థిక సహాయం



**విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, సెప్టెంబర్ 29:** కుటుంబాన్ని పోషించే కుటుంబ పెద్ద కాన్సర్‌తో మరణించడం బాధాకరమని కేఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కందుల నాగరాజు అన్నారు. అల్లిపురం మార్కెట్‌లో నివాసముంటున్న భగవాన్ సాహు కాన్సర్‌తో మరణించడంతో ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు కందుల నాగరాజు ముందుకు వచ్చారు. ఈ రోజు తన కార్యాలయంలో మృతుని భార్యకు ఆర్థిక సహాయంచేసారు. సదరు కుటుంబానికి ప్రతీ నెలా అవసరమైన రేషన్ అందిస్తానని కందుల తెలిపారు. పేదల కోసమే ట్రస్ట్ స్థాపించానని,ఇప్పటికే చాలామంది పేదవారికి సహాయం చేసానని,భవిష్యతులో కూడా చేస్తానని కందుల నాగరాజు తెలిపారు. ఆపదలో తమను ఆదుకున్న కందుల నాగరాజు కు సాహూ కుటుంబ సభ్యులు పలువిధాల కృత్ఞతలు తెలియచేసారు.

## చింతపల్లి మన్యంలో ఆంధ్ర తెలంగాణ బంద్

**చింతపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 29:** మన్యం జీవో నెంబర్ త్రీ రిజర్వేషన్ చట్టబద్ధత కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేయాలని తొమ్మిదో షెడ్యూల్లో చర్చలకు పార్లమెంటులో తీర్మానం చేయాలని గిరిజన స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని నాన్ షెడ్యూల్ గిరిజన గ్రామాలను షెడ్యూల్డ్ గ్రామాల్లో చేర్చాలని పోలవరం నిర్వాసితులకు పూర్తిస్థాయి పునరావాసం కల్పించాలని జీవో నెంబర్ 3 సాధన కమిటీ మేరకు బంద్ ప్రారంభించారు మన్యంలో దుకాణాలు రవాణా సౌకర్యాలు నిలిపివేశారు.

## బీజేపీ బలోపేతానికి కృషి



**విశాఖపట్నం, పశ్చిమం, వార్తావళి, సెప్టెంబర్ 29:** భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మంగళవారం ఉత్తర, దక్షిణ మరియు భీమిలి నియోజకవర్గాల సమన్వయ సమావేశం జరిగింది. విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు ఎం రవీంద్ర గారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేంద్ర రెడ్డి గారు విచ్చేసారు. శ్రీ సోము వీర్రాజు గారు బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షునిగా భాద్యతలు చేపట్టిన తరువాత రాష్ట్రంలో బీజేపీ బలోపేతం కోసం పార్టీ సంస్థాగత నిర్మాణంపై దృష్టి సారించారు. ఈ క్రమంలో ఆయన రాష్ట్రవ్యాప్తంగా జిల్లా ఇంఛార్జులను నియమించి వాస్తవ పరిస్థితులపై అధ్యయనం చేసేందుకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోను సమీక్ష సమావేశాలను నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో భాగంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు, విశాఖ జిల్లా ఇంచార్జి శ్రీ సురేంద్ర రెడ్డి గారు విశాఖపట్నం పార్లమెంటరీ జిల్లా లో రెండురోజుల పర్యటన చేసి ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో నున్న మండల, వార్డు మరియు ఆ పై స్థాయి నాయకులతో సమీక్ష సమావేశం జరిపి పార్టీ సంస్థాగత నిర్మాణం కోసం దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా రవీంద్ర గారు మాట్లాడుతూ వార్డు అధ్యక్షులందరిని త్వరగా వార్డు కమిటీలు, పోలింగ్ బూత్ కమిటీలు, శక్తి కేంద్ర ఇంచార్జ్ లను తయారు చేయాలని తెలిపారు. పోలింగ్ బూత్ స్థాయిలో కార్యకర్తలు నిర్మాణం జరిగితే పార్టీ బలోపేతమవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, విశాఖపట్నం మాజీ డా.కంభంపాటి హరిబాబు గారు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణుకుమార్ రాజు గారు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారాయణ రావు గారు, ప్రకాష్ రెడ్డి గారు, విజయానంద రెడ్డి గారు, శ్రీ ప్రసాద్ గారు, వార్డు అధ్యక్షులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నవంబరు 16 నుంచి మండల యాత్ర ప్రారంభం



కరోనావైరస్ కారణంగా అన్ని రాష్ట్రాలలో గల దేవాలయాలు మూతబడ్డ విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రతి ఏటా లక్షలాది మంది భక్తులు తరలి వెళ్లే శబరిమల యాత్ర బ్రేకులు పడతాయని భావించారు. అయితే కేరళ ప్రభుత్వం ఈ సంవత్సరం యాత్రకు అనుమతిస్తున్నట్లు ప్రకటించింది. నవంబరు 16 నుంచి మండల యాత్ర ప్రారంభిస్తామని ప్రకటించింది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులు కూడా అనుమతి ఇస్తున్నట్లు ట్రావెన్‌కోర్ ట్రస్ట్ అధికారులు, కేరళ ప్రభుత్వం సంయుక్తంగా ప్రకటించింది. దీనికి సంబంధించిన విధివిధానాలపై సోమవారం సమావేశమై కీలక నిర్ణయం తీసుకున్నారు. దీంతో దాదాపు రెండు నెలల పాటు శబరి గిరులు అయ్యప్ప నామస్మరణతో మార్మోగనున్నాయి. వర్చువల్ క్యూ విధానం ద్వారా పేర్లు రిజిస్టర్ చేసుకున్న వారికి మాత్రమే ఆలయం లోనికి అనుమతి ఉంటుందని తెలిపారు. పంబా నదిలో స్నానానికి అనుమతి లేదని తెలిపారు. దర్శనం తర్వాత వెంటనే భక్తులు వెనక్కి వెళ్లిపోవాలని సూచించారు. కరోనా నేపథ్యంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అధికారులు స్పష్టం చేశారు. అదేవిధంగా ఇతర రాష్ట్రాలనుండి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలిపారు. మాస్కులు తప్పనిసరిగా ధరించాలని తెలిపారు.



గాజువాక పోలీస్ స్టేషన్‌లో అనిశా దాడులు ఐదు వేల రూపాయలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడిన ఏ ఎస్ఐ సూర్యనారాయణ పోస్ట్ మార్టం నివేదిక ఇచ్చే క్రమంలో లంచం తీసుకున్నట్లు తెలుస్తోంది.

**– వార్తావళి, గాజువాక**

## అక్రమంగా రేషన్ బియ్యం తరలింపు

**పట్టుకున్న గోపాలపట్నం పోలీసులు**

**విశాఖపట్నం, పశ్చిమం, వార్తావళి, సెప్టెంబర్ 29:** విశాఖ గోపాలపట్నంలో రేషన్ డీలర్ల చేతివాటం చూపిస్తూ.. బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నారు. ఎక్కువ ధరకు మిల్లులకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమంగా మిల్లులకు తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని గోపాలపట్నం పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. రేషన్ కార్డు హోల్డర్ల కొన్న బియ్యాన్ని.. రెండు ఆటోల్లో తరలిస్తుండగా కొత్తపాలెం శివారు భగత్ సింగ్ నగర్ వద్ద స్థానికుల సమాచారం మేరకు ఎస్ఐ సత్యనారాయణ పట్టుకున్నారు. వీటిని వెంకన్నపాలెం మిల్లులకు తరలిస్తున్నట్లు విచారణలో తేలిందని పోలీసులు వెల్లడించారు. ఆటోలను సీజ్ చేసి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామన్నారు.



పాడేరు ఘాట్ రోడ్ డైమండ్ పార్క్ సమీపంలో.. చెట్టును ఢీకొన్న లారీ. రాత్రి 8 గంటల నుంచి ఉదయం వరకు లారీ క్యాబిన్‌లో ఇరుక్కుపోయి నరకయాతన అనుభవించిన క్లీనర్

**– వార్తావళి, విశాఖపట్నం**



33 వ వార్డులో ఈ రోజు అస్సాంగార్డెన్స్ దగ్గర (సొరమ్మ గుడి )శ్రీ శ్రీ శ్రీ శివరామకృష్ణ దేవాలయం వద్ద శ్రీ ద్రోణంరాజు శ్రీనివాసు గారికి ఆరోగ్యం బాగుండాలని త్వరగా కోలుకోవాలని పాలభిషేఖం చేసి 30 కొబ్బరికాయలు కొట్టిన వైస్సార్సీపీ కార్పొరేటర్ అభ్యర్థిని శ్రీమతి పచ్చిరాపల్లి లక్ష్మి రాము. ఈ కార్యక్రమంలో మహేష్, కృష్ణ రెడ్డి. రెడ్డి, వేగి. రాము, నానాజీ, చిన్న, హేమ, హరి, భవాని, అనురాధ పాల్గొన్నారు.

**– అర్జా రాజేష్ వార్తావళి ఫోటోగ్రాఫర్, విశాఖ దక్షిణం**

## పూరీ జగన్నాథ ఆలయంలో 400మంది సేవకులకు కరోనా.. 9 మంది మృతి

కరోనా వైరస్ ప్రపంచ దేశాలకు చుక్కలు చూపిస్తోంది. దేశంలోనూ విలయతాండవం చేస్తోంది. తాజాగా సుప్రసిద్ధ ఒడిశాలో ప్రముఖ క్షేత్రం పూరీ జగన్నాథ ఆలయంలో 400మంది సేవకులు కరోనా వైరస్ బారినపడ్డారు. ఈ విషయాన్ని తాజాగా ఆలయ అధికారులు వెల్లడించారు. పూరీ దేవాలయాన్ని తిరిగి తెరవాలని భక్తుల నుంచి ఒత్తిడి పెరుగుతోన్న సమయంలో తాజా విషయం ఆందోళనకు గురిచేస్తోంది. మార్చి నెల నుంచి ఇక్కడ భక్తుల దర్శనాలను నిలిపివేశారు. 'పూరీ ఆలయంలో ఇప్పటివరకు మొత్తం 404 మందికి వైరస్ సోకింది. వీరిలో 351మంది సేవకులు ఉండగా, మరో 53మంది సిబ్బంది ఉన్నారు. వైరస్ బారినపడిన వారిలో ఇప్పటివరకు తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోగా, మరో 16 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు' అని జగన్నాథ ఆలయ పర్యవేక్షణ అధికారి అజయ్ కుమార్ జేనా వెల్లడించారు. వైరస్ సోకిన వారిలో ఎక్కువగా హోం ఐసోలేషన్‌లోనే ఉన్నట్లు అజయ్ కుమార్ తెలిపారు. ఇలాంటి సమయంలో పూజలు, ఆలయ నిర్వహణకు సిబ్బంది కొరత ఉన్నట్లు పేర్కొన్నారు. అయితే, నిత్యం జరిగే పూజలు ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగుతున్నాయని ఆలయ పర్యవేక్షణాధికారి స్పష్టం చేశారు.

## దుబ్బాకతో సా 56 అసెంబ్లీ.. ఒక ఎంపీ స్థానానికి షెడ్యూల్

వివిధ కారణాలతో ఖాళీ అయిన అసెంబ్లీ.. ఎంపీ స్థానాలను భర్తీ చేసేందుకు వీలుగా కేంద్ర ఎన్నికల సంఘం ఉప ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేసింది. తెలంగాణ రాష్ట్రంలోని దుబ్బాకతో సహా దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న 56 అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ.. ఒక లోక్ సభ స్థానానికి ఉప ఎన్నికలు నిర్వహించేందుకు వీలుగా షెడ్యూల్ ను విడుదల చేసింది. కీలకమైన పోలింగ్ తేదీని నవంబరు 3గా నిర్ణయించారు. ఈసీ వెల్లడించిన షెడ్యూల్ ప్రకారం ఉప ఎన్నికకు గెజిట్ నోటిఫికేషన్ ను అక్టోబరు 9న విడుదల చేస్తారు. నామినేషన్ల దాఖలకు ఆఖరు తేదీ అక్టోబరు16 కాగా.. నామినేషన్లను అక్టోబరు 17న చేపడతారు. నామినేషన్ల ఉప సంహరణకు అక్టోబరు 19 వరకు సమయం ఉంటుంది. పోలింగ్ ను నవంబరు 3న నిర్వహిస్తే.. ఓట్ల లెక్కింపును వారం తర్వాత అంటే నవంబరు 10న చేపడతారు. బిహార్ రాష్ట్రానికి జరుగుతున్న ఎన్నికల ఫలితాలతో పాటుగా.. ఉప ఎన్నికల ఫలితాల్ని వెల్లడిస్తారు. ఉప ఎన్నికల్ని నిర్వహించే నియోజకవర్గాల్ని చూస్తే.. తెలంగాణ రాష్ట్రంలో దుబ్బాకలో అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే రామలింగారెడ్డి అకాల మరణంతో ఆ స్థానం ఖాళీ అయ్యింది. తాజాగా షెడ్యూల్ విడుదల చేసిన ఉప ఎన్నికలు మొత్తం 11 రాష్ట్రాల్లో జరగనున్నాయి. మధ్యప్రదేశ్ లో అత్యధికంగ 27 స్థానాలకు జరగనున్నాయి. ఛత్తీస్ గఢ్.. గుజరాత్.. జార?ండ్.. హర్యానా.. కర్ణాటక.. మణిపూర్.. నాగాలాండ్.. ఒడిశా.. ఉత్తరప్రదేశ్ లలో ఎన్నికలు నిర్వహించనన్నారు.

## ఏ సమస్య ఉన్నా ఒక్క కాల్‌తో పరిష్కారం..


ఆంధ్రప్రదేశ్‌లో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. అలాగే ఉచిత సేవలు అందిస్తోంది.అలాగే అత్యవసర సమయాల్లో సమస్యలు పరిష్కరించేందుకు ఆయా శాఖలకు సంబంధించిన టోల్ఫ్రీ నంబర్లు అందబాటులోకి తీసుకొచ్చింది. ప్రభుత్వం తీసుకొచ్చిన అనేక సంక్షేమ పథకాల్లో మీరు అర్హులుగా ఉండి ఏ పథకం అందకపోయినా కూడా వెంటనే ఆ నంబర్స్ కి కాల్ చేసి ఫిర్యాదు చేస్తే మీ సమస్యను త్వరగా తీర్చేస్తారు.ఆ నంబర్స్ పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేందుకు గ్రామ/వార్డు సచివాలయాల్లో ఆయా శాఖలకు సంబంధించిన టోల్ఫ్రీ నంబర్లతో బోర్డులు ఏర్పాటు చేశారు. ఆ టోల్ ఫ్రీ నంబర్ల వివరాలను ఓసారి చూస్తే ..

**1902 (ప్రజా సమస్యలు)**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్న పథకాలకు సంబంధించిన ఏదైనా సమాచారం కోసం ఈ నంబర్కు ఫోన్ చేయొచ్చు. ఈ నంబర్ కు ఫోన్ చేసి సంబంధిత అధికారులకు సమస్యలు తెలియజేయవచ్చు. గడువులోగా వాటిని పరిష్కరించుకోవచ్చు.. లేని పక్షంలో మళ్లీ ఫిర్యాదు చేయొచ్చు. సమస్య పరిష్కారమైన వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు ఖచ్చితంగా అందుతాయి.

**1907 (వ్యవసాయం)**

వ్యవసాయంలో ఏవైనా సమస్యలు ఉంటే ఈ 1907 నంబరుకు ఫోన్ చేయవచ్చు. సాగులో మెళకువలు దిగుబడులు సలహాలు సూచనలను రైతులు పొందవచ్చు.




**1912 (విద్యుత్ సేవలు)**

రాష్ట్రంలో ఎవరికైనా విద్యుత్ సరఫరాలో సిబ్బంది వల్ల సమస్యలు ఎదురైతే ఈ నంబర్ కి ఫోన్ చేసి పరిష్కారం పొందవచ్చు. మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈస్ట్రన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఈ నంబర్ను అందుబాటులోకి తెచ్చింది

**14500 (ఇసుక మద్యం)**

ఎక్కడైనా సారా అమ్మకాలు అక్రమంగా మద్యం విక్రయాలు నిబంధనలకు వ్యతిరేకంగా మద్యం నిల్వలు ఉన్నట్టు తెలిస్తే 14500 నంబర్కు ఫోన్ చేయొచ్చు. మద్యం వల్ల ఇబ్బందులు పడుతున్న వారు కూడా సాయం పొందొచ్చు. అలాగే ఇసుక డోర్ డెలివరీ పొందాలనుకొనే వారు కూడా ఈ నంబర్కు ఫోన్ చేయొచ్చు.

**14400 (అవినీతి నిరోధం)**

వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న అధికారులు సిబ్బంది అవినీతికి పాల్పడుతూ లంచాలు అడిగితే అవినీతి నిరోధక శాఖ అధికారులకు ఫిర్యాదు చేసేందుకు ఈ నంబర్ ఏర్పాటు చేశారు. 14400 నంబరుకు ఫోన్ చేసిన వారి పేరు వివరాలను ఏసీబీ అధికారులు గోప్యంగా ఉంచుతారు. ఎక్కడైనా అవినీతి అక్రమాలు జరుగుతున్నా ఈ నంబరుకు ఫోన్ చేయొచ్చు.

**108 (ప్రభుత్వ అంబులెన్స్)**

అత్యవసర అనారోగ్య సమస్యలు తలెత్తిన వారు ప్రమాదాలకు గురై గాయపడిన వారు 108కు ఫోన్ చేయవచ్చు. కాల్ సెంటర్ నుంచి సమీపంలోని 108 వాహన సిబ్బందికి సమాచారం వస్తుంది. వారు వీలైనంత త్వరగా అక్కడకు వెళ్లి ఆపదలో ఉన్నవారికి ప్రథమ చికిత్స చేసి వారిని సమీపంలోని ఆస్పత్రికి తరలిస్తారు.

**104 (వైద్యం ఆరోగ్యం)**

ఆస్పత్రులకు దూరంగా ఉన్న గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి వైద్యసేవలు అందించేందుకు 104 వాహనం ఉపయోగపడు తుంది. ఈ సేవలు పొందాలనుకునే వారు ఈ నంబర్కు ఫోన్ చేయవచ్చు. ఈ వాహనంలోని సిబ్బంది ఒక స్థాయి అనారోగ్య సమస్యలకు సంబంధిత టెస్టింగ్ ల్యాబ్లో పరీక్షలు చేసి అవసరమైన మందులు ఉచితంగా అందిస్తారు.

**100 (పోలీసు సేవలు)**

ఏ సమయంలోనైనా సరే ఎటువంటి అత్యవసర పరిస్థితుల్లో ఉన్నా సాయం పొందేందుకు ప్రజలు ఈ నంబర్కు ఫోన్ చేయొచ్చు. అలాగే అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు శాంతిభద్రతలకు విఘాతం కలుగుతున్నప్పుడు కూడా దీనిని ఉపయోగించవచ్చు. జిల్లా పోలీసు కార్యాలయంలోని ప్రత్యేక విభాగం పర్యవేక్షణలో ఈ టోల్ఫ్రీ నంబర్ 24 గంటలూ పని చేస్తుంది.

**112 181 (దిశ)**

లైంగిక వేధింపులకు గురవుతున్నా విపత్కర పరిస్థితుల్లో చిక్కుకున్నా తమను కాపాడుకొనేందుకు బాలికలు యువతులు మహిళలు ఈ నంబర్లకు ఫోన్ చేయొచ్చు. ఆపదలో ఉన్న మహిళలు 112 లేదా 181 నంబర్లకు ఫోన్ చేస్తే కంట్రోల్ రూము నుంచి వారు ఫోన్ చేసిన ప్రదేశాన్ని గుర్తించి సమీపంలోని స్థానిక పోలీసులకు సమాచారం అందిస్తారు. అప్రమత్తమైన ఆ పోలీసు అధికారులు తక్షణమే ఆ ప్రాంతానికి చేరుకొని రక్షణ చర్యలు చేపడతారు.

**101 (అగ్నిమాపక కేంద్రం)**

ప్రకృతి వైపరీత్యాలు అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు సాయం కోసం ఈ నంబర్కు ఫోన్ చేయాలి. సంఘటన స్థలానికి సమీపంలో ఉన్న అగ్నిమాపక కేంద్రం సిబ్బంది అక్కడకు హుటాహుటిన చేరుకుని ప్రమాదాన్ని నివారిస్తారు. లేదా ప్రమాద స్థాయిని తగ్గిస్తారు.

Printed, Published and Owned by B.V.Subrahmanyam, RK Printers, 49-23-27-1 Lalitha Nagar, Flot No: 101, Sai Tirumala Enclave, Visakhapatnam - 530016 Andhra Pradesh.
Editor B.V.Subrahmanyam, RK Printers, 49-23-27-1 Lalitha Nagar, Flot No: 101, Sai Tirumala Enclave, Visakhapatnam - 530016 Andhra Pradesh. Email : bulusu009@gmail.com, Cell : 8500159006